వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
ఆదివారం 2, మార్చి 2025 | 16 పేజీలు



## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేయించాలి



16లో.. గృహనిర్మాణ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వి.పి.గౌతమ్

2 లో..



# రైలుబండి వస్తేనే.. నేనోస్తా..

**సమయపాలన పాటించని ట్రెజరి సీనియర్ అకౌంటెంట్**

**రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ కోసం వచ్చేవారితో దురుసుగా ప్రవర్తిస్తున్న వైనం**

**కార్యాలయం ఎదుట పడిగాపులు కాస్తున్న రిటైర్డ్ ఉద్యోగులు**

**ఇష్టారీతిలో వ్యవహరిస్తున్న అధికారి**

మహబూబాబాద్ బ్యూరో, ప్రభాతవార్త: రైలుబండి వస్తేనే నేనోస్తానంటున్న కలెక్టరేట్‌లోని ట్రెజరీ శాఖ సీనియర్ అకౌంటెంట్. తాను వచ్చినప్పుడే పనులు ప్రారంభం అవుతాయన్న రీతిలో వ్యవహరిస్తూ ప్రభుత్వ నిబందనలను గాలికొదిలేస్తూ ఇష్టారీతిలో వ్యవహరిస్తున్నారని రైటర్డ్ ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. జీవితం మొత్తం ఉద్యోగానికి కేటాయించి రిటైర్‌మెంట్ తర్వాత వచ్చే బెనిఫిట్స్ కోసం ధరకాస్తు చేసుకుందామని వస్తే సదరు కార్యాలయం ఎదుట గంటలకొద్ది పడిగాపులు కాయాల్సి వస్తుందని వారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ నిబందనల మేరకు ఉద్యోగం చేస్తున్న ప్రాంతంలోనే నివాసం ఉండాలనే నిబందనలను తుంగలోతొక్కి సదరు సీనియర్ అకౌంటెంట్ వరంగల్ నుండి ప్రతి రోజు అప్ అండ్ డౌన్ చేస్తున్నాడు. ప్రతిరోజు 10.30గంటలకు రావాల్సిన అధికారి 11.30గంటలు అయినా కనిపించడం లేదంటూ పని కోసం వచ్చిన రిటైర్డ్ ఉద్యోగులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.తీరా వచ్చాక సీట్లో కూర్చొని సుమారు ఒక గంట పనిచేసి మళ్లీ మధ్యాహ్న భోజనానికి సమయం అయిందంటూ..



# ఆయువు తీస్తున్న అక్రమ సంబంధాలు..

**మంట కలుస్తున్న మాంగల్య బంధాలు..**

**ప్రేమించి పెళ్లి చేసుకున్నా తప్పని అక్రమ సంబంధాలు**

**అక్రమ సంబంధం కేసులో గాయాల పాలైన యువ వైద్యుడు డాక్టర్ సుమంత్ రెడ్డి మృతి**

**కలవరపరుస్తున్న అక్రమ సంబంధాల హత్యలు**

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త : అగ్ని సాక్షిగా పెళ్లాడిన జంటలే అక్రమ సంబంధాల పట్ల ఆకర్షితులై మాంగల్య బంధాన్ని మంట గలుపుతున్నారు. పెద్దలను ఎదిరించి ప్రేమించి మతాంతర, కులాంతర వివాహాలు చేసుకున్న వారు సైతం మోజు తీరగానే అక్రమ సంబంధాల పట్ల ఆకర్షితులు కావడం ఒకింత ఆశ్చర్యానికి గురి చేస్తుంది.. ఇటీవలి కాలంలో అక్రమ సంబంధాల మాయలో పడి ప్రియుడితో కలిసి కట్టుకున్న భర్తలనే అంతమొందిస్తున్న సంఘటనలు కన్నీళ్లు తెప్పిస్తున్నాయి. చివరికి భార్య, భర్త ,ప్రియుడు ముగ్గురి కుటుంబాల్లో తీరని విషాదాన్ని మిగులుస్తున్నాయి.. 2లో..

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు అందని వైద్యం




**విధులకు హాజరుకాని వైద్యుడు**

**సొంతపనులపై ఉన్న శ్రద్ధ వైద్యం మీద లేదనే ఆరోపణలు**



2 లో..

బయ్యారం,ప్రభాతవార్త: బయ్యారం మండలకేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు వైద్యం అందని ద్రాక్షగా తయారైంది. ఆరోగ్యకేంద్రంలో డాక్టర్ ఎప్పుడు వస్తారో ఎప్పుడు వెళ్తాడో తెలియడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. 24గంటలు విధుల్లో ఉండాల్సిన డాక్టర్ సరిగా విధులకు హాజరుకాకపోవడంతో రోగులు అటువైపు కన్నెతికూడా చూడడం లేదని పలువురు అంటున్నారు. గతంలో రోగులతో నిండి ఉండే ఆరోగ్యకేంద్రం నేడు డాక్టర్ విధులకు హాజరుకాక ఆరోగ్యకేంద్రం వెలవెలబోతుంది. వివరాల్లోకి వెళితే శనివారం వచ్చిందంటే మూడు గంటలకే తలుపులు మూసుకొని సదరు డాక్టర్ ఇంటిబాట పడుతున్నాడు. గతంలో నిత్యం ఉదయం 10.30గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు రోగులకు ఓపి సేవలను..

16లో..



# ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఏర్పాట్లు చేయాలి

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో : రంజాన్ మాసంలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు.మార్చి 2వ తేదీ నుండి ప్రారంభం కానున్న రంజాన్ మాసం ఏర్పాట్లుపై శనివారం ఐడిఓసి కార్యాలయంలో మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రెవెన్యూ, పోలీస్, పంచాయతి రాజ్, మున్సిపల్, విద్యుత్, ముస్లిం మత పెద్దలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎటువంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సూచించారు. జిల్లాలోని అన్ని మసీదుల వద్ద పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రం చేయాలని మున్సిపల్, పంచాయతి అధికారులను ఆదేశించారు.

# ఆయువు తీస్తున్న అక్రమ సంబంధాలు..

మొదటిపేజీ తరువాయి

ఈనెల 20న రాత్రి వరంగల్ బట్టుపల్లి రోడ్డులో తన భార్య ప్రియుడు కలిసి యువ వైద్యుడు డాక్టర్ సుమంత్ రెడ్డి పై జరిగిన దాడి ఘటనలో పది రోజులు మృత్యువుతో పోరాడిన డాక్టర్ సుమంత్ రెడ్డి శనివారం ఉదయం మరణించాడు.. నగరంలో ఇటీవల జరుగుతున్న అక్రమ సంబంధాల హత్యలు కలవరపరుస్తున్నాయి.

**తల్లి అక్రమ సంబంధం కూతురి ప్రాణం తీసింది...**

గత నెల రోజుల క్రితం హనుమకొండ గోపాలపూర్ లో జరిగిన సంఘటన నగర వాసులను కలవరపరిచింది.. ఒక తల్లి అక్రమ సంబంధం తన మైనర్ కూతురి ప్రాణం తీసింది.. ఒక ఇంటర్మీడియట్ చదివే విద్యార్థిని మరో మైనర్ విద్యార్థితో తమ ఇంట్లో చూసిన తండ్రి కోపంతో ఆ మైనర్ యువకుడి గొంతు కోశాడు అతడు భయంతో పారిపోగానే అది చూసి తట్టుకోలేని విద్యార్థి ఉరివేసుకొని చనిపోయింది.. ఆ తర్వాత తెలిసింది తన తల్లి అక్రమ సంబంధం బయటపడకూడదని తన భర్తను కూతురిపై అనుమానం పెంచుకునేలా చేసిందని.. చివరికి రెండు కుటుంబాల్లో తీరని విషాదాన్ని నింపాయి..

**ప్రేమ వివాహమే యువ డాక్టర్ సుమంత్ రెడ్డి ప్రాణం తీసింది..**

వరంగల్ నగరంలో సంచలనం సృష్టించిన యువ వైద్యుడి హత్యాయత్నం కేసు అతని మరణంతో నాలుగు కుటుంబాల్లో తీరని విషాదాన్ని నింపాయి.. ప్రేమించి పెద్దలను కాదని మతాంతర ప్రేమ వివాహం చేసుకున్న యువ డాక్టర్ సుమంత్ రెడ్డికి కూడా తన భార్యతో తన ప్రాణానికి ముప్పు వాటిల్లుతోందని కలలో కూడా ఊహించలేదు కావచ్చు.. తనపై జరిగిన దాడిలో తీవ్ర గాయాల పాలైన యువ డాక్టర్ సుమంత్ రెడ్డి 10 రోజుల పాటు మృత్యువుతో పోరాడి శనివారం ఉదయం మరణించాడు.

వరంగల్ హంటర్ రోడ్డు కు చెందిన డాక్టర్ సుమంత్ రెడ్డి 2016లో ఫ్లోరా మరియాతో ప్రేమ వివాహం అయింది. తన భార్య ఫ్లోరా ఉపాధ్యాయురాలు కాబట్టి తన బంధువుల విద్యాసంస్థలను చూసుకునేందుకు 2018లో సుమంత్ రెడ్డి భార్యతో కలిసి సంగారెడ్డికి మకాం మార్చాడు.. ఆ నిర్ణయమే తనకు శాపమైంది సంగారెడ్డిలో తన భార్య ఫ్లోరా ఉపాధ్యాయురాలుగా సుమంత్ రెడ్డి అక్కడి పీహెచ్సీలో మెడికల్ ఆఫీసర్గా చేరారు. అక్కడ జిమ్ కు వెళ్తున్న క్రమంలో ఫ్లోరాకు శిక్షకుడు శామ్యూల్ తో పరిచయం ఏర్పడి వివాహేతర సంబంధానికి దారి తీసింది. ఆ విషయం సుమంత్ కు తెలియడంతో ఇద్దరి మధ్య గొడవలు జరిగి మళ్లీ వరంగల్ కు మకాం మార్చారు. 2019లో జనగామ జిల్లా పెంబర్తి సోషల్ వెల్ఫేర్ కళాశాలలో అధ్యాపకురాలుగా ఆమెకు ఉద్యోగం వచ్చింది. తర్వాత ఆ కళాశాలను రంగ శాయంపేటకు మార్చడంతో వారు తిరిగి తన మకాంను వరంగల్ కు మార్చారు. అయినా ఫ్లోరా ప్రవర్తనలో మార్పు రాలేదు భర్త లేని సమయంలో శామ్యూల్ ని ఇంటికి పిలిచేది. మళ్లీ భార్య భర్తల మధ్యన గొడవలు రావడంతో ఫ్లోరా శామ్యూల్ కలిసి తన అక్రమ సంబంధానికి అడ్డు వస్తున్నాడని కట్టుకున్న భర్తను అడ్డు తొలగించుకోవాలని నిర్ణయించుకున్నారు. ఇందుకు ఫ్లోరా లక్ష రూపాయలు శామ్యూల్ కు ఆన్లైన్ లో పంపింది. శామ్యూల్ ఇందులో 50 వేలను సైబరాబాద్ లో ఏ ఆర్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న తన స్నేహితుడైన రాజకుమార్ కు ఇచ్చాడు.. డాక్టర్ సుమంత్ రెడ్డిని చంపితే రాజకుమార్ కు మంచి ఇల్లు కట్టిస్తానని కూడా ఒప్పందం చేసుకున్నారు. పన్నాగంలో భాగంగా ఈనెల 20 న రాత్రి వారిద్దరూ హెల్మెట్ ధరించి బైక్ పై వరంగల్ చేరుకొని బట్టుపల్లి రోడ్డుపై సుమంత్ రెడ్డి కోసం కాపుకాచారు. కాజీపేటలో ప్రైవేటు ఆసుపత్రి నడుపుతున్న సుమంత్ రెడ్డి రాత్రి విధులు ముగించుకుని కారులో ఇంటికి వస్తుండగా బట్టుపల్లి రోడ్డులో కారు వెనుక భాగంలో సుత్తితో కొట్టారు. శబ్దం విన్న సుమంత్ రెడ్డి కారును ఆపేయ్ బయటికి వచ్చి చూస్తుండగా అదే అదనుగా ఇద్దరు కలిసి పలుమార్లు సుత్తితో అతని తలపై బాదారు. చనిపోయాడనుకొని వారు పారిపోయారు. తీవ్రతస్థమైన వైద్యుడిని స్థానికులు 108 లో ఎంజీఎం ఆసుపత్రి తరలించారు. అక్కడినుండి మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ తరలించారు. అతడు పరిస్థితి అత్యంత విషమంగా మారడంతో తిరిగి వరంగల్ తీసుకొచ్చారు దాదాపు పది రోజులు మృత్యువుతో పోరాడి శనివారం ఉదయం సుమంత్ రెడ్డి మరణించాడు. సుమంత్ రెడ్డి తండ్రి సుధాకర్ రెడ్డి ఫిర్యాదుతో ప్రారంభించిన పోలీసులు సీసీ ఫుటేజ్ ని పరిశీలించి నిందితులను గుర్తించారు. ఇంట్లోని బంగారం అమ్మేందుకు వెళ్తున్న శామ్యూల్, రాజ్ కుమార్, ఫ్లోరా మరియాలను పోలీసులు గురువారం అరెస్టు చేశారు. ఈ సంఘటనలో నాలుగు కుటుంబాలు చిన్నాభిన్నమయ్యాయి. ప్రేమ వివాహం చేసుకున్న సుమంత్ రెడ్డి మృత్యువుతో అతడి కుటుంబం, ప్రియుడి మోజులో పడి భర్తను చంపిన ఫ్లోరా కుటుంబం ఆమె ప్రియుడు శామ్యూల్ కుటుంబం అతను మాటలు నమ్మి డాక్టర్ను చంపడానికి ఒప్పుకున్న ఏఆర్ కానిస్టేబుల్ రాజ్ కుమార్ కుటుంబం ఇప్పుడు సిగ్గుతో తలవంచుకునే పరిస్థితి ఏర్పడింది..

# రైలుబండి వస్తేనే నేనోస్తా...

మొదటిపేజీ తరువాయి

వెళ్తాడని, తిరిగి భోజనం అయ్యాక వచ్చి కొద్దిసేపు పనిచేసి మళ్లీ ట్రైన్ టైం అవుతుందని సమయం కాకముందే ఇంటిదారి పడుతాడని రిటైర్ ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. రిటైర్ ఉద్యోగులు తాము దూర ప్రాంతాల నుండి కార్యాలయానికి వస్తే కనీసం తమను పట్టించుకోకుండా ఇష్టానుసారంగా వ్యవహరించి తమ మనోభావాలను దెబ్బతీస్తున్నారని ఆరోపించారు. గత కొన్నెండ్లుగా ఉద్యోగాలు చేసి రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం వస్తే సదరు అధికారి తీరుతో తాము మనోవేదనకు గురవుతున్నామని రిటైర్డ్ ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కొన్ని శాఖలకు స్వయాన జిల్లా కలెక్టర్ అధికారులు సమయపాలన పాటించాలని అధికారులను హెచ్చరించినట్లు సమాచారం. అయినా సదరు అధికారులు వారి మాటలను లెక్కచేయకుండా యదావిధిగా ట్రైన్ ఎప్పుడు వస్తే అప్పుడే వస్తామన్న రీతిలో వ్యవహరిస్తున్న సీనియర్ అకౌంటెంట్ ఉద్యోగిపై ఉన్నతాధికారులు శాఖపరమైన చర్యలు తీసుకోవాలని రిటైర్డ్ ఉద్యోగులు కోరుతున్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో
# రోగులకు అందని వైద్యం

మొదటిపేజీ తరువాయి

సుమారు 60నుండి150మందికి వైద్యం అందించే వారు. డెలివరీల విషయంలో బయ్యారం ఆసుపత్రిలో సేవలు రికార్డుస్థాయిలో అందించేవారు. నేడు డాక్టర్ సరిగా విధులకు హాజరుకాకపోవడంతో ఆసుపత్రిలో రోగులకు వైద్యం చేసే నాదుడే కరువైయ్యాడు. రోజు 20నుండి 30మంది ఓపి పేషంట్లు వస్తే గగనమే అవుతుంది. గర్భిణీ మహిళలకు డెలివరీల కోసం ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో వైద్యం అందుబాటులో ఉన్నా వైద్యుని నిర్లక్ష్యం వల్ల గర్భిణీ స్త్రీలు వైద్యం కోసం ప్రైవేట్ బాట పడుతున్నారు. డాక్టర్ తన సొంత పనులకు ఇచ్చిన ప్రాధాన్యత ఆసుపత్రిలో విధులు నిర్వహించడంలో ఇవ్వడంలేదనే ఆరోపణలు ఉన్నాయి. శనివారం మధ్యాహ్నం డాక్టర్ విధుల్లో లేకపోవడంతో ఆసుపత్రి సిబ్బందిని ఆరా తీయగా ఉదయం వచ్చారని మధ్యాహ్నం జిల్లాకేంద్రంలోని డియంహెచ్ఓ కార్యాలయంలో మీటింగ్ ఉంటే వెళ్లారని బదులిచ్చారు. ఈ విషయంపై హెల్త్ ప్రొగ్రాం డాక్టర్ విజయ్కుమార్ను వివరణ కోరగా డియంహెచ్ఓ కార్యాలయంలో ప్రాథమిక ఆరోగ్య వైద్యుల ఎవరికి మీటింగ్ జరుగలేదన్నారు. దీనిపై జిల్లా డియంహెచ్ఓ మురళీధర్ను వివరణ కోరగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులకు మా కార్యాలయంలో ఎటువంటి మీటింగ్ జరుగలేదని బయ్యారం ఆరోగ్య కేంద్రంలో 24గంటలు వైద్యులు అందుబాటులో ఉండాలని లేనియెడల చర్యలు తీసుకుంటామన్నారు.

# ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

**బచ్చన్నపేట, మార్చి1 ప్రభాతవార్త :**

మండలంలోని వాణి హైస్కూల్ లో స్వయంపరిపాలన దినోత్సవంను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా విద్యాబోధన చేశారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని ఆసక్తిగా తిలకించారు. స్వయం పరిపాలనా దినోత్సవంలో పాఠశాల ప్రిన్సిపాల్గా చిలుముల యశస్విని, డిఈఓ గా రమ్య, ఎంఈఓ గా గంగం వర్షిత, డిప్యూటీ డిఈఓ గా పురాణం ఊహిత వ్యవహరించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచి వారికి హై స్కూల్ విభాగములో ఓంకార్, సాయివర్ధన్ వరుసగా భాషా, ఐచ్చికంలో ప్రథమ బహుమతి పొందగా, ద్వితీయ బహుమతి సహెరా, హర్షవర్ధన్ గెలుపొందారు. ప్రైమరీ విభాగములో సిహెచ్ హర్షిత్, కే.మనస్విని ప్రథమ, యన్.మాధురి, ఆర్. శ్రీవల్లి గెలుపొందారు, ప్రి ప్రైమరీ విభాగంలో డి. అక్షిత ప్రథమ, పి.అర్జున్ ప్రసాద్ ద్వితీయ బహుమతి గెలుపొందారు. వీరికి పాఠశాల ప్రిన్సిపాల్ భాస్కరుని సుమలత బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్వేత, భవాని, వాణి, పద్మ, స్వాతి, శ్రీనివాస్, కావ్యా, మౌనిక తదితరులు పాల్గొన్నారు.



# జువాలజీ విభాగంలో కార్యశాల



**ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 1 ప్రభాతవార్త :**

కాకతీయ విశ్వవిద్యాలయ జువాలజీ విభాగ ఆధ్వర్యం లో, ఇండియన్ అకాడమీ ఆఫ్ సైన్సు, ఇండియన్ నేషనల్ సైన్సు అకాడమీ, ది నేషనల్ సైన్సు అకాడమీ ఆఫ్ ఇండియా సహకారం తో ఈనెల5,6తేదీలలో రెండు రోజుల కార్యశాల నిర్వహిస్తున్నట్లు, దీనికి సంబందించిన గోడపత్రిక ను వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రంతో కలిసి ఆవిష్కరించినట్లు, వర్క్‌షాప్ కోఆర్డినేటర్ ఆచార్య జి.షమిత ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో డీన్ ఆచార్య జి.హనుమంతు, పాలకమండలి సభ్యులు ఆచార్య బి.సురేష్ లాల్, కే.అనితారెడ్డి, విభాగ ఆచార్యులు ఆచార్య ఈసం నారాయణ, ఆచార్య మామిడాల ఇస్తారి, ఆచార్య వెంకయ్య, డాక్టర్ మేఘనారావు పాల్గొన్నారు.

# ఆసర్ ఖానా భవన నిర్మాణం కోసం ఆర్థిక సహాయం



**చిల్పూర్, మార్చి1 ప్రభాతవార్త :**

చిల్పూర్ మండలం శ్రీపతిపల్లి గ్రామంలో పీరీల పండగ కోసం నిర్మించే ఆసర్ ఖానా భవన నిర్మాణం కోసం అదే గ్రామానికి చెందినవారు రూ.5వేలు విరాళంగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం ఎండి.హిమామ్, దిండిగాలా రాజయ్య, భాషబోయినా రాజు, గుర్రపు రాజు, దిండిగాలా కిషన్, రొయ్యల రాజు, భర్మ చంద్రలింగం, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గణిత టీచర్‌కు ఘన సన్మానం చేసిన పీఆర్ ఏఈ



**రఘునాథపల్లి, మార్చి1 ప్రభాతవార్త :**

రఘునాథ్‌పల్లి మండలపంచాయతి రాజ్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భరత్ విధినిర్వహణలో భాగంగా మండలగూడెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించగా, అదే పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న బి.విజయలక్ష్మిని గుర్తుపట్టి తనకి బాల్యంలో గణిత పాఠాలు చెప్పిన గురువుకు అప్పటికప్పుడు శాలువాతో సత్కరించారు. తాను విద్యార్థిగా ఉన్న రోజు గత జ్ఞాపకాలను విద్యార్థులతో పంచుకొని, వారు కూడా ఉన్నత శిఖరాలను చేరి తల్లితండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలన్నారు.

# కేయూ వ్యాయామ విద్యార్థులకు ఉద్యోగాలు

**ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 1 ప్రభాతవార్త :**

కాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్ లో భాగంగా విశ్వవిద్యాలయ వ్యాయమ కళాశాల 8మంది బి.పి.ఈ.డి విద్యార్థులు బెంగళూర్ స్పోర్ట్స్ విలేజ్ కు ఎంపిక అయినట్టు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.టి.బి.టి. ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా 20మంది బి.పి.ఈ.డి విద్యార్థుల కు వ్రాత పరీక్ష, మౌకిక పరీక్ష నిర్వహించగా 8మంది విద్యార్థులను ప్రాథమికంగా ఎంపిక చేసినట్లు, ఎంపిక అయిన విద్యార్థులు వారి నాల్గవ సెమిస్టర్ అనంతరం హైదరాబాద్ లేదా బెంగళూర్ లోని స్పోర్ట్స్ విలేజ్ పాఠశాలల లో పని చేయవలసి ఉంటుంది అని, వార్షికంగా 3లక్షలు ప్రారంభ వేతనం ఉంటుందని, ముందు ముందు మరింత మంది విద్యార్థులను తీసుకోవటానికి స్పోర్ట్స్ విలేజ్ ఆసక్తి కనబరిచిందని ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.టి.బి.టి. ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. స్పోర్ట్స్ విలేజ్ బాధ్యులు నాగబాబు, రాజన్, శ్వేత పాల్గొన్నారని ఆయన తెలిపారు.

# కేసుల ఆన్లైన్ ఫైలింగ్, ఆన్లైన్ బ్యాంకింగ్ మోసాల నివారణ పై సమావేశం

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*

నేటి డిజిటల్ యుగంలో ఆన్లైన్ లో కేసులను ఎలా ఫైల్ చేయాలి, ఆన్లైన్ బ్యాంకింగ్ మోసాల పట్ల ఎలా జాగ్రత్త వహించాలి అనే అంశాల మీద జిల్లా కోర్టులో శనివారం సమావేశాలు జరిగాయి. జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ పి. నారాయణ బాబు ముఖ్య అతిధిగా హాజరయ్యి సమావేశాల్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిజిటల్ లిటరసీ అనేది చాల ముఖ్యం అన్నారు. కేసుల ఈ ఫైలింగ్ విధానం తెలిసినప్పుడు దేశ వ్యాప్తంగా ఎక్కడైన కేసులను వేసుకునే వీలుంటుందని తెలిపారు. విలువైన సమయం, డబ్బులు పొదుపు అవుతాయని మరియు ప్రయాణ భారం తగ్గుతుందని జడ్జి అన్నారు. ఈ రోజుల్లో ఆన్లైన్ బ్యాంకింగ్ మోసాలు ఎక్కువయ్యాయని వాటి



పట్ల జాగ్రత్త వహించాలని సూచించారు. ఇంటర్నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్, సోషల్ మీడియా, ఏ టి ఎం ల ద్వారా పెద్ద ఎత్తున ఆర్థిక నేరాలు జరుగుతున్నాయని, జాగ్రత్త వహించాలని అన్నారు. రిసోర్స్ పర్సన్ లు పి. సాయి చరణ్, కే. రాకేష్ మరియు ఐ సి ఐ సి ఐ బ్యాంకు ప్రతినిధులు అనిల్, శ్రీకాంత్ లు పి.పి.టి ప్రెసెంటేషన్లు ఇచ్చారు. జిల్లా సీనియర్ సివిల్ జడ్జి మరియు న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కే. జయరాం రెడ్డి, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్. రామచంద్ర రావు, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి. అఖిల, చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అనితావని, అడ్వోకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు కూనూరి సురేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి బల్ల మహేందర్ , పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఏదులాపురం శ్రీనివాస్ , చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ మెరుగు రవీందర్ , డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ అక్షయ, అసిస్టెంట్ చీఫ్ లీగల్ ఎయిడ్ జి. ప్రియాంక , జి.పి. ఇందరపు శివకుమార్ , న్యాయవాదులు ఆనంద రావు, రవీందర్ , రజినీకాంత్ , కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ సాధనలో అసువులు బాసిన అమరవీరులకు నివాళులు

*రేగొండ, మార్చి 1 ప్రభాతవార్త :*

ఎమ్మార్పీఎస్ సాధన కొరకు అసులువాసిన ఎమ్మార్పీఎస్ అమరులకు రాష్ట్ర నాయకులు మైస రమేష్ మండల అధ్యక్షులలు సిలివేరు సంపత్ నివాళులర్పించారు. ఏ బి సి డి వర్గీకరణలో 30 సంవత్సరాలు సుదీర్ఘ పోరాటం చేసి సాధించిన సందర్భంగా మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు శనివారం అమరులకు నివాళులర్పించి మోనం పాటించారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ బోట్ల సుధాకర్, మేకల రవికుమార్, ఎమ్మార్పీఎస్ నాయకులు కోడెపాక అర్జున్, ఆయా గ్రామాల ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# వరంగల్ కు ఎయిర్ పోర్ట్ సీఎం చలువే

## మార్కెట్ చైర్పర్సన్ శ్రీదేవి

*చిట్యాల, మార్చి 1 ప్రభాతవార్త :*



సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతోనే వరంగల్ కు ఎయిర్ పోర్టు మంజూరి అయినట్లు చిట్యాల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ ఉన్నారు. ఈ మేరకు శనివారం ప్రభాతవార్తతో ఆమె మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు వరంగల్ ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారని స్పష్టం చేశారు. వరంగల్ ను తెలంగాణ రాష్ట్రానికి రెండవ రాజధాని చేయడం ఖాయమని ఆమె జోష్యం చెప్పారు. ఇది ముమ్మాటికి కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క విజయమని పేర్కొన్నారు. దశాబ్దాల కాలంగా మామునూరు ఎయిర్ పోర్ట్ అభివృద్ధికి నోచుకో లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి చెందుతున్న పట్టణాలకు దీటుగా ఎయిర్ పోర్ట్ తీసుకురావడం శుభ పరిణామని అన్నారు. రానున్న రోజుల్లో వరంగల్ పట్టణం మరింత అభివృద్ధి చెందుతుంద ని పేర్కొన్నారు.

# సింగరేణి లోని పెండింగ్ సమస్యలను పరిష్కరించాలి

**సింగరేణి సీఎండీ బలరాంకు వినతి పత్రం**

**ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ తో కలిసి కోరిన ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ శ్రీ జనక్ ప్రసాద్**

*భూపాలపల్లి, మార్చి 01, ప్రభాతవార్త*

హైదరాబాద్ లోని సింగరేణి భవన్ లో సీఎండీ బలరాం ను రామగుండం శాసన సభ్యులు శ్రాజ్ రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ తో కలిసి సింగరేణి లో ఉన్న అనేక పెండింగ్ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరిన ఐ ఎన్ టి యు సి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ కోరారు. ఇందులో భాగంగా సీఎండీ దృష్టి కి అనేక సమస్యలను తీసుకువచ్చారు. సింగరేణి కార్మికుల చిరకాల వాంఛ అయిన సొంతింటి కల కోసం 250 గజాల భూమి కేటాయింపు, 30 లక్షల వడ్డీ లేని హౌస్ బిల్డింగ్ అడ్వాన్స్ ప్రయోజనం కల్పించాలని ,
కోల్ ఇండియా ఉద్యోగుల మరియు సింగరేణి లోని అధికారుల వలె పెర్క్స్ పై కట్టిన ఆదాయపన్ను యాజమాన్యమే చెల్లించాలని,



మారుపేర్ల మార్పు, విజిలెన్స్ సమస్యల ను వెంటనే పరిష్కరించాలని కోరారు. రామగుండం శ్రీరాంపూర్ కొత్తగూడెం ప్రాంతాల్లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు ఏర్పాటు చేయాలని, అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందేలా హెల్త్ కార్డులను అందించాలని సూచించారు. మెడికల్ అటెండెన్స్ రూల్స్ లో మార్పులు చేయాలని , అన్ని ఏరియాలలో శిశు సంరక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని, అన్ని గనుల్లో విశ్రాంతి షెల్టర్లు ఏర్పాటు చేసి, కార్మికుల సామాన్లను భద్రంగా ఉంచుకునేందుకు లాకర్లు కలిగిన అల్మారీలను అందించాలని కోరారు. అనేక ఉద్యోగ డిసిగ్నేషన్లను మార్చాలని సెక్యూరిటీ గార్డ్, సెక్యూరిటీ కానిస్టేబుల్ , స్టాఫ్ నర్స్, జూనియర్ నర్సింగ్ ఆఫీసర్, సీనియర్ నర్సింగ్ ఆఫీసర్, చీఫ్ నర్సింగ్ ఆఫీసర్ , ల్యాబ్ టెక్నీషియన్, జూనియర్ ల్యాబ్ టెక్నీషియన్, సీనియర్ ల్యాబ్ టెక్నీషియన్, చీఫ్ ల్యాబ్ టెక్నీషియన్ , ఫిట్టర్/ఎలక్ట్రీషియన్, జూనియర్ టెక్నీషియన్ (ఫిట్టర్/ఎలక్ట్రీషియన్), సీనియర్ టెక్నీషియన్ (ఫిట్టర్/ఎలక్ట్రీషియన్), జనరల్ మజ్దూర్ జనరల్ అసిస్టెంట్, బదిలీ వర్కర్ జనరల్ అసిస్టెంట్ (ట్రైనీ) (సిఐఎల్ నిబంధనలకు అనుగుణంగా), శాంప్లింగ్ మజ్దూర్ ల్యాబ్ అసిస్టెంట్ గా మార్చాలని కోరారు. అదేవిధంగా వివిధ డిస్జ్నిషన్ల ప్రమోషన్ పాలసీ మరియు క్యాడర్ స్కీం మార్చాలని సర్వే స్టాఫ్, కెమిస్టులు (క్వాలిటీ కంట్రోల్ విభాగం), అటవీ విభాగం ఉద్యోగులు, పారా మెడికల్ స్టాఫ్, ప్రాజెక్ట్ ఆఫీస్ అసిస్టెంట్లు , మెల్టర్స్ (వర్క్ షాప్), క్లర్క్స (2019 మార్గదర్శకాల ప్రకారం పదోన్నతులు), ఎస్ ఎన్ టి పి సి స్టాఫ్ కోసం పూర్తి స్థాయి క్యాడర్ స్కీమ్ పదోన్నతుల విధానాన్ని పునర్నిర్మించాలని, డిస్మిస్ అయిన ఉద్యోగుల కు కంపెనీ అవసరాల దృష్ట్యా మరో అవకాశం కల్పించాలని, ఎన్ 1విధానం రద్దు చేయాలని, కార్పొరేట్ మెడికల్ బోర్డు వద్ద మెడికల్ అన్ఫిట్ కానీ ఉద్యోగులకు మరో సారి మెడికల్ బోర్డు కి హాజరయ్యే అవకాశం కల్పించాలని, సింగరేణి వ్యాపంగా ఉన్న అన్ని ఖాళీలను వెంటనే ఇంటర్నల్ అభర్తులచే భర్తీ చేయాలని కోరగా సింగరేణి సిఎండీ సానుకూలంగా స్పందించారని తెలిపారు.

# పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

*నెక్కొండ, మార్చి 1, ప్రభాతవార్త*



పురుగుల మందు తాగి వ్యక్తి మృతిచెందిన సంఘటన మండలంలోని వెంకట్నాయక్తండలో శనివారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన ధరవత్ శ్రీను(42) భార్య ధరావత్ పద్మతో గొడవపడి మనస్థాపం చెందిన శ్రీను పురుగుల మందు తాగాడు. ఇది గమణించిన అతని అన్న కొడుకు సురేష్, తమ్ముడు సుధాకర్లు శ్రీనును ఎంజిఎం ఆసుపత్రికి తరళించారు. చికిత్స పొందుతూ మృతిచెందాడు. బాదిత కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మహేందర్ పేర్కొన్నారు.

# విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంపొందించాలి

*దుగ్గొండి, మార్చి 1, ప్రభాతవార్త*



విద్యార్థులు క్రమశిక్షణతో చదివితే ఉత్తమఫలితాలు వస్తాయని ఎంపిడివో డా.లెక్కల అరుందతి, రిటైర్డ్ ఎంఈవో రత్నం అన్నారు. మండలంలోని మల్లంపల్లి కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో శనివారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్ఫూర్తి కార్యక్రమం పదో తరగతి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలంటే భయపడవద్దని మంచి వాతావరణంలో వెళ్లి పరీక్షలు వ్రాయాలన్నారు. విద్యార్థులు 10/10 జీపీ వచ్చే విధంగా నిరంతరం పాటుపడాలన్నారు. వంద శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా పాటుపడాలన్నారు. విద్యార్థులు కష్టపడి ఇష్టంతో చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయన్నారు. అనుకున్న గమ్యం నెరవేరాలంటే నిరంతరం పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మంజుల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఒత్తిడిని అధిగమిస్తేనే లక్ష్యాన్ని చేరుకుంటా

*చెన్నారావుపేట, మార్చి 1, ప్రభాతవార్త*

విద్యార్థులు, యువకులు ఒత్తిడిని జయిస్తేనే లక్ష్యాన్ని చేరుకుంటారని పలువురు అధికారులు, నైపుణ్యులు అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని ఉప్పరపల్లి, జల్లి కస్తూర్బా గురుకులంతో పాటు పలు ఉన్నత పాఠశాలల్లో శనివారం స్ఫూర్తి కార్యక్రమాన్ని చేపట్టారు. చెన్నారావుపేటలో హెచ్ఎం పాపమ్మ, ఇంచార్జి అధికారి శ్రీధర్రాజు, జల్లిలో ఎంఈవో సరళ, ఇంచార్జి అధికారి శ్రీధర్రెడ్డి, కస్తూర్బా గురుకులంలో స్పెషల్ ఆఫీసర్ జ్యోతి, మండల ప్రత్యేకాధికారి బాలకృష్ణ, మోడల్ స్కూల్లో హెచ్ఎం జ్యోతి, ఎంపిడివో శ్రీవాణి, కోనాపురంలో హెచ్ఎం రవీందర్, ఇంచార్జి అధికారి మోహన్రావు, లింగాపురంలో హెచ్ఎం అబ్దుల్ సలీం, ఎంఈవో సరళ, పాపయ్యపేటలో హెచ్ఎం ప్రభాకర్రావు, స్పెషల్ ఆఫీసర్ కిష్టయ్య, ఉప్పరపల్లిలో హెచ్ఎం జయ, స్పెషల్ ఆఫీసర్ గోపాల్రెడ్డి, అలాగే సపోర్టింగ్ ఆఫీసర్లుగా సీనియర్ సిటిజన్స్ మండల అధ్యక్షుడు ఈగ సత్యనారాయణ, ములుక సాంబయ్య, వరంగంటి కుమారస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం విద్యార్థులు, యువకుల్లో మానసిక ఒత్తిడి ఎన్నో ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. అలాంటి వాటిని అదిగమించేందుకు నైపుణ్యమైన జీవణ ప్రమాణం ఎంతో మంచిదన్నారు. దీని కోసం విద్యార్థులకు, యువకులకు, సంపూర్ణ ఆహారం, యోగాసనాలు చేయడం ఎంతో మంచిదన్నారు. అలాగే తమ యొక్క కెరీర్పైన దృష్టి సారించాలన్నారు. దీని కోసం నైపుణ్యుల ద్వారా సలహాలు సూచనలు తీసుకొని ముందుకు సాగాలన్నారు. తద్వారా పరీక్షల్లో ఉత్తీర్ణులై ప్రతిభావంతులు అవుతారన్నారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.






## చదువుతోనే జీవితంలో మంచి స్థాయిలో స్థిరపడవచ్చు

**కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య**

*కాటారం, మార్చి 1, ప్రభాతవార్త*




కాటారం మండల కేంద్రంలోని ఎంజేపీటీ బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల లో అన్యువల్ డే సెలెబ్రేషన్స్ కార్యక్రమం లో ముఖ్య అతిధిగా కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ..అందురూ కష్టపడి జీవితంలో ఉన్నత స్థాయిలో స్థిరపడి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. మంచి జీవితం కోసం కలలు కనండి వాటికోసం శ్రమించాలని పదో తరగతి విద్యార్థులకు సూచన చేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, ఆదర్శ నగర్ కాలనీ కన్వీనర్ ఆత్మకూరి కుమార్ యాదవ్, బీరెల్లి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ అమరులకు ఘన నివాళులు

**ప్రాణ త్యాగాలే ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి నాంది**

**ఆత్మ శాంతి చేకూరాలని ఘన నివాళులు**

**ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ**

*కాటారం(మహాదేవపూర్), మార్చి 1, ప్రభాతవార్త*

మహాదేవపూర్ మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ అధ్యక్షతన అమరులకు ఘన నివాళులు అర్పించారు. ఎందరో మాదిగ అమరుల ప్రాణ త్యాగంతోనే వర్గీకరణ సాధించుకున్నామని, వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారికి నివాళులు అర్పించడం జరిగిందని ఆర్ పి ఎస్ మహాదేవపూర్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ తెలిపారు. గత 30 సంవత్సరాలు ఉద్యమంలో అలుపెరుగని పోరాటం చేసిన మాదిగలు 98 శాతం వర్గీకరణ సాధించుకున్నామని, ఇంకా రావాల్సిన రెండు శాతం వారి యొక్క స్పూర్తితోనే మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో పూర్తిస్థాయిలో వర్గీకరణలు సాధించుకుంటామని తెలిపారు. సీనియర్ నాయకులు నల్లబుగా ధర్మయ్య జ్యోతి ప్రజ్వలన చేస్తూ అమరులకు నివాళులర్పించారు. సీనియర్ నాయకుడు తూటి చెర్ల దుర్గయ్య అమరులకు మాల వేస్తూ నివాళులు అర్పిస్తూ వారికి వారి కుటుంబాలకు ఎల్లవేళలా మాదిగలు రుణపడి ఉంటారని, వారి త్యాగం వల్లనే వర్గీకరణ సాధించుకున్నామని తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు వేమునూరి జక్కయ్య, లింగాల సమ్మయ్య, యువసేన మండల అధ్యక్షులు మంథని రవితేజ, సీనియర్ నాయకులు మోతే సాంబయ్య, చేకూర్తి శంకరయ్య, కొలుగూరి రాజయ్య, చకినారపు తారాచంద్, లింగాల సాగర్, లింగాల సుశాంత్, లింగాల కోటి, బెల్లంపల్లి జాషువా, కొలుగూరి శ్రీకాంత్, తదితరులు అమరులకు నివాళులు అర్పిస్తూ వారి త్యాగాలు గుర్తు చేసుకున్నారు.




# ఆరబోసిన మిర్చికి అగ్గి..!

**మూడు లక్షల పైచిలుకు**

**నష్టపోయిన రైతు**

**దూదేకుల పల్లి గ్రామంలో ఘటన**

*భూపాలపల్లి రూరల్, మార్చ్ 1, ప్రభాతవార్త:*

భూపాలపల్లి మండలంలోని దూదేకులపల్లి గ్రామంలో ఆరబోసిన మిర్చికి గుర్తుతెలియని వ్యక్తులు అగ్గి పెట్టి తగలబెట్టారు. బాధిత రైతు అజ్మీర పరంసింగ్ తెలిపిన వివరాల ప్రకారం భూపాలపల్లి మండలంలోని దూదేకులపల్లి గ్రామంలో తనకున్న 4ఎకరాల భూమిలో మిర్చి పంట పండించాడు. ఆ పంట మొదటి క్రాఫ్ తీయడానికి రావడంతో 150 మంది కూలీలను పెట్టి మిర్చిని తెంపించి, తెంపిన పంటను కళ్ళంలో ఆరబెట్టానన్నారు. కొన్ని రోజులు ఎండిన తర్వాత తాలు, మేలు కాయలను వేరుచేసి కుప్ప పోశాను అన్నారు. మిర్చిని



మార్కెట్కు తీసుకువెళ్దాం అనుకునే సమయానికి, మహాశివరాత్రి పండుగ రావడంతో మార్కెట్ కు కొద్ది రోజులు సెలవు వచ్చిందన్నారు. దీంతో కుప్పపై తాటి కమ్మలు కప్పి ప్రతిరోజు కాపలా ఉంటున్నానన్నారు. శుక్రవారం రాత్రి 7 గంటల దాకా మిర్చి కుప్పవద్దని కాపలా ఉండి వచ్చానని, అర్థరాత్రి ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు తన మిర్చి కుప్పకు నిప్పంటించి పూర్తిగా దగ్ధం చేశారన్నారు. దీంతో తాను ఆరు కాలం పండించిన పంట అంతా అగ్గిపాలు అయిందని ఆ రైతు కాలిన మిర్చికుప్ప వద్ద గుండెలవిసేలా రోదించాడు. గ్రామంలో నేను ఎవరికి ఇసుమంతా అన్యాయం కూడా చేయనని, తాను నిరుపేద కుటుంబానికి చెందిన వాడినని సంవత్సర కాలం పండిన పంటను పూర్తిగా కాల్చివేశారని రోధించాడు. మంటల్లో దగ్ధమైన మిర్చి సుమారు 80 నుండి 90 బస్తాలని, 16 నుండి 18 క్వింటాళ్ల వరకు అవుతుందని, సుమారు రూ.3.50 లక్షల వరకు నష్టం వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. తాను లంబాడ కులానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన వాడినని, అప్పులు చేసి పంట పండించానని, పంట పండిన తర్వాత గుర్తు తెలియని వ్యక్తులు మిర్చి పంటను దగ్ధం చేశారని కన్నీరు మున్నీరయ్యారు. లక్షల్లో అప్పులు తెచ్చి పంటకు పెట్టుబడి పెట్టానని, పండించిన పంట అంతా ఎవరో అగ్గిలో కాలబెట్టారని, ప్రభుత్వం తనను ఆదుకోవాలని వేడుకున్నారు. బాధిత రైతు అజ్మీర పరంసింగ్ కాలిపోయిన తన పంటపై బోధిస్తుంటే గ్రామ ప్రజలు కన్నీటి పర్యంతమయ్యారు. రైతు కష్టాన్ని ఒక్కొక్కరుగా రైతు కష్టాన్ని చర్చించుకున్నారు.

## ప్రమాదవశాత్తు బావిలో పడి ఒకరి మృతి

*గణపురం మార్చి 1 ప్రభాత వార్త*



గణపురం మండల కేంద్రానికి చెందిన పుప్పాల రవి (47) ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందాడు. గణపురం కు చెందిన రవి వృత్తిరీత్యా పరకాల ఆర్టీసీ డిపోలో ఉద్యోగం చేస్తున్నారు. తన స్వగ్రామమైన గణపురానికి శుక్రవారం సాయంత్రం వచ్చినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. రవి తండ్రి రామారావు తిరుపతి వెళ్లడంతో ఒంటరిగా ఇంట్లో ఉన్న తల్లికి తోడుగా ఉండేందుకు రవి రావడం జరిగిందని ప్రమాదవశాత్తు భావి వద్ద చేయి కడుక్కునేందుకు వెళ్లి జారి పడడంతో ఆయన మృతి చెందాడు. మృతుడు రవికి భార్య ఇద్దరు పిల్లలున్నారు.

## కోట గుళ్ళ లో ముగిసిన శివరాత్రి మహోత్సవాలు

**సహకరించిన ప్రతి ఒక్కరికి**

**కృతజ్ఞతలు తెలిపిన పరిరక్షణ కమిటీ**

*గణపురం మార్చి 1 ప్రభాత వార్త*



కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో ఈనెల 26న ప్రారంభమైన శివరాత్రి మహోత్సవాలు 28 శుక్రవారంతో ముగిసినట్లు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ సభ్యులు తెలిపారు. మూడు రోజులపాటు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని శివరాత్రి మహోత్సవాల నిర్వహణకు ఆలయ ధర్మకర్తలు, పోషకులు, నిర్వహణకు సహకరిస్తున్న దాతలకు, జర్నలిస్టు సోదరులకు, పోలీస్, విద్యుత్, వైద్య శాఖ గణపురం గ్రామపంచాయతీ సిబ్బంది, తదితర అధికారులకు ఆలయానికి తరలివచ్చిన భక్తులకు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది. గత 18 సంవత్సరాలుగా ఆలయ నిర్వహణలో చేదోడు వాదోడుగా ఉంటున్న ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## హత్య కేసులో ఒకరు రిమాండ్

*భూపాలపల్లి రూరల్, మార్చి 01, ప్రభాతవార్త:*

జిల్లా కేంద్రంలో జరిగిన రాజలింగమూర్తి హత్య కేసు లో నిందితుడుగా ఉన్న ఏ9 పుల్ల సురేష్ ను అరెస్టు చేసి శనివారం రిమాండ్ కు తరలించామని మిగిలిన అతి త్వరలో పట్టుకొని రిమాండ్కు తరలిస్తామని భూపాలపల్లి పట్టణ సీఐ నరేష్ కుమార్ తెలిపారు.

## అంతరాష్ట్ర దొంగ అరెస్ట్

**-వరుస దొంగతనాలను చేదించిన**

**-మహబూబాబాద్ టౌన్, సిసిఎస్ పోలీసులు**

*మహబూబాబాద్ బ్యూరో,మార్చి1,ప్రభాతవార్త:*



గత కొంతకాలంగా మహబూబాబాద్, మరిపెడ, తిరుమలాయ పాలెం ప్రాంతాల్లో ఫర్టిలైజర్, కిరాణ షాపులను టార్గెట్ చేసుకొని వరుస దొంగతనాలు చేస్తున్న తిరుమలాయపాలెం ఇస్లావత్తండా మహమ్మదా పురంకు చెందిన ఇస్లావత్ సురేష్‌ను మహబూబాబాద్ టౌన్, సిసిఎస్ పోలీసులు శనివారం పట్టుకున్నారు. అతని నుండి రూ.8500విలువైన కిరాణ సామాన్లు, రూ.1800నగదు, ఒక సెల్‌ఫోన్, ద్విచక్ర వాహనం స్వాదీనం చేసుకున్నారు. ఇస్లావత్ సురేష్ తాగుడుకు బానిసై తాళం వేసి ఉన్న షాపులను టార్గెట్ చేసుకొని గత యేడాది మానుకోటలోని కాసం ఫ్యాషన్‌లో దొంగతనం చేశాడు. అతేగాకుండా వివేకానంద సెంటర్, నెహ్రూసెంటర్, బంగ్లాలోని ఫర్టిలైజర్ షాపులు, తిరుమలాయపాలెంలోని ఇల్ల తాలాలు పగులగొట్టి దొంగతనాలకు పాల్పడేవాడు. ఈ క్రమంలో ఈ నెల 20న బాలాజి కిరాణం డ్రైఫ్రూట్స్ షాపులో కిరాణ వస్తువులను దొంగలించుకొని వాటిలో కొన్నింటిని తాగుడుకు డబ్బుల కోసం అమ్మగా, మిగిలిన వాటిని శనివారం మహబూబాబాద్‌లో అమ్ముటకు వస్తుండగా కురవి గేట్ వద్ద వాహనాల తనిఖీ సమయంలో మహబూబాబాద్ టౌన్, సిసిఎస్ పోలీసులు పట్టుకున్నారు. అతనిపై ఖమ్మం, వరంగల్, విజయవాడ వంటి ప్రాంతాల్లో కేసులు ఉన్నట్లు తెలిపారు. నిందితున్ని చాకచక్యంగా పట్టుకున్న సిసిఐ ఇన్‌స్పెక్టర్ హతిరాం, టౌన్ సిఐ పి.దేవెందర్, సిసిఎస్ ఎస్సైలు తాహెర్‌బాబా, గోపి, టౌన్ ఎస్సైలు శివ, విజయ్‌కుమార్, సిసిఎస్ సిబ్బంది, టౌన్ సిబ్బందిని మహబూబాబాద్ డిఎస్పి ఎన్.తిరుపతిరావు అభినందించారు.

## బాదిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ

*చెన్నారావుపేట, మార్చి 1, ప్రభాతవార్త*

మండలంలోని పలువురు బాధిత కుటుంబాలను నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి శనివారం పరామర్శించారు. మండలంలోని లింగాపురం గ్రామంలో ఇటీవలే బిఆర్ఎస్ కార్యకర్త తిక్క కళ్యాణ్ మృతిచెందారు. అలాగే ఉప్పరపల్లి మాజీ ఎంపిటిసి విజేందర్‌రెడ్డి, పార్టీ సోషల్‌మీడియా కార్యకర్త పవన్‌లు ఇటీవలే జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. ఈ మేరకు విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ఆయా గ్రామాలకు చేరుకొని జరిగిన ఘటన పట్ల విచారం వ్యక్తం చేసి బాధిత కుటుంబాలను పరామర్శించారు. పరామర్శించిన వారిలో సొసైటి వైస్ చైర్మన్ చింతకింది వంశి, బిఆర్ఎస్ యువ నాయకుడు కంది కృష్ణచైతన్యరెడ్డితో పాటు మాజీ సర్పంచ్‌లు గ్రామ పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం.

### శ్రీ చైతన్య పాఠశాలలో సైన్స్ ఎగ్జిబిషన్.

*ప్రభాతవార్త సుబేదారి:*

హనుమకొండలోని నక్కలగుట్టలో గల శ్రీ చైతన్య పాఠశాల హనుమకొండ4 బ్రాంచిలో భారతరత్న సి.వి రామన్ జయంతి సందర్భంగా శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా జరిగింది. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులు తాము తయారుచేసిన ఎగ్జిబిట్స్



పాఠశాల ఆవరణలో ప్రదర్శించారు. విద్యార్థులు తయారుచేసిన సైన్స్ ఎగ్జిబిషన్ ను శ్రీ చైతన్య పాఠశాల ఏ.జీ.ఎం రాజేశ్వర్ రెడ్డి, జోనల్ కోఆర్డినేటర్ శివ కోటేశ్వరరావు, స్కూల్ ప్రిన్సిపాల్ నలిని శ్రీ, స్కూలు ఇన్చార్జి నాగేశ్వరరావు ప్రారంభించారు. విద్యార్థులు మొత్తం 180 ఎగ్జిబిట్స్ తయారుచేసి ప్రదర్శించారు. ఈ ప్రదర్శనను విద్యార్థుల తల్లిదండ్రులు సందర్శించి, అవి తయారుచేసిన విధానం మరియు మనకు ఉపయోగపడే విధానం గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు తాము తయారుచేసిన ఎగ్జిబిట్స్ ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఏజీఎం రాజేశ్వర్ రెడ్డి, కోఆర్డినేటర్ శివ కోటేశ్వరరావు మాట్లాడుతూ..... విద్యార్థులు చిన్నప్పటినుండే సైన్స్ పట్ల మంచి అవగాహన, ఆలోచన విధానాన్ని పెంపొందించుకోవాలని బాల్యం నుండే దేశానికి,సమాజానికి ఉపయోగపడే యంత్రాలు తయారు చేసి బాల శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఈ సందర్భంగా విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య పాఠశాల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్ డైరెక్టర్ శ్రీవిద్య ఏజీఎం రాజేశ్వర్ రెడ్డి ,జోనల్ కోఆర్డినేటర్ శివ కోటేశ్వరరావు, పాఠశాల ప్రిన్సిపాల్ నలిని శ్రీ, స్కూలు ఇన్చార్జి డి. నాగేశ్వరరావు మరియు సైన్స్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి కి ఎంపికైన ఎనిమిది జిజ్ఞాస స్టడీ ప్రాజెక్టులు

### ప్రిన్సిపల్ ప్రొ.బి.చంద్రమోళి

*ప్రభాతవార్త హన్మకొండ (విద్యా విభాగం) మార్చ్ 1:*

పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల (అటానమస్) హనుమకొండ నుండి 8 సబ్జెక్టులు జిజ్ఞాస స్టూడెంట్ స్టడీ ప్రాజెక్టు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి.చంద్రమోళి తెలిపారు. సెలెక్ట్ కాబడిన జిజ్ఞాస ప్రాజెక్టులు మార్చి 4, 5 మరియు 6 తేదీలలో హైదరాబాదులో ప్రజెంటేషన్ నిర్వహిస్తారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కళాశాల నుండి మొత్తం పదిహేను సబ్జెక్ట్ లు పోటీకి పంపించగా అందులో కామర్స్,కెమిస్ట్రీ,కంప్యూటర్ సైన్స్,పొలిటికల్ సైన్స్, ఎకనామిక్స్, హిస్టరీ, జువాలజీ,తెలుగు సబ్జెక్టులు రాష్ట్ర స్థాయి జిజ్ఞాస పోటీలకు ఎంపిక కావడం కళాశాలకు గర్వకారణమని అన్నారు. ఈసందర్భంగా జిజ్ఞాస పర్యవేక్షక అధ్యాపకులు డా. పి. రాజిరెడ్డి (కామర్స్), డా. ఎం.అరుణ ( కెమిస్ట్రీ),డా. పి.ప్రతిభ(కంప్యూటర్ సైన్స్),డా.సామ్యూల్ ప్రవీణ్ కుమార్ (పొలిటికల్ సైన్స్),డా.పి.పద్మ (ఎకనామిక్స్),డా. కొలిపాక శ్రీనివాస్ (హిస్టరీ), డా. జి.సుహాసిని (జూవాలజీ),రామా రత్నమాల (తెలుగు) మరియు జిజ్ఞాస పరిశోధక విద్యార్థులను ప్రిన్సిపాల్, బోధన ,బోధనేతర సిబ్బంది అభినందించారు. ఇంకా ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.జి.సుహాసిని , ఐక్యుఎసి కోఆర్డినేటర్ డా.డి.సురేష్ బాబు, అకడమిక్ కో ఆర్డినేటర్ డా.ఎం.అరుణ,జిజ్ఞాస కోఆర్డినేటర్ డా. ఎం.ప్రశాంతి, వివిధ విభాగాల అధిపతులు,అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని కలిసిన ఎమ్మెల్యే నాయిని

### వరంగల్ ప్రజల ఆకాంక్ష నెరవేర్చిన సీఎంసీఎం కి ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే నాయిని,జిల్లా నేతలు

*మార్చి 1, ప్రభాతవార్త బాలసముద్రం :*

వరంగల్ ప్రజల కోరిక మేరకు మామునూరు విమానాశ్రయం ఏర్పాటుకు కృషి చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి కి



వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు. హైదరాబాద్ లో ముఖ్యమంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలసి జిల్లా ప్రజల పక్షాన, ప్రజా ప్రతినిధుల పక్షాన ఎమ్మెల్యే నాయిని ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో ప్రభుత్వ ప్రధాన సలహాదారు శ్రీ వేం నరేందర్ రెడ్డి, వరంగల్ పార్లమెంట్ సభ్యులు శ్రీమతి కడియం కావ్యా, శ్రీ పోరిక బలరాం నాయక్, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్ రెడ్డి, కే ఆర్ నాగరాజు,శ్రీ మురళి నాయక్ మరియు దొమ్మటి సాంబయ్య ఉన్నారు.

## రోడ్డుపై గుంతలు పూడ్చిన పోలీసులు

*వర్ధన్నపేట, మార్చి 1, ప్రభాత వార్త:*

వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలంలోని కట్ర్యాల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల వద్ద జాతీయ రహదారి 563పై మిషన్ భగీరథ వాటర్ పైప్ లైన్ లీక్ అయి పెద్ద గుంతలు పడటంతో రోడ్డుపై ప్రయాణం నరకప్రాయంగా



మారింది. రోడ్డుపై గుంతలు ఏర్పడడంతో తరచూ వాహనదారులు ప్రమాదాలకు గురై ప్రయాణికులు గాయాల పాలవుతున్నారు. ఈ విషయంపై ఇటీవల పలు దినపత్రికలు కూడా వార్తను ప్రచురించాయి. ఈ విషయంపై వర్ధన్నపేట ఎస్సై రాజు స్పందించారు. వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర వర్మ ఆదేశాల మేరకు ఏసీపీ అంబటి నర్సయ్య ఆధ్వర్యంలో వర్ధన్నపేట ఎస్సై మెరుగు రాజు, సిబ్బంది, మిషన్ భగీరథ ళిజూళీ దీని శ్రీనివాస్, ఏఈ ఫణింద్ర, గ్రామపంచాయతీ సెక్రటరీ శ్రీనివాస్ వారి సిబ్బందితో కలిసి శనివారం రోడ్డు మరమ్మతుల పనులు చేపట్టారు. దీంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం.

*శాయంపేట, మార్చి 1 , ప్రభాతవార్త:*

శాయంపేట మండలం హుస్సేన్ పల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్య కారణాలతో భూతాల వీరన్న మృతి చెందారు. ఈ మేరకు శనివారం ఆరే సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వారి కుటుంబానికి ఐదు వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆరే సంక్షేమ సంఘం అధ్యక్షులు గుజ్జుల రాజు మాట్లాడుతూ గ్రామంలో సంక్షేమ సంఘాన్ని ఏర్పాటు చేసుకుని వివిధ కారణాలతో సంఘంలోని సభ్యులు మరణించినట్లయితే వారి కుటుంబానికి సంఘం నుంచి ఐదు వేల ఆర్థిక సహాయం అందజేయాలని నిర్ణయించుకున్నట్లు పేర్కొన్నారు. అందులో భాగంగా భూతాల వీరన్న కుటుంబానికి సంఘం తరుపున ప్రగాఢ సానుభూతిని తెలియజేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గుండెకారి రాజేందర్ గుజ్జుల రవీందర్ జీ, మారుజోడి నిరంజన్, తుమ్మరపల్లి గోపాల్ రావు, భాస్కర్, భూతాల రాజు, లడే శ్రీనివాస్, కుడుతాల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.






## పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల, హసన్పర్తిలో ఎక్స్పర్ట్ టాక్ ఆన్ ఎన్విరాన్మెంట్ కార్యక్రమం!

*ప్రభాతవార్త, హన్మకొండ (విద్యా విభాగం) మార్చ్1:*

ప్రధానోపాధ్యాయురాలు సుమాదేవి అధ్యక్షతన పర్యావరణ పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో నిపుణులతో చర్చ కార్యక్రమం ఘనంగా జరిగింది. హసన్పర్తి మండల విద్యాశాఖ అధికారి రాజిరెడ్డి గారు మాట్లాడుతూ పర్యావరణ సమస్య ప్రతి ఒక్కరూ ఎదుర్కొంటున్న ముఖ్యమైన సమస్య అన్నారు.



ఉపన్యాస ముఖ్య వక్త గా విచ్చేసిన పర్యావరణ పరిరక్షణ వేదిక హనుమకొండ జిల్లా అధ్యక్షులు, విశ్రాంత జిల్లా అటవీశాఖ అధికారి కాజీపేట పురుషోత్తం ఉపన్యసించారు. ఇందులో భాగంగా ప్రస్తుత పర్యావరణ స్థితి, మనం ఎదుర్కొంటున్న సవాళ్లు, పర్యావరణాన్ని ఎలా సంరక్షించుకోవాలి మరియు భావితరాలకు మనం అందించాల్సిన సహజ వనరుల గురించి వివరించారు. అడవులు నరికివేత, గ్లోబల్ వామింగ్, తడి చెత్త పొడి చెత్తను వేరు చేయకపోవడం, చెత్తను కాల్చడం మొదలయినవి ముఖ్య కారణాలుగా తెల్చారు. చివరగా విద్యార్థులందరిచే పర్యావరణ ప్రతిజ్ఞ చేయించారు. జనవిజ్ఞాన వేదిక హనుమకొండ మండల అధ్యక్షులు వకలాభరణం శ్రీనివాస్ మాట్లాడుతూ నిత్యజీవితంలో సామాన్య శాస్త్ర ప్రాముఖ్యత, ప్రతి పౌరుడు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాల్సిన ఆవశ్యకత, జన విజ్ఞాన వేదిక ఆవిర్భావం, లక్ష్యాలు, ప్రశ్నించే తత్వం, సత్యాన్వేషణ, మూఢ నమ్మకాల నిర్మూలన ఆవశ్యకత, మంత్ర తంత్రాలను వ్యతిరేకించడం గురించి తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో పర్యావరణ పరిరక్షణ వేదిక హనుమకొండ కార్యదర్శి శ్రావణ్ కుమార్ గారు మరియు ఎగ్జిక్యూటివ్ మెంబర్ రాంబాబు గారు, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు 6 నుండి 9 తరగతి వరకు సుమారు 100 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## SRSP కాలువలో పూడిక తీయించిన మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి

*రాయపర్తి ప్రభాతవార్త మార్చ్ 1*

గౌరవ పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని ఝాన్సీ గారి ఆదేశాల మేరకు ఈరోజు రాయపర్తి మండలం,మైలారం గ్రామంలో వున్న ఎస్సారెస్పీ కాలువ కూరుక పోయి,స్థానిక రైతులు ఇబ్బంది పడుతూ ఉండడంతో,నీటి సమస్యను పరిష్కరించడానికి ఈరోజు పూడిక తీయు పనులను టెంకాయ కొట్టి ప్రారంభించి న రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు "ఈదులకంటి రవీందర్ రెడ్డి గారు ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధి ఎంమ్మెల్యే యశస్విని రేడ్డి గారితోనే సాధ్యం అని,రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెద్ద పీఠ వేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు ఐరెడ్డి ఎల్లారెడ్డి,గ్రామ పార్టీ అధ్యక్షులు ఐరెడ్డి ఎల్లారెడ్డి, మండల నాయకులు: భూపాల్ రెడ్డి రత్నాకర్ రెడ్డి దూరిశెట్టి రాజు,బుచ్చిరెడ్డి,మైబు రెడ్డి,యాకుబ్ రెడ్డి,గణేష్ మురళి శ్రీశైలం,మరియు స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.



# వేగంగా కొడవటంచ దేవస్థాన అభివృద్ధి పనులు

**యాదాద్రిని తలపించేలా నరసింహుని ఆలయం**

**లక్ష్మినరసింహస్వామి ఆలయ అభివృద్ధిపై ఎమ్మెల్యే గండ్ర ప్రత్యేక దృష్టి**

**ఇప్పటికే సుమారు .. 16 కోట్ల నిధులు విడుదల**

**ప్రకారం గుడి పునర్నిర్మాణం, ప్రత్యేక గదుల నిర్మాణాలు**

*రేగొండ, మార్చి 1 ప్రభాతవార్త :*





భక్తులు కోరిన కోర్కెలు తీర్చే ఇలవేల్పు దైవంగా విరాజిల్లుతున్న శ్రీ కోటాంచ లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయి. నిత్యం పూజలు అందుకుంటున్న లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రత్యేక దృష్టి సారించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా నుండే కాకుండా తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుండి కొడవటంచ లక్ష్మి నరసింహ స్వామిని దర్శించుకునేందుకు భక్తులు నిత్యం వందలాదిగా, వేలాదిగా తరలివస్తుంటారు. ప్రతి ఏటా శుద్ధ పౌర్ణమి ఏకాదశి పురస్కరించుకొని తొమ్మిది రోజులపాటు బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తుంటారు. హోలీ పర్వదినాన్ని పురస్కరించుకొని అంగరంగ వైభవంగా జాతర వేడుకలు జరుగుతాయి. మార్చి 9 నుంచి 16 వరకు కొడవటంచ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరగనున్నాయి. కాగా ఆలయ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఇప్పటికే సుమారు 16 కోట్ల రూపాయలను మంజూరు చేయించారు. పనులు ప్రారంభమై వేగంగా నడుస్తున్నాయి. ఆలయ ప్రాకార నిర్మాణం, గుడి పునర్నిర్మాణం కోసం ముఖ్యమంత్రి నిధి నుండి ..12 కోట్ల 15 లక్షల రూపాయలను మంజూరు చేయించారు. ఈ పనులను ప్రారంభించేందుకు రాష్ట్ర టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును ఇక్కడికి తీసుకురావడంతో ఆయన మరో రెండు కోట్ల రూపాయలను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. గుడి పునర్నిర్మాణం, ప్రాకార నిర్మాణంతోపాటు ప్రత్యేక గదులు నిర్మిస్తున్నారు. ఎమ్మెల్యే స్థాయి ముఖ్య అతిథులు ఉండేందుకు ప్రత్యేకంగా ఒక గెస్ట్ హౌస్ నిర్మాణానికి స్థల సేకరణ చేస్తున్నారు. షాపింగ్ మాల్స్ కోసం గదుల నిర్మాణం ఇప్పటికే ప్రారంభమైంది. ఆలయం చుట్టూ సీసీ నిర్మిస్తున్నారు. సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసేందుకు పనులు ప్రారంభించారు. జాతర సమీపిస్తుండడంతో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయి. జాతర వరకు కొన్ని పనులు మాత్రమే చేస్తామని మిగతా అభివృద్ధి పనులు జాతర అనంతరం మొదలు పెడతామని అధికారులు చెబుతున్నారు.

వేలకోట్లతో రోడ్ల నిర్మాణాలు కొడవటంచ లక్ష్మీ నరసింహస్వామి ఆలయానికి చేరుకునేందుకు చుట్టుపక్కల గ్రామాలను కలుపుకొని డబుల్ రోడ్ నిర్మాణాలకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు నిధులు మంజూరు చేయించారు. చల్లగరిగా నుండి కొడవటంచకు కోటి 70 లక్షల రూపాయలతో డబుల్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఇప్పటికే ఆ పనులు పూర్తి కావస్తున్నాయి. బుద్ధారం నుండి బాగిర్తి పేట ఎక్స్ రోడ్డు మీదుగా కొడవటంచ వరకు డబుల్ రోడ్డు నిర్మాణం కోసం 54 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయించారు. ఈ రోడ్డు నిర్మాణ పనులు కూడా ప్రారంభమ య్యాయి. కొడవటంచ గ్రామంలో రోడ్డు వెడల్పు చేసి సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేసేందుకు నిధులు మంజూరు చేయించారు. జాతర అనంతరం ఈ పనులను ప్రారంభించనున్నట్లు అధికారులు తెలిపారు. కాగా కోడవటంచ లక్ష్మీనరసింహస్వామి ఆలయం మరో యాదాద్రిల అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కృషి చేస్తున్నారు. ఆలయ అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయి చైర్మన్ ముల్కనూరు బిక్షపతి కొడవటంచ లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయి. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రత్యేక దృష్టి సారించి నిధులను మంజూరు చేపిస్తున్నారు. ఇప్పటికే సుమారు 20 కోట్ల రూపాయలను ఆలయ అభివృద్ధి కోసం మంజూరు చేయించారు. గుడి పునర్నిర్మాణ పనులు జాతర అనంతరం ప్రారంభిస్తాం. షాపింగ్ కాంప్లెక్స్ కోసం గదుల నిర్మాణం ప్రారంభమైంది. గుడి చుట్టూ 50 లక్షల రూపాయలతో సీసీ నిర్మాణం చేపట్టాం. మార్చి 9 నుండి 16 వరకు జరిగే బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను చేస్తున్నాం. జాతర అనంతరం పూర్తిస్థాయి పనులను చేపట్టి వచ్చే జాతర వరకు కొడవటంచ ఆలయ రూపురేఖలు మారేలా అభివృద్ధి చేస్తాం.

## దివ్యాంగుల యుడిఐడి కార్డుల జారీకి

**ఆన్ లైన్లో దరఖాస్తు చేసుకోవాలి..**

**సెర్ఫ్ సీఈవో దివ్య**

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*

దివ్యాంగులకు యుడిఐడి కార్డులు జారీకి ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవడంపై అవగాహన కల్పించాలని సెర్ఫ్ సీఈఓ దివ్య తెలిపారు. శనివారం వీడియో యుడిఐడి, సోలార్ విద్యుత్తు ఏర్పాటుకు మహిళా సంఘాలు డిపిఆర్ అందచేయు అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, డిఆర్డీఓ, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకులు, సంక్షేమ శాఖల అధికారులతో సెర్ఫ్ సిఈఓ దివ్య దేవరాజన్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దివ్యాంగ లబ్ధిదారులకి యూనిక్ డిజబులిటి ఐడి (యూడిఐడి ) కార్డు కొరకు యూడిఐడి పోర్టల్ లో ఆన్ లైన్ లో గాని, మీ సేవ ద్వారా కానీ ధరఖాస్తు చేసుకోవచ్చునని ఆమె తెలిపారు. గతంలో జారీ చేసిన సదరం సర్టిపికేట్లకు యూడిఐడి కార్డులు మంజూరు చేయటం జరిగిందని మార్చి 2025 నుండి సదరం సర్టిపికెట్లు జారీ కొరకు యూడిఐడి పోర్టల్ లో లబ్ధిదారులు దరఖాస్తు చేయుటకు అవగాహన కల్పించాలని సూచించారు. మీ సేవా కేంద్రాల ఆపరేటర్లకి, అధికారులకి శిక్షణ ఇప్పించాలని సూచించారు. దివ్యాన్గులు మార్చి మాసం నుండి యూడిఐడి పోర్టల్ ద్వారా ఖచ్చితమైన చిరునామాతో సదరం సర్టిపికేట్ కొరకు ధరఖాస్తు చేసుకుంటే చీఫ్ మెడికల్ అధికారి లాగిన్ లోకి వెళ్తుందని తెలిపారు. నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం లబ్ధిదారులు ఇచ్చిన సెల్ ఫోన్ కు మెసేజ్ వస్తుందని తెలిపారు. షెడ్యూల్ ఇచ్చిన ప్రకారం లబ్ధిదారులు మెడికల్ క్యాంప్ కు హాజరైతే వైకల్యం శాతాన్ని ప్రత్యేక వైద్యులు పరిశీలించి వికలాంగ శాతాన్ని నిర్ణయిస్తారని తెలిపారు. తదుపరి సర్టిఫికేట్ మంజూరు చేస్తారని, సర్టిపికెట్స్ ఎలాంటి ట్యాంపరింగ్ జరగకుండా వెబ్ సైట్ లో అప్ లోడ్ చేసి సంతకం చేసిన దృవీకరణ ప్రతులను హాస్పిటల్, డిఆర్డీఓ కార్యాలటీలయాల్లో భద్రపరచాలని తెలిపారు. దరఖాస్తు లో నింపిన చిరునామాకి యూడిఐడి కార్డు స్పీడ్ పోస్ట్ ద్వారా పంపటం జరుగుతుందని అన్నారు. సర్టిపికెట్ ను యూడి ఐడి పోర్టల్ నందు డౌన్లోడ్ చేసుకోవచ్చుని తెలిపారు. ప్రభుత్వ హాస్పిటల్ లో సర్టిపఫికేట్స్ జారీ చేయుటకు అవసరమైన సామాగ్రి, టెక్నీషియన్స్, వైద్యులు లబ్దిదారుల పర్సంటేజ్ పరిశీలించుటకు ప్రత్యేక గది, యూడిఐడి సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. వీడియో కాన్ఫిరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ లబ్ధిదారులు యూడిఐడి పోర్టల్ ద్వారా స్లాట్ బుక్ చేసుకునేందుకు మీసేవా కేంద్రాల నిర్వాహకులకు, డిఆర్డీఏ, సంక్షేమ శాఖల సిబ్బందికి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయాలని తెలిపారు. అలాగే ప్రభుత్వ హాస్పిటల్ క్యాంప్ లో వికలాంగులకి సర్టిపికట్ జారీ చేయుటకు కావాల్సిన సామాగ్రి, టెక్నీషియన్స్, డాక్టర్స్ లను ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. లబ్ధిదారులు ఆన్లైన్ లో నమోదు చేసిన అడ్రస్ వివరాలు మెడికల్ క్యాంప్ లో మరోసారి పరిశీలించేలా చూస్తామని తెలిపారు. ఈ విడియో కాన్ఫిరెన్స్ లో అదనపు కలెక్టర్ల అశోక్ కుమార్, డిఆర్డిఓ నరేష్, ప్రధాన ఆసుపత్రి సూపరిం టెండెన్ట్ డా నవీన్, సంక్షేమ అధికారి మల్లీశ్వరి పాల్గొన్నారు.

## ఆర్ డి టి దాతృత్వం

**లక్ష్మీదేవి పేట పాఠశాలకు 13 డెస్క్ బెంచీల అందజేత**

*ములుగు, మార్చి 1, ప్రభాతవార్త :*



ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవి పేట మండల ప్రజా పరిషత్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు ఆర్డిటి సంస్థ వారు 13 డిస్క్ బెంచీలు శనివారం అందజేశారు. గతంలో పాఠశాలలో డిస్క్ బెంచ్ లేకపోవడంతో విద్యార్థులు కింద కూర్చుండడంతో ఇబ్బందులు పడుతుండేవారు. ఈ క్రమంలో గత 15 రోజుల క్రితం ఆర్డిటి మండల ఇన్చార్జి ని పాఠశాల విద్యార్థులకు డిస్టబెన్స్ అందజేయాల్సిందిగా విజ్ఞప్తి చేయగా ఆయన స్పందించి సంస్థ ద్వారా 13 డెస్క్ బెంచీలు పాఠశాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సూత్రాల రవి, ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ కమిటీ చైర్మన్ కార్పోతుల యాదగిరి, మాజీ సర్పంచ్ గట్టు కుమారస్వామి, సీనియర్ ఉపాధ్యాయులు పెండ్యాల సలేంద్రం, ఉపాధ్యాయులు సాంబయ్య, సోనాలిక స్త్రీ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మామునూరు విమానాశ్రయం దశాబ్దాల కల సాకారం

*ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 1 ప్రభాతవార్త :*



మామునూరు విమానాశ్రయాన్ని పునరుద్ధరించాలనే దశాబ్దాల కల సాకారం చేసినందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజావేదిక తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ప్రజా వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ తిరుణహరి శేషు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విమానాశ్రయ పునరుద్ధరణకు కావలసిన 253ఎకరాల భూసేకరణకి 205కోట్ల రూపాయలను విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి విమానాశ్రయ అభివృద్ధికి అనుమతులు ఉత్తర్వులు జారీ చేసిన కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ విమానాశ్రయ పునరుద్ధరణ వలన ఉత్తర తెలంగాణలో వరంగల్ ఒకకేంద్రంగా మారటమే కాకుండా ఈ ప్రాంతంలో టూరిజం ప్రాజెక్టులు ఐటి పరిశ్రమలు వ్యాపార సంస్థల ఏర్పాటుకి అవకాశం ఏర్పడుతుంది అలాగే టెక్స్టైల్స్ పార్క్ అభివృద్ధికి దోహదపడుతుందనే అభిప్రాయాన్ని కూడా వ్యక్తంచేశారు. విమానాశ్రయ పునరుద్ధరణ కి చొరవ చూపిన స్థానిక ప్రజా ప్రతినిధులు మంత్రి కొండాసురేఖ ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్రెడ్డి, నాగరాజులకు విమానాశ్రయ పునరుద్ధరణ కోసం ఉద్యమాలు చేసిన ఉద్యమకారులు ప్రొఫెసర్ కూరపాటి వెంకట్ నారాయణ పుల్లూరి సుధాకర్ డాక్టర్ శేషు ఇతర ఉద్యమకారులకు కూడా ప్రజా వేదిక తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.

## జాతీయ సదస్సు గోడపత్రిక ఆవిష్కరణ

*ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 1 ప్రభాతవార్త :*

కాకతీయ విశ్వవిద్యాలయ ఎస్సీ, ఎస్టీసెల్ అధ్వర్యంలో రెండు రోజుల జాతీయ సదస్సు "75ఇయర్స్ ఆఫ్ ఇండియన్ కాన్సిస్ట్యూషన్ - మైల్స్టోన్స్ - ఇష్యూస్ అండ్ ఛాలెంజెస్" అనే అంశంపై ఈనెల 18, 19వ తేదిలలో నిర్వహిస్తునట్టు విశ్వవిద్యాలయ ఎస్సీ, ఎస్టీసెల్ డైరెక్టర్ డాక్టర్ టి.రాజమణి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. దీనికి సంబందించిన గోడపత్రిక ను వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రంతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు ఆచార్య బి. సురేష్ లాల్, డాక్టర్ చిర్రా రాజు, పుల్లూరి సుధాకర్, ఆచార్య గాదె సమ్మయ్య, ఆచార్య టి.మనోహర్, ఆచార్య ఆర్.మల్లికార్జునరెడ్డి, ఆచార్య ఎం.శ్రీనివాస్, ఆచార్య రామనాథ్ కిషన్ పాల్గొన్నట్లు, మరిన్ని వివరాలకు విశ్వవిద్యాలయ వెబ్సైట్లో చూడవచ్చునని ప్రకటనలో పేర్కొన్నారు.

## హాస్టల్ జాయింట్ డైరెక్టర్గా డాక్టర్ సాంబశివరావు

*ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 1 ప్రభాతవార్త :*

వివేకానంద రిసెర్స్ స్కాలర్ హాస్టల్ జాయింట్ డైరెక్టర్గా డాక్టర్ ఏ.సాంబశివరావు నియామకం కాకతీయ యూనివర్సిటీ పరిశోధక విద్యార్థుల నివాసవసతి గృహం వివేకానంద రీసెర్చ్ కాలర్స్ హాస్టల్ నూతన జాయింట్ డైరెక్టర్గా అర్థశాస్త్ర విభాగం సహాయ ఆచార్యులు డా.అంకశాల సాంబశివరావు ను కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ కె.ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు యూనివర్సిటీ రిజిస్టర్ ప్రొ.వల్లూరి రామచంద్రం నియమించారు. ఈసందర్భంగా పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు డాక్టర్ ఏ.సాంబశివరావును అభినందించారు.

# నకిలీ మొక్కజొన్న...నట్టేట ముంచింది

లక్షలాది రూపాయలు పెట్టుబడిపెట్టాం,,
అప్పులపాలయ్యం ఆదుకునే వాళ్ల అడ్రస్సులేరు,
దిగుబడి,ఎకరానికి 5టన్నులనె, ఒకటికూడరాలె,
నిండాముంచె వీదినపడ్డాం కలెక్టర్ సారూ కనికరించరూ.
ఆరు గ్రామాల్లో ఇదే మొక్కజొన్న .



**తాడ్వాయి ప్రభాతవార్త (01 మార్చి)** నకిలి మొక్కజొన్న నట్టేటముంచిందని రైతులు లబో, దిబో అంటున్నారు. ఇప్పుడేమి చేయలే గింజలు లేని కంకులను చూస్తె గుండెలు తరుక్కు పోతు న్నాయి. బాండు మొక్కజొన్న అని నమ్మించాడు. నమ్మినతాము నిండామునిగాము అన్నారు. విత్తనాలు ఇవ్వగానె నమ్మకం లెకపోతె మీకందరికి ప్రామీసరి బాండ్ పేపరు రాసిస్తాను అని మళ్లీ రాకుండా ఉడాయించాడు. బాగాదిగుబడి టన్నులకు టన్నులు వస్తుంది. ఓక్కోక్కరైతు తలుసుకోవాలని, కూలీలకూ డబ్బులు విత్తనాలు వేసినదగ్గరి నుంచి కలువుకూల్లు, విత్తనం నాటింది, నీళ్లపెట్టింది, ఇవన్ని తాము ఇస్తామని చెప్పాడు ఇవన్నీమాయ మాటలు చెప్పడంతో నమ్మినాము నమ్మిన నర్సాపురం రైతులు ముగ్గురు 30 ఎకరాలు మొక్కజొన్నసాగు చేసెను. కంకులువచ్చాయి. గింజలులేవు ఆశ్చర్య పోయమన్నారు. పద్దెనిముది మందిరైతులు నిండా మునిగామన్నారు. ఎన్నొ ఆశలుపెట్టుకున్నాము. మా ఆశలపై నకిలిమొక్కజొన్నకాటు వేసింద న్నారం.

జొన్నదిగుబడి రాకపోతె నేనుగ్యారంటి ఈస్తానుమీరు అ భధైర్యపడకండి నిశ్చంతగా ఉండమని అభయం ఇచ్చాడు. ఖర్చెక్కువ,,, పలితం శూన్యం!! బాండ్ సింజన్ మొక్కజోన్న సాగుచేస్తె బాగుదిగుబడి వస్తదంటె ఆశపడ్డాం. ఖర్చు ఎక్కవ అయింది. అయిదు ఎరువుల బస్తాలు ఓక్కోక్కటి రూ,5,75 లు వంతున 5 బస్తాలు, రసాయన మందులు రూ,7,50 లు వంతున నాలుగు బాటిల్స్ చేనుకు అయింది. పైపులైను నీట సరఫరా కోసం బెండల్ రు,15 వేలు,కరెంట్ సరఫరా కోసం ట్రాన్స్ పార్మర్ అదోక 15 వేలు ఖర్చుయింది. ఓక్కోక్కరైతుకు ఈవిధంగా డబ్బులు పెట్టుబడి అయిందన్నారు. కంకులు అయ్యాక చేస్తె గింజలు లేవు ఫలితం ఏమి లేదన్నారు. రైతులందరు. నట్టేట మునిగామని ఆరోపించారు. ఇప్పుడు మా కుటుంబాల పరిస్తితి ఏందని, గుండెలు బాదు కుంటున్నారు. లక్షలాది రూపా యలు దిగుబడి వస్తదని చెప్పడంతో అప్పుచేసి పెట్టుబడి పెట్టామన్నారు. కాటాపురంలోని బెస్తగుంపు, దామెరవాయి కి చెందిన రైతులు ఏమిచేయలో తెలియడం లెదన్నారు. రోడ్ పక్కన సాగయిన సింజన్ నకిలి మొక్కజొన్న బాగోతం ఈవిదంగా ఉంటె పర్లాంగు దూరంలో సాగుచేసిన మరొక మొక్కజొన్న అది ఇంకాఘోరంగా ఉందన్నారు. దీనికి కంకి తీసింది, ఇంకొకజొన్నకు కంకికూడ పెరగలేదు. ఇంకా దారణంగా ఉంది. ఆత్మహత్యలు శరణ్యంగా మారిందంటున్నారు. రైతులపేర ఇన్సూరెన్స్ లక్షల్లో!! రైతులపై ఇన్సూరెన్స్ డబ్బులు కూడ కాజేసినట్లు రైతులు ఆరో పిస్తున్నారు. ఎకరానికి పదిలక్షలు వంతున రైతుకు ఏభైలక్షలు ఇన్సూరెన్స్ మొప్పైమంది కోట్లలో ఉంటుందని అన్నారు. ఏజెంట్ పత్తాలేదని అతను దొరికితె మేము ఏంచేద్దామో అదె చేద్దామని ఆవేధన వ్యక్తం చేశారు. ఇంతదారుణం ఎక్కడైన ఉంటుందా ? అని అగ్రాహం వ్యక్తం చేస్తున్నారు. బహుళ జాతికంపెనిలు గ్రామాసలకు వచ్చి అమా యకులగు రైతులకు మాయమాటలు చెప్పి నమ్మించి నట్టేట ముంచారన్నారు. ద్వజమెత్తు తున్నారు. ఈగ్రామాలె కాకుండా ఇంకా చుట్టుపక్కల ఎంతమంది ఉన్నారో అన్నారు.

## హైదరాబాద్ రోబోటిక్ ఎగ్జిబిషన్లో మోడల్ స్కూల్ చల్వాయి విద్యార్థులు

గోవిందరావుపేట ప్రభాతవార్త.

చల్వాయి మోడల్ స్కూల్ తొమ్మిదవ తరగతి చెందిన విద్యార్థులు సింగరేణి ఎలాంటి బొగ్గు గనులలో అగ్ని ప్రమాదాలు జరగకుండా అలారం సిస్టం కనుక్కొని ఎగ్జిబిట్ నో శనివారం శిల్పారామంలో ఏర్పాటు చేసిన నాలుగవ రోబోటిక్ ప్రదర్శనలో ప్రదర్శించారు. ములుగు విద్యాశాఖ మరియు సోహన్ రోబోటిక్ అకాడమీ వాళ్లు ములుగు జిల్లాలోని ఎంపిక చేసిన కొన్ని పాఠశాలలో విద్యార్థులకు రోబోటిక్స్ పై శిక్షణ ఇచ్చారు. ఆన్లైన్ ద్వారా శిక్షణ కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో మార్చి ఒకటో తారీకు శిల్పారామంలో హైదరాబాద్ లో ఏర్పాటు చేసిన ఫోర్త్ ఆనువల్ రోబోటిక్ ఎగ్జిబిషన్లో మోడల్ స్కూల్ చల్వాయి నుంచి 9వ తరగతికి చెందిన బి తరుణ్ కుమార్, ఏ భాను ప్రకాష్,విద్యార్థులు పాల్గొని తాము పాఠశాలలో రోబోటిక్స్ కిట్టు ను ఉపయోగించి సొంత ఆలోచనతో సింగరేణి ఇలాంటి బొగ్గు గనుల్లో అగ్ని ప్రమాదాలు జరగకుండా ఎక్కువ ఉష్ణోగ్రతలు వచ్చిన వెంటనే అందులో ఫ్యాన్లు ఆన్ అయ్యేవిధంగా మరియు ప్రమాదాన్ని గమనించి సింగరేణి కార్మికులు బయటికి వచ్చేందుకు ఒక అలారం సిస్టం



కనుక్కొని ఆ ఎగ్జిబిట్ ను ఈరోజు శిల్పారామం లో ఏర్పాటు చేసిన నాలుగవ వార్షిక రోబోటిక్ ప్రదర్శనలో ప్రదర్శించారు ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ చల్వాయి లోని రోబోటిక్స్ ఇన్చార్జి శ్రీ హారిక గారు విద్యార్థులతో పాటు పాల్గొన్నారు విద్యార్థులు రోబోటిక్స్ లో మంచి ప్రతిభ కనబరచడాన్ని ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయులు అందరూ అభినందనలు వ్యక్తం చేశారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయలు

కాపాడిన తాడ్వాయి ఆటో యునియన్ డ్రైవర్లు,
తాడ్వాయి ఆరోగ్య కేంద్రంలో చికిత్స.

**తాడ్వాయి ప్రభాతవార్త ( మార్చి01)**



రోడ్డుప్రమాదంలో గోత్తికోయ యువకుడు గాయపడిన సంఘటన చోటుచేసుకుంది. మండలంలోని కాటాపురం వైపునుంచి ఆటో బయలుదేరి వెల్లుతుంది. తాడ్వాయి నుంచి భైకుపై యువకులు వస్తున్నారు. కాటాపురం ఊరిశివారు దాటిన తర్వాత పాడిగేదెల గుంపు ఎదురైంది. భైకును అదుపు చేయలేని ఆయువకుడిని గేదెల తగిలాయి. భైకువేగంగా ఉండటం మూలంగా నుజ్జు నుజ్జైయింది. యువకుడి తలకు, మోకాల్లకు గాయలు అయికిందపడ్డాడు. రోడ్డువెంబటి వెల్లుతున్న తాడ్వాయి సమ్మక్క సారలమ్మ ఆటో యునియన్ డ్రైవర్లు , మరికొందరు గాయపడిన ఆ యువకుడిని ఆటోలో తాడ్వాయి ఆరోగ్యకేంద్రానికి తరలించారు. వైద్యాదికారి చిరంజివి, స్టాఫ్ మల్లిక, ఎ ఎన్ ఎం చికిత్స చేశారు. భైకులు,వాహనాలు నడపడంలో వేగాన్ని తగ్గించినట్లయితె ప్రమాదాలు నివారణ సాద్యమవుతుంది.

## రామప్ప గుడిని సందర్శించిన కేరళ బృందం



**వెంకటాపూర్, మార్చి 1, ప్రభాతవార్త :** నెహ్రూ యువ కేంద్ర వరంగల్, యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా జాతీయ సమైక్యతను పెంపొందించడం కోసం , భిన్నత్వంలో ఏకత్వం సాధించడమే లక్ష్యంగా ఇంటర్ స్టేట్ యూత్ ఎక్స్చేంజ్ ప్రోగ్రాం లు నిర్వహించడం జరుగుతుంది. దీనిలో భాగంగా కేరళ రాష్ట్రం నుండి 27 మంది యువతి, యువకులు వరంగల్ కు రావడం జరిగింది. ఇరవై ఏడవ తారీకు నుండి మార్చి మూడో తారీకు వరకు ఐదు రోజులపాటు జరగుతున్న ఇంటర్ స్టేట్ యూత్ ఎక్స్చేంజ్ ప్రోగ్రాం లో భాగంగా ప్రపంచ వారసత్వ సంపదలో చోటు దక్కించుకున్న చారిత్రక రామప్ప దేవాలయాన్ని నెహ్రూ యువ కేంద్ర సూపరెండెంట్ బానోతు దేవి లాల్ పర్యవేక్షణలో ఈ రోజు సందర్శించి , కాకతీయులు నిర్మించిన శిల్పకళా వైభవాన్ని చూసి తరించిపోయారు. అనంతరం లక్నవరం సరస్సు, వేలాడే బ్రిడ్జి, ప్రకృతి అందాలను చూసి ఆస్వాదించారు. ఈ కార్య క్రమంలో ఖమ్మం జిల్లా నెహ్రూ యువ కేంద్ర ఇన్చార్జి భాను, ఆర్గనైజర్లు వెల్దండ సురేష్, గాలి బిక్షపతి లు మరియు కేరళ బృందం పాల్గొన్నారు.




## మంత్రి సీతక్క చొరవతో ఏటూరునాగారం పోలీస్ స్టేషన్ ముందు రోడ్డుకు మోక్షం

*ఏటూరునాగారం రూరల్, మార్చి 01, ప్రభాతవార్త :*



25 ఏళ్ల తర్వాత తెరుచుకున్న రోడ్డును మండల అధ్యక్షుడు చిటమట రఘు అధ్యక్షతన పరిశీలించిన ఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. సంతోషాన్ని వ్యక్తం చేస్తున్న ప్రజలు వాహన దారులు సీతక్కకి, మరియు పోలీస్ డిపార్ట్మెంట్ శాఖ వారికి మండల ప్రజలు కృతజ్ఞతలు ధన్యవాదములు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న, ట్రాన్స్పోర్ట్ డైరెక్టర్ వసంత శ్రీనివాస్, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండీ అయూబ్ ఖాన్, జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ ఖలీల్ ఖాన్, జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్, పిఎస్ఎస్ వై చైర్మన్ చెన్నూరు బాలరాజు, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి ఎండీ గౌస్ పాషా, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వావిలాల నర్సింగరావు, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ డొంగిరి మధుబాబు, టౌన్ అధ్యక్షుడు సులేమాన్, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సరికొప్పుల శ్రీనివాస్, కందుకూరి రతన్, పడిదాల హన్మంత్, మాదరి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## ఇల్లు కాలిపోయిన కుటుంబానికి పరామర్శించిన మాజీ జడ్పీ చైర్మన్

గోవిందరావుపేట ప్రభాతవార్త



గోవిందరావుపేట మండలంలోని చంద్రు తండా గ్రామంలో ఇటీవల ఇల్లు కాలిపోయిన కుటుంబానికి చేయూత అందజేసిన బీఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి. చంద్రుతండా గ్రామానికి చెందిన బానోత్ ఈక్కమ్మ ఇల్లు ఇటీవలే కాలిపోగా ఆ విషయం తెలుసుకున్న బడే నాగజ్యోతి బాధిత కుటుంబాన్ని మండల పార్టీ అధ్యక్షులు లాకావత్ నర్సింహా నాయక్ ఆధ్వర్యంలో శనివారం రోజున పరామర్శించి నిత్యవసర సరుకులు, 25 కేజీల బియ్యం, వంట సామాగ్రి మరియు దుప్పట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా నాయకులు జగదీష్, జాగృతి ములుగు జిల్లా మహిళా అధ్యక్షురాలు స్వరూప, విజయ, జిల్లా సీనియర్ నాయకులు పి మధుసూదన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రాంచందర్, చందులాల్, సీనియర్ నాయకులు, గందేర్ల సాంబయ్య, హనుమ, ఈక అంజిబాబు, బాలాజీనాగర్ గ్రామ కమిటీ అధ్యక్షులు గాంధీ, గ్రామ ప్రధాన కార్యదర్శి స్వామి, పార్టీ నాయకులు దేవ, లక్ష్మి నారాయణ, తదితరులు పాలుగోన్నారు.

## వరంగల్ మామునూరు ఎయిర్పోర్ట్ కు కేంద్రం గ్రీన్ సిగ్నల్

### ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం ..

.ప్రభాత వార్త ఎల్కతుర్తి

మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ చిత్ర



పటానికి పాలాభిషేకం చేసినట్లు వారన్నారు ఈ సంధర్భంగా శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ దేశ ప్రధాని మన తెలంగాణ ప్రాంతంలోని వరంగల్ నగరానికి విమానాశ్రయం ప్రకటించడం చాలా సంతోషంగా ఉందని ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రాంత ప్రజల కళ నెర వేర్నిదని ఈ సంధర్భంగా అన్నారు వరంగల్ ప్రాంత ప్రజలే కాకుండా వరంగల్ చుట్టూ ఉన్న అన్ని జిల్లాల ప్రజలు దేశ ప్రధానికి రుణపడి ఉంటారని, ఈ యొక్క విమానాశ్రయం ప్రకటన కోసం కృషి చేసిన భారతీయ జనతా పార్టీ కేంద్ర మంత్రివర్యులు శ్రీ కిషన్ రెడ్డి బండి సంజయ్ కుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపినట్లు శ్రీకాంత్ యాదవ్ వారన్నారు ఈ కార్యక్రమములో బిజెపి పార్టీ నాయకులు కంచర్ల శంకరయ్య. ముష్కె వెంకటేశ్ యాదవ్. చీదురాల వెంకటేష్. పెరుగు మధు. వంగ రమేష్. కోడం రమేష్. విద్యాసాగర్. సుకినే సుధాక ర్ సింగనబోయిన రాజు. అంబీరు శ్రీనివాస్. మాజి సర్పంచి కొమ్మిడి నిరంజన్ రెడ్డి కోమ్మిడి లచ్చిరెడ్డి .పాడ్రాలా రాజయ్య. ఎడ్ల రగోతం రెడ్డి.అల్లి కుమార్. ఎర్రగోళ్ల రాజు. చిర్లవంచ అనిల్. ఉడుత సూర్యనారాయణ. సల్వాల కిరణ్.దాసరి తేజ. మంతుర్తి తిరుపతి యాదవ్. నాయకులు పాల్గొన్నారు

## భిన్నత్వంలో ఏకత్వం సాధించడమే లక్ష్యం

### నెహ్రూ యువ కేంద్రం వరంగల్ సూపరిడెంట్ బానోతు దేవిలాల్

### రామప్పను సందర్శించిన కేరళ బృందం

ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):

దేశవ్యాప్తంగా జాతీయ సమైక్యతను పెంపొందించడం కోసం భిన్నత్వంలో ఏకత్వం సాధించడమే లక్షయంగా ఇంటర్‌స్టేట్ యూత్ ఎక్స్చేంజ్ ప్రోగ్రాం లు నిర్వహించడం జరుగుతుందని నెహ్రూ యువ కేంద్ర వరంగల్ సూపరిడెంట్ బానోతు దేవిలాల్ అన్నారు. మండలంలోని




ప్రపంచ ప్రసిద్ధి గాంచిన వారసత్వ సంపద పొందిన రామప్ప దేవాల యాన్ని శనివారం కేరళ రాష్ట్రం నుండి 27 మంది యువతి, యువకులు సందర్శించారు. టూరిజం గైడ్ గోరంట్ల విజయ్ కుమార్ ద్వారా ఆలయ చరిత్ర, కట్టడం, శిల్పకళా నైపుణ్యం గురించి తెలుసుకున్నారు. కాకతీయులు నిర్మించిన శిల్పకళా వైభవాన్ని చూసి వారు తరించిపోయారు. ఈ సందర్భంగా నెహ్రూ యువ కేంద్ర వరంగల్ సూపరిడెంట్ బానోతు దేవిలాల్ మాట్లాడుతూ.. భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఇంటర్‌స్టేట్ యూత్ ఎక్స్చేంజ్ ప్రోగ్రాంలో భాగంగా కేరళ బృందం నెహ్రూ యువ కేంద్రం వరంగల్ కు రావడం జరిగి ందని, 27వ తేదీ నుండి మార్చి 3 వరకు ఐదు రోజులపాటు జరగుతున్న ఇంటర్‌స్టేట్ యూత్ ఎక్స్చేంజ్ ప్రోగ్రాంలో భాగంగా రామప్ప సందర్శి ంచామని అన్నారు. అనంతరం రామప్ప చెరువు అందాలు, లక్నవరం సరస్సు, వేలాడే బ్రిడ్జి, ప్రకృతి అందాలను చూసి ఆస్వాదించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా నెహ్రూ యువ కేంద్ర ఇంచార్జీ భాను, ఆర్గనైజర్ సురేష్, బిక్షపతి మరియు కేరళ బృందం పాల్గొన్నారు.

## చట్టానికి లోబడి బాధితులకు న్యాయం చేయండి

### వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త

న్యాయం కోసం పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు న్యాయం చేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝ పోలీస్ అధికారులకు సూచించారు. నెలవారి సమీక్షాలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారులతో పోలీస్ కమిషనర్ శనివారం కమిషనరేట్ కార్యాలయములో నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. డిసిపి లు ఏ. ఎస్పీ ,ఎసిపిలు,ఇన్స్ స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గొన్న ఈ



సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్ ,డివిజినల్, జోన్లవారిగా పెండింగ్ కేసులకు సంబంధించి నేరస్థుల అరెస్టు, దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ, చార్జ్‌షీట్‌కు సంబంధించి ప్రస్తుత కేసుల స్థితిగతులపై పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నమ్మోదెన గ్రేవ్ కేసులు, మహిళలపై నేరాలు, అస్తి నేరాలు, పోక్సో కేసులు, మిస్సింగ్, గంజాయి, రోడ్డు ప్రమాదాల కేసులకు సంబంధించి సమాచారంతో పాటు, కేసుల పరిష్కారం కోసంఏవిధమైన చర్యలు తీసుకోవడం జరిగిందని మొద్కలెన అంశాలపై పోలీస్ కమిషనర్ పోలీస్ స్టేషన్ వారిగా పోలీస్ అధికారులతో సమీక్షా జరిపారు. ఈ సమావేశంలో నేరాల నియంత్రణ కోసం అధికారులు తీసుకొవాల్సి న ముందస్తూ చర్యలపై పోలీస్ కమిషనర్ అధికారులతో చర్చించడంతో పాటు, అధికారులతో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పెండింగ్ లో వున్న చైన్ స్నాచింగ్ కేసులను త్వరగా పరిష్కరించి నేరస్థులను పట్టుకోవాలని బెయిల్ పై బయటకి కోర్టు వాయిదాలకు రాని నేరస్తులను కనిపెట్టి కోర్టు హాజర్ పర్చాల్ని, నిందితుల అరెస్ట్ విషయంలో నిర్లక్ష్యం వద్దని, నేరాల నియంత్రణకై రాత్రుల్లో ముమ్మరంగా పెట్రోలింగ్ చేపట్టాలని, అధికారులు భూతగాదాల్లో తలదూర్చవద్దని, రేపటి నుండి రంజాన్ మాసం ప్రారంభం అవుతున్న వేళ అధికారులు విజుబుల్ పోలిసింగ్ లో రోడ్లపై నిరంతరం గస్తీ నిర్వహించాలని. త్వరలో పదవ తరగతి, ఇంటర్ పరీక్షలు నిర్వహించబడుతాయి కావున విద్యార్థులు సరైన సమయానికి పరీక్ష కేంద్రాలకు వెళ్ళేవిధంగా ఎలాంటి ట్రాఫిక్ సమస్యలు రాకుండా అధికారులు ట్రాఫిక్ నియంత్రణ చేయాలని, ఇదే సమయం మైనర్ డ్రైవింగ్, స్పీడ్ డ్రైవింగ్ పై సంబంధిత అధికారులు దృష్టి పెట్టాలని సీపీ అధికారులను అదేశించారు. ఈ సమావేశంలో డిసిపిలు,షేక్ సలీమా,రవీందర్, రాజమహేంద్ర నాయక్,ఏ. ఎస్పీ చేతన్, మనన్ భట్ తో పాటు ఎసిపిలు, ఇన్స్ స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గొన్నారు.

## పైడాకుల అశోక్ కు ఎమ్మెల్సీ టికెట్ కేటాయించాలి

### మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బండి శ్రీనివాస్

ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):

బీసీ కోటాలో కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ కు ఎమ్మెల్సీ టికెట్ ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ వెంకటాపూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బండి శ్రీనివాస్ పార్టీ నాయకత్వాన్ని శనివారం ఒక ప్రకటన లో కోరారు. అశోక్ బీసీల కోసం ఎంతో కష్టపడే వ్యక్తి అని, అశోక్ సామాజిక కార్యకర్త నుంచి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులుగా ఎదిగాడని, అశోక్ ములుగు నియోజకవర్గంలో కులమతాలకు అతీతంగా అందరితో కలిసిపోయే వ్యక్తి అని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేనప్పుడు ములుగు జిల్లాలో అశోక్ కార్యకర్తలకు అండగా ఉన్నాడని, ములుగు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించే నాయకురాలు



రాష్ట్ర మంత్రి సీతక్క అడుగుజాడల్లో నడుస్తూ కరోనా కష్టకాలంలో ప్రజల కోసం నిరంతరం శ్రమించాడని అన్నారు. ప్రజల ఆరోగ్య పరిస్థితులు ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వారికీ అండగా ఉండటం తోపాటు వారికి నిత్యవసర వస్తువులు అందిస్తు కంటికి రెప్పల కాపుడుకున్న గొప్ప వ్యక్తి అశోక్ అని పేర్కొన్నారు. బీసీ కోటాలో అశోక్ కు ఎమ్మెల్సీ టికెట్ ఇవ్వాలని అధిష్టానాన్ని ఆయన కోరారు.




## హైడ్ర క్రెన్ తాకి తండ్రి కొడుకు మృతి...

ప్రభాత వార్త ఎల్కతుర్తి

మండలములోని కోతులనడుమ గ్రామానికి చెందిన తంగెడ రాజేశ్వర్ రావు తండ్రి కిషన్ రావు వారి కుమారుడైన తంగెడ వికాస్ రావు (వికలాంగుడు) తండ్రి రాజేశ్వర్ రావు అను వారు తన స్వంత సైకిల్ పై ఉదయం 11 గం ల మధ్యలో కోతుల నడుమ గ్రామము నుండి వల్భపూర్ లోని చుట్టాల దగ్గరకు వెళ్ళుచున్న సమయములో ప్రమాదం



జరిగినట్లు మృతుని పెద్ద కుమారుడు తంగెడ సాగర్ రావు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు వారు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా హైడ్రాక్ క్రేన్ డ్రైవర్ ఉత్తరప్రదేశ్ కు చెందిన దిల్సాద్ అహ్మద్ తండ్రి ముంతాజ్ అహ్మద్డీ టీ ఎస్ 12 ఇ హెచ్ ఓ 160 గల నెంబర్ హై డ్ర క్రేన్ హుజురాబాద్ నుండి హనుమకొండ వైపుకు వెళుతున్న క్రమంలో సైకిల్ పై వెళుతున్న క్రమములో తండ్రి కొడుకులకు వెనుక భాగం తాకివ్వడంతో కింద పడగా కాళ్లకు తలకు తీవ్ర గాయాలు కాగా అక్కడికక్కడే మృతి చెంది నట్లు తన ఫిర్యాదులో తెలిపారు నా తండ్రి తమ్ముడు మృతి కి కారకులైన క్రేన్ డ్రైవర్ ఓనర్లపై చట్టరీత్య చర్య తీసుకొని నాకు న్యాయం చేయాలని తన ఫిర్యాదులో పేర్కొన్నాడు మృతుని పెద్ద కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం స్థానిక ఎస్సై ప్రవీణ్ కుమార్ పంచనామ చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వారన్నారు...

## విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ

ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):

మండల కేంద్రానికి చెందిన గొట్టెముక్కుల సదానందం తన 78వ పుట్టినరోజు సందర్భంగా మండల కేంద్రంలోని జోహార్ హై స్కూల్లో తన



పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నోట్ బుక్స్, జామెంట్రీ బాక్సులు, స్లేట్స్ పంపిణీ చేసిన అనంతరం మాట్లాడుతూ.. విద్యార్థుల యెక్క ఉజ్వల భవిష్యత్తును ఎలా రూపుదిద్దుకోవాలో వివరించారు. అనంతరం పాఠశాల ప్రధానో పాధ్యాయులు రేష్మ శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలో తన సతీమణి, కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు లలిత, శ్వేత, అపర్ణ, దివ్య, సరిత, సుధాకర్, మధుకర్, మహేందర్, విద్యార్థుల తల్లిదండ్రులు రామకృష్ణ, తిరుపతి, సోనీ, స్రవంతి, కిరణ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటిన పోలీస్

భీమదేవరపల్లి మార్చి 1 ప్రభాతవార్త:

ముల్కనూర్ లో మహిళకు ముల్కనూర్ పోలీస్ మానవత్వంతో సహాయం చేశారు. శనివారం రోజున ముల్కనూర్ మహిళా పాలకేంద్రం సమీపంలో రోడ్డుపై సొమ్మసిల్లి పడిపోవడంతో ముల్కనూర్ ఎస్సై సాయిబాబా ఆదేశాల మేరకు పెట్రోలింగ్ కానిస్టేబుల్ వెంకన్న రోడ్డుపై పడిపోయిన మహిళను 108 కు సమాచారం అందించి వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. మహబూబ్ నగర్ జిల్లాగోపాల్ పేట మండలం కొంకాల పల్లె గ్రామానికి చెందిన మైలారం అలివేల (55) ఆధార్ కార్డు సహాయంతో వివరాలను ముల్కనూర్ ఎస్సై సాయిబాబా తెలిపారు



# ఇంటర్ పరీక్షలు సజావుగా నిర్వహించాలి

## - నిరంతరం అప్రమత్తంగా ఉండాలి

## - 5నుంచి 25వరకు పరీక్షల నిర్వహణ

## -జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌భాషా షేక్

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

జిల్లాలో ఇంటర్ పరీక్షలను సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అధికారులను ఆదేశించారు.శనివారం జిల్లాలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి ఇంటర్ పరీక్షల నిర్వహణపై అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్, డీసీపీ రాజమహేంద్ర నాయక్ లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ చీఫ్ సూపరింటెండెంట్ లు, డిపార్ట్మెంటల్ అధికారులతో గూగుల్ మీట్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ నెల 5 నుంచి 25 వరకు ఉదయం 9 గంటల నుంచి 12గంటల వరకు జరగనున్న ఇంటర్ పరీక్షల నిర్వహణకు జిల్లాలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఇంటర్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల కోసం 17 పరీక్ష కేంద్రాలను సిద్ధం చేశామని తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో 4251మంది, రెండో సంవత్సరంలో 4694మందితో మొత్తం 8945 మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరు కానున్నట్లు వివరించారు.పరీక్ష కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లో అంతరాయం కలగకుండా జాగ్రత్త వహించాలన్నారు.ప్రతి పరీక్ష కేంద్రం వద్ద 144సెక్షన్ విధించాలని, పరీక్షా కేంద్రం వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తుతో పాటు పరీక్ష కేంద్రాలకు సమీపంలో గల జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని, సీసీ కెమెరాల పనితీరును సరిచూసుకోవాలన్నారు. పరీక్షలు రాసే విద్యార్థులను పూర్తిగా తనిఖీ చేసిన తర్వాతే కేంద్రంలోకి అనుమతించాలని సూచించారు. మాల్ ప్రాక్టీస్‌కు ఎక్కడా కూడా అవకాశం లేకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు.అదే విధంగా పరీక్ష కేంద్రాల్లో తాగునీరు, మూత్రశాలలు, ఫర్నిచర్, బెంచీలు, ఫ్యాన్ లు, తదితర మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని సూచించారు.ప్రశ్న పత్రాలు, జవాబు పత్రాలను ఎంతో జాగ్రత్తగా భద్రపరుచుకొని తరలించాలన్నారు. పరీక్షా కేంద్రంలోకి ఎవరికీ కూడా ఎట్టి పరిస్థితుల్లోనూ మొబైల్ ఫోన్‌ల అనుమతి లేదని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ నిరంతరం అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.ప్రతి పరీక్ష కేంద్రం వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ఔషధాలు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షా కేంద్రాల్లో పారిశుద్ధ్య నిర్వహణను సరైన విధంగా నిర్వహించాలని, ఫాగింగ్ చేయించాలన్నారు. తహసీల్దార్లు పరీక్ష కేంద్రాలను సందర్శించి, పర్యవేక్షించాలని సూచించారు.ఈ గూగుల్ మీట్ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి జితేందర్ రెడ్డి, ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# దివ్యాంగులకు యూడీఐడీ నంబర్‌ను కేటాయించాలి

## - సెర్ఫ్ సీఈఓ దివ్య దేవరాజన్

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

ప్రతి దివ్యాంగులకు యూడిఐడి నంబర్‌ను కేటాయించాలని సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్ అన్నారు.శనివారం హైదరాబాదు నుంచి సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్ సదరం సర్టిఫికెట్ల నుంచి యూనిక్ డిసేబులిటీ ఐడి జారీ, సౌర విద్యుత్ ప్లాంట్లపై అన్ని జిల్లాల కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ నేపథ్యంలో జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌తో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ఈ దృశ్య మాధ్యమ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సెర్ప్ సీఈఓ మాట్లాడుతూ దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్ బదులు యూనిక్ డిసేబులిటీ ఐడి జారీ చేయాల్సి ఉంటుందని, సదరం సర్టిఫికెట్ నుంచి ఈ కార్డు జారీకి బదిలీ చేసేందుకు ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను పాటించాలన్నారు.దివ్యాంగులకు వైద్యులచే ధృవీకరించిన వైకల్య శాతంతో కూడిన సదరం సర్టిఫికెట్ ను యూడిఐడి పోర్టల్‌లో నమోదు చేయాలని, దివ్యాంగులకు సంబంధించి ఇతర వివరాలు సంపూర్ణంగా నమోదు చేయాలన్నారు. దివ్యాంగులకు యూడిఐడి కార్డు స్పీడ్ పోస్ట్ ద్వారా నేరుగా ఇంటి చిరునామాకు అందుతుందని సీఈఓ తెలిపారు.అంధులకు విజన్, కుష్టు వ్యాధి గ్రస్థులు, వినికిడి సమస్య గలవారు, అంగవైకల్యం గలవారు, మానసిక వైకల్యంగల వారికి వైకల్యశాతాన్ని పరిశీలించి యూడిఐడి కార్డులు జారీచేయాల్సి ఉంటుందన్నారు. నూతనంగా యూడిఐడి కార్డుల కోసం మీ సేవా కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని, సదరం సర్టిఫికెట్ ఉన్నవారికి జిల్లా గ్రామీణాభివృద్ధిశాఖ అధికారి ద్వారా యూడిఐడి కేటాయించడం జరుగుతుందని తెలిపారు.ఫిబ్రవరి 28, 2025వరకు జారీ చేసిన సదరం సర్టిఫికెట్లతో పెన్షన్, ఇతర సదుపాయాలను తెలంగాణ రాష్ట్రంలో దివ్యాంగులు పొందవచ్చని, ఇతర రాష్ట్రాల్లో ఏదైనా సౌకర్యం పొందాలంటే దివ్యాంగులకు యూడిఐడి కార్డు తప్పనిసరన్నారు. మార్చ్ ఒకటి నుంచి దివ్యాంగులకు యూడిఐడి జారీ చేయడం జరుగుతుందని, వీటి ద్వారానే పెన్షన్, ఇతర సౌకర్యాలు పొందాల్సి ఉంటుందని పేర్కొన్నారు. జిల్లాలో ఉన్న మీసేవాకేంద్రాల నిర్వాహకులకు, పంచాయతీ కార్యదర్శులకు, విఓఏలకు, సీసీలకు, ఎంపీడీవోలకు, ఏడిఎంలకు యూడిఐడి దరఖాస్తుల నమోదుపై శిక్షణ అందించాలన్నారు. ఆసుపత్రిలో యూడిఐడీ నిర్ధారణ కోసం అవసరమైన వైద్యులు, పరికరాలు ఉండేలా చూడాలని, క్యాంపు నిర్వహణలో దివ్యాంగులకు కుర్చీలు, తాగునీరు, తదితర మౌలిక వసతులను కల్పించాలన్నారు. జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్‌తో సమన్వయం చేస్తూ ప్రస్తుతం అందుబాటులో ఉన్న వసతులను పరిశీలించి, నూతనంగా కావాల్సిన సదుపాయాలపై ప్రతిపాదనలు అందజేయాలని సీఈఓ కలెక్టర్లకు సూచించారు. నూతనంగా యూడిఐడి కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఆసుపత్రిలో స్లాట్‌బుకింగ్ చేసి సమాచారం అందించాలని, నిర్ధారణ పరీక్షలు నిర్వహించిన తర్వాత యూడిఐడి కార్డు కేటాయించాలన్నారు.ప్రధానమంత్రి కుసుం పథకం కింద సౌరవిద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు జిల్లాల్లో స్థలాలను గుర్తించడం జరిగిందని, అక్కడ విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేసే విధంగా డీపీఆర్ లను తయారు చేయాలని సూచించారు.ఈ వీడియో సమావేశంలో డిఆర్డిఓ వసంత, డిడబ్ల్యూఓ ఫ్లోరెన్స్, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ గోపాల్ రావు, తదితరులు పాల్గొన్నారు.



# బీరప్ప కామరాతి కళ్యాణోత్సవానికి 30వేల విరాళం

*బచ్చన్నపేట, మార్చి1 ప్రభాతవార్త :*

తమ్మడపల్లి గ్రామంలో బీరప్ప కళ్యాణ మహోత్సవానికి సామాజిక సేవకర్త, కాంగ్రెస్ నాయకులు జంగిటి విద్యనాథ్ విరాళం అందించారు. మండలంలోని తమ్మడపల్లి గ్రామంలో త్వరలో జరగబోయే శ్రీ బీరప్ప కామరాతి కళ్యాణ మహోత్సవానికి తనవంతు సహాయంగా రూ.30వేలు తమ్మడపల్లి గొల్ల కురుమ సంఘానికి విరాళంగా అందించారు. ఈ సందర్భంగా వారు బీరప్ప ఆశీస్సులు విద్యనాథ్‌కు ఎల్లప్పుడూ ఉంటాయని, బీరప్ప కళ్యాణానికి రావలసిందిగా ఆయనను కోరారు. కార్యక్రమాల్లో తాజా మాజీ సర్పంచ్ మేకల కవిత రాజు, కోడవటూర్ మాజీ డైరెక్టర్ స్థానిక రాజు,పెద్ద కురుమ మేకల మల్లేశం, గొరిగె బాలరాజు, మేకల మహేష్ పాల్గొన్నారు.



# జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పల,తరిగొప్పుల, లింగాలఘణపురం

# విద్యార్థులు ఉన్నతంగా రాణించాలనే విజయోస్తూ కార్యక్రమానికి శ్రీకారం

## - పది ఫలితాల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

## - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

*జనగామ టౌన్, మార్చి1 ప్రభాతవార్త :*

పదవ తరగతి విద్యార్థుల ఉత్తమ ఫలితాల కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారని, పదిఫలితాల్లో వారు ఉన్నతంగా రాణించాలనే లక్ష్యంతో విజయోస్తు అనే వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా ఎక్కడా కూడా ఎన్నడూలేని విధంగా జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే దిశగాపదిలో ఉత్తమ ఫలితాలు సాధించేలా పంచ సూత్రాలతో విజయోస్తు లేఖను తానే స్వయంగా లిఖించి, విద్యార్థులకు అందజేశారు.శనివారం జిల్లా కేంద్రంలోని ధర్మకంచలో గల జెడ్పీహెచ్ఎస్ పాఠశాలను సందర్శించి, పదవ తరగతి



చదువుతున్న విద్యార్థులతో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా ముఖాముఖి అయ్యారు.ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడారు. మంచిగా తింటున్నారా? ఎన్ని గంటలు నిద్రపోతున్నారు? ఎలా చదువుతున్నారు? వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు.అలాగే విద్యార్థులు రాసిన గ్రాండ్ టెస్ట్ ల మార్కుల గురించి ఆరా తీశారు. పది వార్షిక పరీక్షలకు మరో 20రోజుల సమయం మాత్రమే ఉందని, చాలాజాగ్రత్తగా ఈ సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి క్షణం ఎంతో కీలకమని, సమయానికి విలువనివ్వాలని, ప్రత్యేక తరగతుల్లో వెనుకంజలో ఉన్న సబ్జెక్టులపై ప్రత్యేక దృష్టి సారించాలని, గణితాన్ని ఎక్కువగా సాధన చేయాలని, విజయోస్తు అభ్యాస దీపికను పూర్తిచేయాలని, ప్రతి సబ్జెక్టుపై పట్టు సాధించాలని, వందశాతం ఉత్తీర్ణత సాధించే విధంగా కృషి చేయాలని, నిరంతరం ఇష్టంతో కష్టపడి బాగా చదవాలని, సమయానూగుణంగా ఆహారాన్ని తీసుకుంటూ ఆరోగ్యంగా ఉండాలని, ఎటువంటి ప్రతికూల ఆలోచనలు లేకుండా హాయిగా నిద్రించాలని విద్యార్థులకు సూచించారు.అనంతరం పది పరీక్షల సన్నద్ధతకు విద్యార్థుల భవిష్యత్తు తొలి గెలుపుపై విజయం చేకూరేలా కలెక్టర్ స్వయంగా పంచ సూత్రాల లేఖను లిఖించారు. అందులో ప్రణాళికాబద్ధంగా చదవాలని, ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, గత ప్రశ్న పత్రాలను సాధన చేయాలని, మానసిక ఒత్తిడిని అధిగమించాలని, మంచి ప్రతిభా నైపుణ్యాలను అలవర్చుకోవాలి అంటూ విజయోస్తు లేఖను విద్యార్థులకు అందించారు. లక్ష్యంలేని ప్రయాణం చుక్కాని లేని నావ లాంటిదని, సరైన లక్ష్యాన్ని ఎంచుకొని ఆ లక్ష్యసాధనకు ఎంతగానో శ్రమించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఈఓ రమేష్, జీసీడీఓ గౌసియాబేగం, ఏఎంఓ శ్రీనివాస్, పాఠశాల ప్రిన్సిపాల్ టి. శ్రీనివాసులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దుర్గామాత బోనాలు

*నర్మెట, మార్చి1 ప్రభాతవార్త :*

నర్మెట మండలకేంద్రంలో గత పది సంవత్సరాల క్రితం నిర్మాణం చేపట్టిన దుర్గామాత బోనాలను గత నాలుగు సంవత్సరాల క్రితం బోనాలు సమర్పించుకున్నారు. ఆరు సంవత్సరం నుండి దుర్గామాతకు బోనాలు సమర్పించలేదు. కాగా, శనివారం రోజున నైవేద్యం సమర్పించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈసందర్భంగా బంధుమిత్రులు గ్రామానికి చేరుకోవడంతో గ్రామంలోపండగ వాతావరణం నెలకొంది. పాడిపంటలు సమృద్ధిగా పండాలని పిల్లాపాపలను చల్లంగా చూడాలని ఆ దుర్గామాతను వేడుకున్నారు.




# నాణ్యమైన విద్యతోనే ఉత్తమ ఫలితాలు

**-నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

చెన్నారావుపేట, మార్చి 1, ప్రభాతవార్త




విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం ద్వారానే ఉత్తమ ఫలితాలు వస్తాయని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మండలంలోని తిమ్మరాయినిపహాడ్ గ్రామంలో సెయింట్ థెరిస్సా ఇంగ్లీషుమీడియా పాఠశాల 17వ వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో ఆకట్టుకున్నాయి. ఇందులో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే దొంతి మాట్లాడుతూ ఉపాధ్యాయుల పనితీరును బట్టే పాఠశాలలకు తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. విద్యారంగాన్ని బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. పాఠశాలల్లో మౌళిక వసతులు కల్పించేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు. విద్యార్థులను బావితరాలకు ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలన్నారు. కాగా తిమ్మరాయినిపహాడ్ పాఠశాలకు ఎంతో ప్రత్యేకత ఉందన్నారు. అలాగే రానున్న రోజుల్లో పాఠశాలను అభివృద్ధి చేస్తూ విద్యార్థుల సంక్షేమానికి పాటుపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో సెయింట్ విద్యాసంస్థల ప్రిన్సిపల్ సూపర్‌వైజర్ మార్గరేట్ మేరి, మార్కెట్ కమిటి చైర్మన్ పాలాయి శ్రీనివాస్, స్థానిక సునిత రాయప్ప చర్చిఫాదర్ తుమ్మ యాగారెడ్డి, ఏటుకూరి మైకెల్, మొగిళి వెంకటరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జీ.ఆరోగ్యశౌరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోడి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన బిజెపి శ్రేణులు

నర్సంపేట, మార్చి 1, ప్రభాతవార్త



వరంగల్ మామునూరు ఎయిర్‌పోర్టుకు 450 కోట్ల రూపాయలు మంజూరుకు నరేంద్రమోడి పాలాభిషేకం చేయడంతో నర్సంపేట బిజెపి శ్రేణులు నరేంద్రమోడి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అత్యంత ప్రాచీన నగరం, రెండో రాజదానిగా పిలువబడుతున్న వరంగల్‌కు రైల్వే పరిశ్రమతో పాటు ఎయిర్పోర్ట్ ఇవ్వడంతో ఉన్నతశ్రేణి నగరంగా వరంగల్ మారనుందని, కేంద్ర ప్రభుత్వం వరంగల్ ప్రజల కోసం చిత్తశుద్దితో పనిచేస్తుందని ఇప్పటికే స్మార్ట్‌సిటీ, హృదయ్‌పథకం, అమృత్‌స్కింతో నగరాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన ఘనత దేశ ప్రధాని నరేంద్రమోడిదన్నారు. రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డెపల్లి నరసింహరాములు, నర్సంపేట రూరల్ అధ్యక్షులు తనుగుల అంబేద్కర్, జిల్లా కౌన్సిల్ మెంబర్ గంగిడి మహేందర్‌రెడ్డి, దుంకదువ్వ రంజిత్, యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, కార్యదర్శి శ్రీనివాస్, ఎర్ర రాజు, నర్సంపేట పట్టణ బిజెపి ఉపాధ్యక్షులు మల్యాల సాంబమూర్తి, కందికొండ శ్రీనివాస్, ఠాకూర్ విజయ్‌సింగ్, సోషల్‌మీడియా ఇంచార్జి సామల ప్రవీణ్‌కుమార్, బూత్ అధ్యక్షులు కాసుల నాగేంద్రబాబు, తప్పెట సతీష్, తౌటమ్ నిశాంత్, బూరుగు సాయిరాజ్, బిజెపి నాయకులు ముత్యం శ్రీనివాస్, శివ, కొందికొండ ప్రభాకర్, ఠాకూర్ ప్రతిక్షసిర్, రూరల్ మండల నాయకులు గందం రాజు, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ

నర్సంపేట, మార్చి 1, ప్రభాతవార్త

గీజాంజలి డిజీ స్కూల్ నర్సంపేటలో శనివారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొత్తపల్లి ప్రవీణ్‌కుమార్ తెలిపారు. విద్యార్థులు, ఉపాధ్యాయ వృత్తిని చేపట్టి వివిధ సబ్జెక్టులలో బోధించడం జరిగింది, విద్యార్థులు ఎంతో చురుకుగా తమ పాత్రను ఎంతో ఉత్సాహంతో నిర్వహించడం ఆనందించదగిన విషయమని అనంతరం వివిధ వృత్తులను పోషించారన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గీతాంజలి డిజీ స్కూల్ చైర్మన్ వేములపల్లి సుబ్బారావు, డా.జయుడులు పాల్గొని విద్యార్థులను అభినందించి బహుమతులును ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## మాజీ కౌన్సిలర్ కుటుంబాన్ని పరామర్శించిన పెద్ది సుదర్శన్‌రెడ్డి

నర్సంపేట, మార్చి 1, ప్రభాతవార్త



బిఆర్ఎస్ పార్టీ నర్సంపేట మున్సిపల్ 23వ వార్డు మాజీ కౌన్సిలర్ బాణాల ఇందిరా భర్త బిఆర్ఎస్ పార్టీ నాయకులు బాణాల రాంబాబు గుండెపోటుతో మరణించగా వారి ప్రార్థివ దేహానికి నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి దంపతులు నివాళ్లర్పించి మృతుడి కుటుంబ సభ్యులకు వారి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసి పరామర్శించారు. ఈ పరామర్శలో పట్టణ పార్టీ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి, క్లస్టర్ బాద్యులు, మాజీ కౌన్సిలర్, పట్టణ ఉపాధ్యక్షులు, పట్టణ పార్టీ ప్రచార కార్యదర్శి వార్డు అధ్యక్షులు, పట్టణ పార్టీ ముఖ్య నాయకులు, వివిధ అనుబంధ సంఘాల బాధ్యులు పాల్గొన్నారు.

## పన్నులు చెల్లించండి అభివృద్ధికి పాటుపడండి

నర్సంపేట, మార్చి 1, ప్రభాతవార్త



పట్టణ ప్రజలు సకాలంలో ఇంటి పన్ను, నల్లా పన్ను, ట్రెడ్ లైసెన్స్ పన్నులు చెల్లించి అభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ జోనా అన్నారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో 2024-25వ సంవత్సరానికి గాను పలు పన్నుల వసూలు, ఇతర అంశాలపై సిబ్బందితో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి పన్నుల్లో మొండి బకాయిలు ఉన్న వారు సకాలంలో చెల్లించాలని ఎల్ఆర్ఎస్‌లో 2020లో రూ.వెయ్యి చెల్లించి రషీదు పొందిన వారు సరైన పత్రాలు సమర్పించాలన్నారు. ఈ సమావేశంలో మేనేజర్ సంపత్, జేఏవో రజిని, ఏఈ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీస్త్రీల నమోదు వంద శాతం చేయాలి

దుగ్గొండి, మార్చి 1, ప్రభాతవార్త



గర్భిణీ స్త్రీల నమోదు వంద శాతం చేయాలని ప్రాథమిక వైద్యాధికారి కిరణ్ రాజ్ అన్నారు. మండల కేంద్రంలో శనివారం ఉపకేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 37 సంవత్సరాలు పైబడిన వారికి బీపీ షుగర్ పరీక్షలు పూర్తి స్థాయిలో చేయాలన్నారు. చిన్నపిల్లలు తప్పిపోకుండా వ్యాక్సిన్ వేయించే విధంగా సిబ్బంది చేయాలన్నారు. గ్రామాల్లో గర్భిణీ స్త్రీలను సందర్శన చేసి సూచనలు సలహాలు ఇవ్వాలన్నారు. ఈ వేసవి కాలంలో ప్రజలకు సూచనలు సలహాలు ఇవ్వాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు అయితే మంచి వైద్యం అందేవిధంగా చేస్తామన్నారు. గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకుంటే జన్మనిచ్చే శిశువులు ఆరోగ్యవంతంగా జన్మనిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈవో సాంబయ్య, ఏఎన్ఎం కత్తి సరస్వతి, ఆశా కార్యకర్త సరళ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు జీవన నైపుణ్యాలు పెంపొందించుకోవాలి

నర్సంపేట, మార్చి 1, ప్రభాతవార్త



విద్యార్థులు జీవన నైపుణ్యాలు పెంపొందించుకోవాలని చిన్ననాటి నుండే మానవీయ విలువలను అలవర్చుకోవాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సదానందం అన్నారు. శనివారం గురిజాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు ఎంఎ సాదత్ అధ్యక్షతన నిర్వహించి స్పూర్తి కార్యక్రమంలో వారు మాట్లాడుతూ విద్యార్థి దశలోనే ఉపాధ్యాయులు బోధించిన మంచి విషయాలను మదిలో పదిలంగా దాచుకొని నిత్య జీవితంలో అచారించాలని, సహనము, సానుభూతి పెద్దలను గౌరవించడం తోటి వారితో మర్యాదగా వ్యవహరించడం అత్యంత ఆవశ్యకమని ఉద్బోధించారు. జయాపజయాలను సమానంగా స్వీకరించాలని కష్టాలకు కృంగిపోకూడదని విజయకాలకు పొంగిపోకూడదని సవివరించగా వివరించారు. సమస్యల పరిష్కారం సమయస్పూర్తితో చేసుకొని సమయాన్ని సద్వినియోగం చేసుకొని పట్టుదలతో చదువుకుంటే గొప్ప స్థానానికి చేరుకోవచ్చని అన్నారు. మఖ్యంగా పదవ తరగతి విదాయర్థులు ఈ రోజు సిలబస్ను ఆరోజ చదువుకొని ప్రతి రోజుల నిర్వహిస్తున్న స్పెషల్ క్లాసులను సద్వినియోగం చేసుకొని ప్రణాళిక బద్దంగా చదువుకుంటే ఈ 20 రోజుల సమయం చాలని ఆద్భుతాలను సృష్టించవచ్చని మీరు అనుకున్నటువంటి పది జీపీఏ సాధించవ్చని అందరు కూడా వంద శాతం రిజల్ట్స్‌ను సాధించాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయులు ఎంఎస్ ఆదర్శ, ఎండి రాయబోస్, ఎం.నాగమణి, వీ.రవికుమార్, బీ.రవీందర్, బి.రమేష్, ఎం.సంతోష్, డి.రమేష్, పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రీ స్కూల్ హాజరుశాతాన్ని పెంచాలి

నల్లబెల్లి, మార్చి 1, ప్రభాతవార్త



ప్రీ స్కూల్ హాజరు శాతాన్ని పెంచేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా ఐసిడిఎస్ అధికారిని రాజమణి అన్నారు. నల్లబెల్లి మండలంలోని రుద్రగూడెం సెక్టార్ సమీక్షా సమావేశానికి మన జిల్లా ఐసిడిఎస్ అధికారిణి రాజమణి నల్లబెల్లి మండలం అన్నింటా ముందు ఉండేలా చూసుకోవాలని ముఖ్యంగా ప్రీ స్కూల్ పిల్లల హాజరు శాతం పెంచుకోవాలని ప్రతీ బిడ్డ ఆరోగ్యంగా ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. ప్రాజెక్టు అధికారిణి మధురిమ, ఐదు సంవత్సరాలలోపు పిల్లల ఎదుగుదల చూసి పోషణ లోపం గల పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. బాల మేళాలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

# మీసేవాలలో అదనంగా రుసుము తీసుకుంటే చర్యలు తప్పవు

## భూపాలపల్లి తహసీల్దార్ శ్రీనివాసులు, ఈడిఎం శ్రీకాంత్

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

మీ సేవా కేంద్రాల ద్వారా అందించు సేవలకు నిర్దేశించిన రుసుము కంటే అదనంగా తీసుకుంటే చర్యలు తీసుకుంటామని భూపాలపల్లి తహసీల్దార్ శ్రీనివాసులు, ఈడీఎం శ్రీకాంత్ తెలిపారు. శనివారం భూపాలపల్లి మండల కేంద్రంలోని మీ సేవా కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సేవల అందుబాటు, ప్రజలకు అందిస్తున్న సౌకర్యాలు



తదితర అంశాలను పరిశీలించారు. ప్రజలు ఏవైనా సమస్యలు ఎదుర్కొంటున్నట్లయితే సంబంధిత అధికారులను సంప్రదించాలని, ప్రజలకు మరింత మెరుగైన సేవలందిం చాలని నిర్వాహకులకు సూచించారు. ప్రజలకు అంతరాయం లేకుండా సేవలు అందించాలని తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలందించడమే మీ సేవా కేంద్రాల కర్తవ్యం తెలిపారు. మీ సేవా కేంద్రాల ద్వారా అందించు సేవలకు సంబంధించి ధరల పట్టిక ఏర్పాటు చేయాలని మీ సేవా కేంద్రం నిర్వహకులను ఆదేశించారు.

జయశంకర్ వార్త

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన బహుజన సమాజ్ పార్టీ నాయకులు

చిట్యాల, మార్చి 1 ప్రభాతవార్త :



మండలంలోని గిదెముత్తరం గ్రామానికి చెందిన బహుజన సమాజ్ పార్టీ టేకుమట్ల మండల అధ్యక్షులు సంగి రవివర్మ తాత మోరె చంద్రయ్య ఇటీవల అనారోగ్యం తో మృతి చెందాడు. విషయం తెలుసుకొన్న బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర ఈసీ సభ్యుడు సంగి రవి , బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు పొన్నం బిక్షపతి , సిపిఐ (ఎం ఎల్) జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేశ్ , సారయ్య లు కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు . మృతుడు చంద్రయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మృతుడి కుటుంబ సబ్యులు మోరె రాజేందర్, ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

## ఎస్సీ వర్గీకరణను వెంటనే చేపట్టాలి

చిట్యాల, మార్చి 1 ప్రభాతవార్త ;

ఎస్సీ వర్గీకరణ ను వెంటనే చేపట్టి అమలు పరచాలని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా నాయకుడు నేరెళ్ల ఓదెలు మాదిగ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ లో ఎస్సీ వర్గీకరణ కోసం అమరులైన అమరవీరులకు మండల అధ్యక్షుడు దొడ్డే శంకర్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఓదెలు హాజరై మాట్లాడారు . తమ నేత మందకృష్ణ మాదిగ ఎస్సీల వర్గీకరణ కోసం 30 ఏళ్లు అలుపెరుగని పోరాటం చేశారని గుర్తు చేశారు. అతని పోరాట ఫలితంగా ఆగస్టు 1 సుప్రీంకోర్టు మాదిగలకు అనుకూలంగా ఇచ్చిన తీర్పు ఫలితమని గుర్తు చేశారు. ఈ పోరాటంలో అసువులు బాసిన అమరులను ప్రతి ఏడాది మార్చి 1న అమరవీరుల దినంగా జరుపుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు జేరిపోతుల ఓదేలు మాదిగ, కటుకూరి మొగిలి మాదిగ, ఏ బి ఎస్ ఎఫ్ జిల్లా నాయకుడు గోల్కొండ సురేష్ మాదిగ, పర్లపల్లి కుమార్ మాదిగ, మామిడి లింగయ్య మాదిగ,ఎర్రవెల్లి రాజు మాదిగ తదితరులు పాల్గొన్నారు.




## అంగన్వాడీ కేంద్రంలో బాలామృతం, కోడిగుడ్ల పంపిణీ

రేగొండ, మార్చి 1 ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని ఒకటవ అంగన్వాడి కేంద్రంలో మూడు నుండి ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు బాలామృతం, కోడిగుడ్లను పంపిణీ చేశారు. అంగన్వాడీ టీచర్ సుజాత ఆధ్వర్యంలో శనివారం వీహెచ్ ఎన్ డి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్ ఆర్ జె డి ఝాన్సీ హాజరై పిల్లలకు బాలామృతం, గుడ్లను పంపించేశారు. అనంతరం పిల్లల ఎత్తులు, బరువులను చూశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సంధ్య, పంచాయతీ కార్యదర్శి తుల్జారాణి, ఏఎన్ఎం యాదలక్ష్మి, వివో అధ్యక్షురాలు సుమలత, ఆశా వర్కర్ స్వప్న, అంగన్వాడి ఆయా ఇందిరా, గర్భిణీలు, పిల్లలు, తల్లులు పాల్గొన్నారు.

## ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి సీఎం ప్రత్యేక చొరవ

### కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే జీఎస్సార్

భూపాలపల్లి, మార్చి01, ప్రభాతవార్త



వరంగల్ మామునూరు ఎయిర్ పోర్ట్ నిర్మాణం కొరకు సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని, ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈమేరకు ఈరోజు శనివారం భూపాలపల్లి లోని ఎమ్మెల్యే గారి క్యాంప్ కార్యాలయం నుండి ఎమ్మెల్యే ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి పలుమార్లు లేఖలు అందజేసి విజ్ఞప్తి చేయడం జరిగిందని ఎమ్మెల్యే అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజల ఎన్నో ఏళ్ల కల నెరవేరనుందని ఎమ్మెల్యే అన్నారు. వరంగల్ మామునూరు ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం పట్ల ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేశారు. మామునూరు ఎయిర్ పోర్ట్ నిర్మాణం కొరకు సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వ శాఖకు లేఖలు అందజేసి విజ్ఞప్తి చేసిన విషయాన్ని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తు చేశారు.

## చికిత్స పొందుతూ యువరైతు మృతి

రేగొండ, మార్చి 1 ప్రభాతవార్త :



గత 15 రోజుల క్రితం అప్పుల బాధ భరించలేక ఆత్మహత్య చేసుకున్న యువ రైతు చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన శనివారం ఉదయం మండలంలోని రాయపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. మృతుని కుటుంబ సభ్యుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన యువరైతు ల్యాదల్ల శ్రావణ్ (21) తనకున్న భూమితో పాటు మరో రెండు ఎకరాలు కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తున్నాడు. ఈ క్రమంలో పంటలు సరిగా పండక, పండిన పంటకు గిట్టుబాటు ధర రాక అప్పుల పాలయ్యాడు. పంట సాగు కోసం తెచ్చిన అప్పులు ఎలా తీర్చాలని బాధతో 15 రోజుల క్రితం పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు గమనించి హనుమకొండ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందినట్లు మృతుని కుటుంబ సభ్యులు తెలిపారు.

## ప్రజల వద్దకే తపాలా సేవలు

రేగొండ, మార్చి 1 ప్రభాతవార్త :



ప్రజల వద్దకు పోస్ట్ ఆఫీస్ సేవల కార్యక్రమంలో భాగంగా పరకాల ఏఎస్పీ అనంత్ రామ్ నాయక్ శనివారం గోరి కొత్తపల్లి మండలం రాజక్కపల్లి, చెన్నాపూర్, చిన్నకోడే పాక గ్రామాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆసరా పెన్షన్, ఉపాధి హామీ నగదు ను లబ్ధిదారులకు అందించారు. నిస్సాహాయక పెన్షన్ దారులు కొండేటి సూరమ్మ కు ఇంటి వద్దకే వెళ్లి ఫించన్ అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోస్ట్ ఆఫీస్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పోస్ట్ ఆఫీస్ ఇన్స్యూరెన్స్ సేవలలో భాగంగా కేవలం రూ .755/ లకే రూ.15లక్షల ప్రమాద భీమా సౌకర్యాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలని అని అన్నారు. తపాలా శాఖ మినీ తిగిలీ సేవలను ప్రజలు సద్వియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తపాలా సిబ్బంది సంతోష్,కృష్ణ, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

చిట్యాల, మార్చి 1 ప్రభాతవార్త :



మండల కేంద్ర శివారు వెంకట్రావుపల్లి (సీ) గ్రామానికి చెందిన బోయిని సదానందం ఇటీవల మృతి చెందాడు. మృతుడి కుటుంబాన్నీ అతని సహచరులు పరామర్శించి, ఓదార్చారు. అనంతరం రూ 17, 300 నగదును అందించారు. కార్యక్రమంలో గంగాధరి రాజు, కటుకూరి నరేందర్, కొంక అశోక్, మేడిపల్లి శ్రీనివాస్, జెట్టి కుమారస్వామి, పాండ్రాల వీరస్వామి, చిలుముల రాజేందర్, పిట్టల రాజేందర్, బోళ్ళ రాజేందర్, గుండా సురేష్, ల్యాండ్ శివాజీ, పోతుగంటి సంతోష్, బోయిని సతీష్, బోళ్ల రవికుమార్, నందకుమార్ పాల్గొన్నారు.

## మాదిగ అమరవీరులకు ఘన నివాళులు

టేకుమట్ల మార్చి 01 ప్రభాతవార్త:

టేకుమట్ల మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు రేణుకుంట్ల శంకర్ మాదిగ, ఎమ్మెస్ ఎఫ్ మండల అధ్యక్షులు మచ్చ శ్రీకాంత్ మాదిగ ఆధ్వర్యంలో మాదిగ అమరవీరులకు ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రామ్ రామ్ చందర్ మాదిగ హాజరై మాట్లాడుతూ. మూడు దశాబ్దాల పోరాటంలో అసలు వాసిన ఎస్సీ వర్గీకరణ కోసం తమ ప్రాణాలను త్యాగం చేసిన వారి ఆశయలను రానున్న తరాలలో కొనసాగించాలని వారు అన్నారు. ప్రతి సంవత్సరం మార్చి ఒకటవ తేదీన మాదిగ అమరవీరుల దినోత్సవాన్ని ప్రతి ఒక్క మాదిగ జాతి బిడ్డలు ఘనంగా జరుపుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రేణిగుంట్ల సంపత్ మాదిగ, అక్కల రాజయ్య మాదిగ, ఎమ్మెస్ ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అంబాల సారయ్యమాదిగ, ఎమ్మార్పీఎస్ మండల గౌరవ అధ్యక్షులు మచ్చసారయ్య మాదిగ ,ఎంఎస్ఎఫ్ టేకుమట్ల మండల ఉపాధ్యక్షులు మచ్చ పైడి మాదిగ ,టేకుమట్ల టౌన్ అధ్యక్షులు మచ్చసరోత్తం మాదిగ ,ఎమ్మార్పీఎస్ మండల సీనియర్ నాయకులు అంబాల మధునయ్య మాదిగ ,కోట్ల సారయ్య మాదిగ,రాజ మాదిగ , రేణిగుంట్ల బాబు మాదిగ , మచ్చదేవరాజు మాదిగ ,హరి శంకర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.



# పది పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

**-జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్‌రెడ్డి**

*మహబూబాబాద్ రూరల్,మార్చి1,ప్రభాతవార్త:*




ఈ నెల 21నుండి జరిగే పదొవ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రవీందర్‌రెడ్డి అన్నారు. శనివారం పరీక్షల నిర్వహణ చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్‌లకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ పరీక్షలకు జిల్లాలో మొత్తం 8194మంది విద్యార్థులు హాజరవుతున్నారని, 46పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని ప్రతి కేంద్రానికి డిపార్ట్‌మెంట్ ఆఫీసర్‌లను నియమించామన్నారు. పరీక్ష సమయంలో కేంద్రాల వద్ద 144సెక్షన్ అమల్లో ఉంటుందని, చుట్టుప్రక్కల జీరాక్స్ సెంటర్‌లను మూసివేయడం జరుగుతుందని అధికారులు పరీక్షల నిర్వహణలో అలసత్వం వహించరాదన్నారు. విధులు నిర్వహించే సిబ్బంది సెల్‌ఫోన్, ఎలక్ట్రానిక్ వస్తువులను లోపలికి తీసుకెళ్లకూడదని, పరీక్షలు ప్రారంభమైన తర్వాత విద్యార్థులను అనుమతించవద్దని, మాల్‌ప్రాక్టీస్‌లో దొరికితే తదుపరి పరీక్షకు అనుమతించవద్దన్నారు. విద్యార్థులకు 24పేజీల ఆన్సర్‌బుక్‌లెట్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజేశ్వర్, మందుల శ్రీరాములు, బుచ్చయ్య, బాలాజి, అప్పారావు, సంతోష్, సతీష్, ఉమామహేశ్వర్, సిహెచ్ శ్రీనివాస్, ఎంఈవోలు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

*మహబూబాబాద్ టౌన్,మార్చి1,ప్రభాతవార్త:*

మండలంలోని మాధవపురం ఉన్నత పాఠశాలలో శనివారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌జెడిగా ఉదయ్‌కిరణ్, డిఈవోగా ప్రియాంక, హెచ్.ఎంగా గౌతమి, ఇతర పదొవతరగతి విద్యార్థులు వివిద సబ్జెక్టులను తోటి విద్యార్థులకు బోదించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాద్యాయులు సంకా బద్రినారాయణ మాట్లాడుతూ ఉపాద్యాయ వృత్తి ఎంతో పవిత్రమైందని, ఇంజనీర్లను, డాక్టర్లను, లాయర్లను చేయగలిగే శక్తి ఉపాద్యాయ వృత్తికి మాత్రమే ఉందన్నారు. ఉపాద్యాయులు ఒకరోజు పాఠం చెప్పడానికి ఎంత సంసిద్ధత అవుతారో స్వయం పరిపాలన ద్వారా విద్యార్థులు తెలుసుకోవచ్చన్నారు. జడ్జిగా చంద్రశేఖర్ వ్యవహరించగా ఉపాద్యాయ బృందం స్నేహలత, నాగయ్య, రమాదేవి, పరమాత్మాచారి, బాబురెడ్డి, సుజాత, సౌభాగ్య, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




## వ్యాదుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

**-మరిపెడ వైద్యాధికారి డాక్టర్ రవి**

*మరిపెడ,మార్చి1,ప్రభాతవార్త:*



కాలానుగుణంగా వచ్చే వ్యాదుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మరిపెడ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి అన్నారు. శనివారం మరిపెడ పిహెచ్‌సి పరిధిలోని గాలివారిగూడెంలో జరుగుతున్న సార్వత్రిక వ్యాది నిరోదక కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యాక్సిన్ కారియర్, వాక్సిన్ కండీషన్ పరిశీలించి డ్యూ లిస్ట్ వెరిఫికేషన్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 0నుండి 16సంవత్సరాల లోపు పిల్లలకు, ప్రతి గర్భిణీ స్త్రీకి తప్పనిసరిగా వ్యాక్సిన్ కార్యక్రమాన్ని ప్రతి బుధవారం ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలలో, ప్రతి శనివారం ప్రణాళిక ప్రకారం వివిధ గ్రామాల్లో నిర్వహించడం జరుగుతుందన్నారు. మార్చి నెలలో ఎండలు విపరీతంగా ఉన్నందున ప్రజలు తెల్లని దుస్తులు ధరించి గొడుగులు వాడాలన్నారు. మజ్జిగ, కొబ్బరి నీళ్ల తరుచుగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం చంద్రకళ, విజయ, ఆశ ఆరోగ్య కార్యకర్త జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# బంచరాయితండాకు నిలిచిపోయిన బీటిరోడ్డు పనులు

**-ప్రభుత్వ నిధులు ఏకాకిగా వదిలేశారు..!**

**-తక్షణమే గుత్తేదారు పనులు చేపట్టాలి**

**-బానోత్ దేవేందర్‌నాయక్, మాలోతు సుధాకర్ నాయక్‌ల డిమాండ్**

*కురవి,మార్చి1,ప్రభాతవార్త:*



మండలంలోని బంచరాయితండాకు గతంలో గతంలో రూ.80లక్షలతో బీటిరోడ్డు మంజూరు కాగా గుత్తేదారు నిర్లక్ష్యంతో ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయాయి. దీంతో తండావాసులు రవాణాకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో సదరు గుత్తేదారుపై తండావాసులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే 2023-24 ఎస్‌డిఎఫ్ నిధుల నుండి 80లక్షలతో బీటి రోడ్డు పనులు మంజూరు కాగా అప్పటి మంత్రి ఆర్భాటంగా పనులను ప్రారంభించారు. నాడు తాత్కాలికంగా పనులు చేపట్టినా మద్యలోనే ఆపివేశారని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

**-గుత్తేదారు నిర్లక్ష్యంతోనే ఆగిపోయిన పనులు:బానోత్ దేవేందర్, మాలోతు సుధాకర్**

రోడ్డు నిర్మాణానికి కేటాయించిన నిధులతో పూర్తిస్థాయిలో పనులు జరుగాల్సిన చోట గుత్తేదారు ప్రాథమిక స్థాయిలో కొంత భూసంస్కరణ చేసి పనిని అర్ధాంతరంగా నిలిపివేశారని ఆరోపించారు. జేసిబితో రహదారిపై బాగాన్ని చదును చేయించినప్పటికీ నాణ్యమైన మట్టిని తెప్పించి స్థిరమైన రోడ్డు నిర్మాణం చేపట్టాలన్నారు. గ్రామస్థులు ఎన్నిసార్లు పిర్యాదు చేసినప్పటికి చిన్నచిన్న పనులు చేసి చేతులు దులువుకుంటున్నారన్నారు. ప్రభుత్వ నిధుల దుర్వినియోగానికి ఇది స్పష్టమైన నిదర్శనం అన్నారు. నిధులు కేటాయించినప్పటికి పనులు పూర్తికాకపోవడంతో పలు అనుమానా లకు తావిస్తుందన్నారు. అదేవిధంగా గత ఎన్నికలకు ముందు ఎమ్మెల్యే రామచంద్రు నాయక్ బంచరాయితండాలో ఎవరు మృతిచెందినా, అనారోగ్యం పాలైనా వచ్చి వారిని పరామర్శించారని, బోగ్‌బండారో కార్యక్రమానికి హాజరైయ్యారని ఇప్పుడు ఎమ్మెల్యే అయ్యాక తండాను మరిచిపోయారని, తండా ప్రజల ఓట్లు లెక్కింపులోకి రాలేదా అని నిలదీశారు. ఇప్పటికైనా తక్షణమే స్పందించి పనులను పూర్తిచేయాలని, అర్ధాంతరంగా పనులు ఆపివేసిన గుత్తేదారుపై చర్యలు తీసుకోవాలని, పనులు ఆలస్యం అయితే నేరుగా ఎమ్మెల్యే కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

## మహబూబాబాద్ వార్త

**మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల, బయ్యారం**

## ప్రశాంతంగా పరీక్షలను వ్రాయాలి

*మహబూబాబాద్ రూరల్,మార్చి1,ప్రభాతవార్త:*



ఇంటర్మీడియెట్ విద్యార్థులు ఎలాంటి ఒత్తిడిలకు లోనుకాకుండా ప్రశాంతంగా పరీక్షలను వ్రాయాలని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ పొక్కుల సదానందం అన్నారు. శనివారం కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ విద్యార్థులు పరీక్ష సమయానికంటే అరగంట ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. తెలికపాటి ఆహార పదార్థాలను, ద్రవాలను తీసుకోవాలని, తల్లిదండ్రులు తమ పిల్లలను వీలైనంత వరకు పరీక్షా కేంద్రాలకు పంపించే బాధ్యతను తీసుకోవాలన్నారు. అదేవిధంగా కళాశాలకు చెందిన 15మంది విద్యార్థులు మలబార్ గోల్డ్ ట్రస్ట్ వారి స్కాలర్‌షిప్ నుండి ఉపకార వేతనాలు పొందినందున వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అద్యాపక బృందం, అద్యాపకేతర బృందం పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జ్‌గా మీనాక్షి నటరాజన్

*మహబూబాబాద్ అగ్రికల్చర్,మార్చి1,ప్రభాతవార్త:*



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జ్‌గా మీనాక్షి నటరాజన్ బాధ్యతలు స్వీకరించగా టిపిసిసి ఎస్టిసెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్‌నాయక్ కృతజ్ఞతలు తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ మీనాక్షి నటరాజన్ ఆలోచన విధానమైన జై బాపు, జై భీమ్, జై జగత్ నినాదాలతను రాష్ట్రంలోని ప్రతి గిరిజన తండాలు, గూడెలలో క్షేత్రస్థాయిలో ప్రచారం సాగిస్తూ పార్టీ అభివృద్ధికి విస్తృతంగా ప్రచారం చేయాలని వారు కోరారన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజల్లో చైతన్యం తీసుకరావాలని సూచించారన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో పార్టీ అభివృద్ధి కోసం కృషిచేసే వారిని గుర్తించి పార్టీ క్యాడర్‌లో వారికి సముచిత స్థానం కల్పించనున్నట్ల తెలిపారు.

## డిసిసి అధ్యక్షులు భరత్‌చంద్రారెడ్డికి ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలి

**-రాష్ట్ర పిసిసి అధ్యక్షునికి వినతి ఇచ్చిన**

**-మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళినాయక్**

*మహబూబాబాద్ బ్యూరో,మార్చి1,ప్రభాతవార్త:*

మహబూబాబాద్ జిల్లాలో గత కొన్నేళ్లుగా కాంగ్రెస్ పార్టీని, నాయకులను, కార్యకర్తలను కాపాడుకుంటూ, కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్నసమయంలో పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటూ భరోసా కల్పించి ముందుండి నడిపించిన జిల్లా డిసిసి అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్‌చంద్రారెడ్డికి ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ శనివారం హైద్రాబాద్‌లో రాష్ట్ర పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌కు విన్నవించారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్చం అందజేశారు.



# ఎంఆర్‌పిఎస్ అమరవీరులకు ఘన నివాళి

<u>*నెక్కొండ, మార్చి 1, ప్రభాతవార్త*</u>

మండల కేంద్రంలో ఎంఆర్పిఎస్ ఉద్యమంలో మరణించిన మతృవీరులకు ఎంఆర్‌పిఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ సెంటర్లో నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు ఈదునూరి వెంకన్న మాట్లాడుతూ పద్మశ్రీ మాన్య మందకృష్ణమాదిగ, సుదీర్ఘంగా 30 ఏళ్ల పాటు సాగించిన ఎమ్మార్పిఎస్ పోరాటంలో భవిష్యత్ తరాల కోసం ప్రాణాలను అర్పించిన అమరజీవులకు త్యాగాలను కొనియాడారు. మారుతున్న ప్రభుత్వాలు ఎంఆర్పిఎస్ ఉద్యమాన్ని నీరుగార్చే విధంగా చర్యలు చేపడుతున్నారని ఆయన అన్నారు. వర్గీకరణ పేరుతో కాలయాపన చేస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయడంలో ప్రభుత్వం నిష్పక్షపాతంగా వివరించడం, లేదని ఆయన అన్నారు. జనాభా నిష్పత్తిని పరిగణలోకి తీసుకొని శాస్త్రీయ దృక్పథంలో ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మారంపల్లి కమ్మలు, ఎంఆర్పిఎస్ మండల కార్యదర్శి కొమ్ము



కార్తిక్, మండల ఉపాధ్యక్షులు స్వామియాకుబ్, రెడ్లవాడ గ్రామ అధ్యక్షులు భాస్కర్, బంజారుపల్లి గ్రామ అధ్యక్షులు అమ్మరాజు, నాయకులు మంద యాకయ్య, ఇటికాల మహేందర్, వికలాంగుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు బాలరాజు, కవిరాజ్, బిక్షగుండ్ల గ్రామ అధ్యక్షులు కొమ్మాలు, చెరకు వెంకటాద్రి తదితరులు పాల్గొన్నారు.

**నల్లబెల్లిలో.....:** ఎస్సీ వర్గీకరణ పోరులో అసువులు బాసిన మాదిగ అమరవీరుల ఆశయ సాధనకు ఎంఆర్‌పిఎస్ నల్లబెల్లి మండల అధ్యక్షులు బొమ్మకంటి అనిల్ ఆధ్వర్యంలో నల్లబెల్లి బస్టాండ్ ఆవరణంలో అమరవీరులకు ఘనంగా నివాళ్లర్పించారు. ఇందులో భాగంగా రాష్ట్ర నాయకులు బొట్ల ప్రతాప్ పరికి కోర్నెల్, పరికి పవన్, నాగెల్లి ప్రకాష్, పొడేటి సామెల్, సామెల్, కన్నం సారయ్య, గంగారపు బాబు తదితరులు పాల్గొన్నారు.

**దుగ్గొండిలో.....:** దుగ్గొండి మండల కేంద్రంలో శనివారం ఎంఎస్‌పి, ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో మాదిగ అమరవీరులకు ఘన నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా వ్యవహరించిన దళితరత్న కల్లెపల్లి ప్రణయ్‌దీప్‌మాదిగ, ఎంఆర్పిఎస్ జాతీయ ప్రతినిధి మహాజన సోషలిస్టు పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ మాదిగ ప్రజా యుద్ధ అమరవీరుల త్యాగాలను ప్రజలు మరువరనివన్నారు. ఈ కార్యక్రమంలో కొలగాని రవి, కుమార్, ప్రవీణ్, జన్ను రవి, సుధాకర్, కోఠి, మధు, మాస్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే లోడి సంస్థ లక్ష్యం

<u>*చెన్నారావుపేట, మార్చి 1, ప్రభాతవార్త*</u>



ఆరుగాలం కష్టపడి పంటలు సాగు చేసిన రైతుల సంక్షేమమే తమ లక్ష్యమని లోడి సాంఘీక సేవా స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్లు కేఎల్‌రెడ్డి, ఎన్.వీరబాబులు అన్నారు. మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో కళాం ఫౌండేషన్ వారి సూచన, లోడి సంస్థ డైరెక్టర్ ఫాదర్ ఇన్నారెడ్డి ఆదేశాల మేరకు నల్లకుంట చెరువు కట్టపై ఉన్నటువంటి ముళ్ల చెట్లను తొలగించే పనులు చేపట్టరు. కలాం ఫౌండేషన్ కార్యదర్శి పరికి మధూకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సంస్థ డైరెక్టర్లు పాల్గొని మాట్లాడుతూ చెరువు కట్టలు కాల్వల్లో చెత్తాచెదారం మట్టి ఉండటం వల్ల సాగునీటికి రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వారిని ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని తమ సంస్థ ముందుకు వచ్చిందన్నారు. రైతుల ప్రయోజనాలు దృష్టిలో ఉంచుకొని తమ సంస్థ పలు కార్యక్రమాలు చేపడుతుందన్నారు. ఇలాంటి వాటిని రైతులు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ కోఆర్డినేటర్ జనగాం రమేష్, ఫౌండేషన్ అధ్యక్షులు ఎండి.బాషుమియా, గ్రామస్తులు, రైతులు, తిరుపతిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, యాకన్న, రాజన్న, రాజు, అశోక్, ప్రభాకర్, స్వామి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణి

<u>*చెన్నారావుపేట, మార్చి 1, ప్రభాతవార్త*</u>

మండలంలోని పాపయ్యపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని అందించారు. సూరిపల్లి గ్రామానికి చెందిన దాత పల్లెపోతుల లక్ష్మినర్సయ్య, తల్లిదండ్రులైన మల్లయ్య సీతమ్మల జ్ఞాపకార్థం విద్యార్థులకు ఫ్యాడ్‌లు పరీక్షా సామాగ్రిని వారికి అందించారు. వార్షిక పరీక్షలు సమీపిస్తున్న వేళ విద్యార్థుల సౌకర్యార్థం ఫ్యాడ్లు అందించినట్లు వారు తెలిపారు. కాగా దాతలు ఇచ్చిన సహకారాన్ని విద్యార్థులు వినియోగించుకోవాలన్నారు. సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. పరీక్షల్లో సైతం ప్రతిభ చాటితే తగిన ప్రోత్సాహం అందిస్తామని వారు అన్నారు. ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్‌రావు, ఉపాధ్యాయులు కృష్ణమూర్తి, వెంకటరమణ, హరి, బిక్షపతి, శ్రీనివాస్, షహేద, మధుబాబు, రాములు తదితరులు పాల్గొన్నారు.



## నేషనల్ స్కాలర్షిప్‌కు ప్రభుత్వ పాఠశాల విద్యార్థినిలు

<u>*చెన్నారావుపేట, మార్చి 1, ప్రభాతవార్త*</u>



జాతీయ స్కాలర్షిప్‌కు మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఎంపికయ్యారు. ప్రతియేటా ప్రతిభ కలిగిన విద్యార్థులను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం 8వ తరగతి విద్యార్థులకు జాతీయ స్థాయిలో పరీక్ష నిర్వహిస్తారు. ఇందులో భాగంగానే ఇందులో భాగంగానే గత నవంబర్‌లో జరిగిన పరీక్షలో మండలంలోని లింగాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థినిలు ఊర మానస, మైదం గీతాంజలి అలగే ఉప్పరపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థిని చిలపాక ద్రాక్షయని సత్తా చాటారు. వీరు జాతీయ స్థాయి స్కాలర్షిప్‌కు ఎంపికైనట్లు పాఠశాల హెచ్‌ఎంలు అబ్దుల్ సలీం, తేజావత్ జయలు తెలిపారు. వీరికి కేంద్ర ప్రభుత్వం ప్రతియేటా రూ.12వేలు అందించనుంది కాగా జాతీయ స్థాయిలో ఎంపిక కావడం పట్ల ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ మేరకు ప్రోత్సహించిన ఉపాధ్యాయులు ఇంద్రకరణ్‌రెడ్డి, సురేష్, రమణయ్య, జయశ్రీ, పరమేశ్వర్, పద్మ, వీరస్వామి, అలాగే ఉప్పరపల్లిలో ఉపాధ్యాయుడు శశిధర్, బాలాజిరావు, ఉదయ్‌కుమార్, మాధవి తదితరులు అభినందించారు.

## ప్రైవేట్ డీలర్లకు యూరియా కేటాయించాలి

**-యూరియా కొరతతో రైతుల ఇక్కట్లు**

**-ఫర్టిలైజర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కాలం శ్రీనివాస్‌రెడ్డి**

<u>*మరిపెడ,మార్చి1,ప్రభాతవార్త:*</u>



మార్కెట్‌లో యూరియా కొరత వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని గతంలో మాదిరిగా యూరియాను ప్రైవేట్ డీలర్లకు కేటాయించాలని ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసీడ్స్ మండల అధ్యక్షుడు కాలం శ్రీనివాస్‌రెడ్డి కోరారు. శనివారం వారు మాట్లాడుతూ యాసంగి సమయంలో రైతులకు అవసరమయ్యే మేరకు యూరియాను ప్రభుత్వం అందుబాటులో ఉంచిందని, సొసైటిల ద్వారానే యూరియా సరఫరా జరుగుతుండడంతో సమయానికి రైతులకు అందడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల రైతులు పంటనష్టపోయే ప్రమాధం వస్తుందని మరో 15రోజులు యూరియాకు డిమాండ్ ఉన్నందున సబ్ డీలర్లకు యూరియా సరఫరా చేయాలని కోరారు. జిల్లా కలెక్టర్‌తో పాటు జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు స్పందించి రైతులకు మేలు జరిగేలా చూడాలన్నారు.

# తొర్రూరు వార్త

## చిన్నగూడూరులో విస్తృతంగా వాహన తనిఖీలు

**-ఎస్సై ఝూన్సీ**

<u>*చిన్నగూడూరు,మార్చి1,ప్రభాతవార్త:*</u>



మండలకేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో చిన్నగూడూరు ఎస్సై ఝూన్సీ విస్తృతంగా వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహనదారులు వాహన పత్రాలను తమ వెంట ఉంచుకోవాలన్నారు. అతివేగం ప్రమాధకరం అన్నారు. హెల్మెట్ ధరించాలని, సీటుబెల్టు పెట్టుకోవాలని, డ్రైవింగ్ చేసే సమయంలో ఫోన్‌లు మాట్లాడకుండా ప్రయాణికులు సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలన్నారు. ఆమె వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## వన్‌టైం సెటిల్మెంట్‌కు గడువు పెంచాలి

<u>*నల్లబెల్లి, మార్చి 1, ప్రభాతవార్త*</u>



మార్చి 15 వరకు వన్‌టైం సెటిల్మెంట్ అవకాశం కల్పించాలని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఉన్నత అధికారులకు రైతులు విన్నవించారు. ఈ సందర్భంగా నల్లబెల్లి మండల కేంద్రంలోని తహ సీల్దార్ కార్యాలయంలోని సీనియర్ అసిస్టెంట్ సలీంకి విజ్ఞాపన పత్రం అందజేశారు. తెలంగాణ గ్రామీణ బ్యాంకు అన్ని బ్రాంచీలలో మొండి బకాయిలను తగ్గించడం కోసం ఫిబ్రవరి నెలలో ప్రభుత్వం వన్‌టైం సెటిల్మెంట్ అమలు చేయడం జరిగింది. దీనిలో భాగంగా రైతులు పంట రుణాలు పొంది రెన్యూవల్ చేయకుండా మొండిబకాయి ఉన్నటువంటి వరాందరికి వన్‌టైం సెట్లు కింద ఆర్థికపరంగా ఆదుకొనుటకు ప్రభుత్వం ఫిబ్రవరిలో 28 వరకు అవకాశం కల్పించిందని మొండ బకాయిల ఉన్న రైతులందరు ఆర్థికంగా నష్టపోకుండా ఉండటం కోసం మార్చి 15 వరకు వన్‌టైం సెటిల్మెంట్ అవకాశం కల్పించాలని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఉన్నత అధికారులకు విన్నవించారు. ఇట్టి రిప్లే విజ్ఞాపన పత్రాన్ని స్థానిక తహసీల్దార్ కార్యాలయం ద్వారా జిల్లా కలెక్టర్‌కి విన్నతించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం ద్వారా జిల్లా కలెక్టర్‌కి విన్నవించారు. మొండి బకాయిలు ఉన్నటువంటి రైతులు పంటలు సరిగ్గ పండక ఆర్థికపరమైనటువంటి ఇబ్బందుల్లో కొట్టుమిట్లాడుతున్నారని కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం ఇట్టి విషయాన్ని పరిశీలించి పరిగణలోకి తీసుకొని వన్‌టైం సెటిల్మెంట్ తేదిని పొడిగించి ఆర్థికంగా రైతులను ఆదుకోవాలని మృతదయపూర్వకంగా బ్యాంకు ఉన్నతాధికారులను వేడుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ కార్తిక్ జూనియర్, అసిస్టెంట్ లక్ష్మినారాయణ, టీడీపీ జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## సబ్‌సెంటర్లను అకస్మికంగా తనిఖీ చేసిన ఇమ్యూనైజేషన్ అధికారి

<u>*గార్ల, మార్చి1 ప్రభాతవార్త:*</u>



మండల పరిధి ముల్కనూరు ప్రాథమిక ఆరోగ్యం కేంద్రంలో ఉన్న సబ్‌సెంటరలను జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ లక్ష్మీనారాయణ శనివారం అకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా 1, 2, 3 సబ్‌సెంటర్లలో వైద్యసిబ్బంది పిల్లలకు అందిస్తున్న టీకాలను స్వయంగా పరిశీలించారు. వయస్సు ఆధారంగా వేయాల్సిన టీకాలను సరియైన సమయంలో వేయాలని, టీకాలు ఇవ్వడంలో ఎట్టి పరిస్థితుల్లోను నిర్లక్ష్యం వహించరాదన్నారు. అనంతరం మండల కేంద్రంలోని అంగన్‌వాడి సెంటర్‌ను పరిశీలించి పిల్లలకు, గర్భిణీ స్త్రీలు, బాలింత,లకు ప్రభుత్వం అందిస్తున్న పోషక విలువలున్న అహారాన్ని ఎప్పటి కప్పుడు అందించాలని ఆయన సూచించారు. డాక్టర్ రాజ్‌కుమార్ జాదవ్, సిహెచ్ఓ సక్కుబాయి, ఎంఎల్‌హెచ్‌పి నందిని, ఏఎన్ఎం సునిత, ఆశాలు, తదితరులున్నారు.

## గ్రామీణ వ్యవసాయ విధానాలపై విశ్లేషణ

గూడూరు, మార్చి 1, ప్రభాతవార్త

మండలంలోని కొల్లాపురం గ్రామంలో శనివారం రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల ఆర్ఎడబ్ల్యూఇపి విద్యార్థుల ఆధ్వర్యంలో గ్రామీణ వ్యవసాయ విధానాల స్థితిగతులపై విశ్లేషణ కార్యక్రమం నిర్వహించారు. గ్రామీణ కృషి అనుభవ్ కార్యరక్రమంలో భాగంగా విద్యార్థుల బృందం



కొల్లాపురం గ్రామాన్ని సందర్శించింది. గ్రామంలో పర్యటించిన విద్యార్థులు రైతులతో మాట్లాడి వ్యవసాయ సాగులో వారి సమస్యల గురించి అడిగి తెలుసుకొని వాటి పరిష్కారానికి సూచనలు చేసారు. బొద్దుగొండ రైతు వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రామంలోని వనరులను గ్రామ పటం ద్వారా ప్రదర్శించారు. పలు అంశాలపై రైతులకు అవగాహన కలిగించారు. పంటలసాగు దిగుబడులు, చీడపీడల నివారణకు సంబంధించి యాజమాన్యపద్ధతులను వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు హేమ, శరత్‌చంద్ర, యశశ్విని, మానస, కెవికె అధికారి మాలతి, కిషోర్, స్థానికులు గుర్రం వెంకన్న, దేవేందర్, యాకయ్య, సతీష్, రామరావు పాల్గొన్నారు.

## పరేడ్ బ్యాండ్ డ్రమ్స్అందజేత

గూడూరు, మార్చి 1, ప్రభాతవార్త

మండలంలోని బొల్లెపెల్లి మండల ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం వార్షికోత్స వ కార్యక్రమ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా



పాఠశాల పూర్వ చైర్మన్ దివంగత బుర్ర రాంచందర్ జ్ఞాపకార్థం అతని కుమారుడు వేణు ఆధ్వర్యంలో రూ.10వేల విలువగల పరేడ్ బ్యాండ్ డ్రమ్స్‌ను పాఠశాలకు బహుకరించారు. అదేవిధంగా వార్షికోత్స వం సందర్భంగా నిర్వహించిన ఆటలపోటీల్లో విజేతలైన వారికి తమ స్వంత ఖర్చుతో బహుమతులు అందజేసారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ఆనంద్, చైర్మన్ రేణుక, చిట్టె వెంకటేశ్వర్లు, మాజీ ఎంపిటిసి అర్రెం వీరస్వామి, బట్టు సారయ్య, పిఆర్టీయు మండల అధ్యక్షుడు రవిచంద్ర, సిఆర్పీ నరేష్, ఉపాధ్యాయులు పొగాకు రాంచందర్, చింత బాలయ్య, యాకాంతం, కుమారస్వామి, మధుకర్‌రెడ్డి, నెహ్రూ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అమరుల స్ఫూర్తితో వర్గీకరణ పోరాటం

గూడూరు, మార్చి 1, ప్రభాతవార్త

ఎస్సీల వర్గీకరణ కొరకు మాదిగ అమరుల స్ఫూర్తితో పోరాటాలను కొనసాగించాలని ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ మందుల ప్రవీణ్ అన్నారు. గూడూరులోని ఎస్సీ కాలనీలో శనివారం ఎమ్మార్పీఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో మాదిగ అమరవీరుల దినోత్సవం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా అమరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి నినదించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ ఎస్సీల వర్గీకరణ ద్వారానే మాదిగలకు సామాజికన్యాయం జరుగుతుందన్న లక్ష్యంతో మందకృష్ణమాదిగ ఆధ్వర్యంలో స్థాపించిన ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మూడు దశాబ్దాలుగా పోరాటాలు జరుగుతున్నాయని, ఈ పోరాటాల్లో అసువులు బాసిన వారిని స్మరించుకోవడం మన భాధ్యత అని అన్నారు. దేశంలోనే అతిపెద్ద సామాజిక ఉద్యమం నడిపిన సంస్థగా ఎమ్మార్పీఎస్ నిలిచిందన్నారు. అమరుల స్ఫూర్తితో భవిష్యత్ పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు పలువురు పాల్గొన్నారు.



## కల్వాలలో వ్యవసాయ విద్యార్థుల సందడి

కేసముద్రం, మార్చి 1, ప్రభాతవార్త

మండలంలోని కల్వాల గ్రామంలో శనివారం వరంగల్ వ్యవసాయ కళాశాల విద్యార్థులు తమ కార్యక్రమాలతో సందడి చేసారు. మల్యాల కెవికె



ఆధ్వర్యంలో ఆ కళాశాల ఫైనలియర్ విద్యార్థులు కల్వాల రైతు వేదికలో పిఆర్ఎ నిర్వహించారు. గ్రామంలో సాగు చేస్తున్న ప్రధాన పంటల మీద, వ్యవసాయ సాగుకు ఉపయోగిస్తున్న నీటి వనరుల మీద, వివిధ రకాల సాగు విధానాల మీద అభ్యుదయ రైతుల ఆధ్వర్యంలో ప్రదర్శన ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో కెవికె పిసి ఎస్ మాలతి, శాస్త్రవేత్తలు కిషోర్‌కుమార్, ఎఓ బి వెంకన్న, ఎఇఓ లావణ్య, కళాశాల అధ్యాపక సిబ్బంది హిమ, శరత్‌చంద్ర, యశస్విని, మానస, పలువురు రైతులు పాల్గొన్నారు.

## నేషనల్ మెరిట్ స్కాలర్‌షిప్‌కు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఎంపిక

పర్వతగిరి, మార్చి 1, ప్రభాతవార్త

స్థానిక ఉన్నత పాఠశాల కొంకపాక నుండి ఇద్దరు విద్యార్థులు నల్ల మానస, వల్లందాస్ రితిక్‌లు నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ పరీక్ష



యందు మెరిట్ సాధించి ఉపకార వేతనానికి ఎంపికయ్యారు. వీరికి రాభోయే నాలుగు సంవత్సరాలు ప్రతి సంవత్సరం రూ.12000 చొప్పున ఉపకార వేతనం లభించనున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అల్లందాస్ బిక్షపతి తెలిపారు. శనివారం వారిని పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు. ప్రత్యేక తరగతులు తీసుకున్న భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు వెనిశెట్టి కృష్ణమూర్తి, నోముల శ్రీనివాస్, ఇతర ఉపాధ్యాయులను ప్రధాన ఉపాధ్యాయులు అభినందించారు.

## నీటి ఎద్దడి తలెత్తకుండా చూసుకోవాలి

నర్మెట, మార్చి1 ప్రభాతవార్త :

మండలకేంద్రంలోని నర్మెట గ్రామపంచాయతీ కార్యాలయాన్ని శనివారం జిల్లా పంచాయతీ అధికారి నాగపురి స్వరూప రాణి ఆకస్మికంగా తనిఖీచేసి గ్రామంలో మంచినీటి ఎద్దడి తలెత్తకుండా చూసుకోవాలని అన్నారు. పారిశుద్ధం పైన దృష్టి పెట్టాలన్నారు. వాటర్ ట్యాంకులను తప్పనిసరిగా చేయాలన్నారు. పనులు రెండు రోజులలో 100శాతం వసూలు చేయాలని ఆదేశించారు. వసూల్ అయిన డబ్బులను వెంటనే చాలన్‌ద్వారా ట్రెజరీలో జమ చేయాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు రికార్డును సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. వసూలు చేసిన డబ్బులను నేరుగా వాడుకోకుండా ట్రెజరీలో జమ చేయాలన్నారు. ఆమె వెంట ఎంపీడీవో అరవింద్ చౌదరి, పంచాయతీ కార్యదర్శి కందకట్ల శ్రీధర్, కారోబార్ చిర్ర వెంకటరెడ్డి సిబ్బంది ఉన్నారు.






## మాదిగ అమరవీరులకు నివాళులు

గంగారం మార్చి01ప్రభాతవా ర్త

గంగారంలో ఎమ్ఆర్పీఎస్ మండల అధ్యక్షుడు మెంతిని సురేష్



ఆధ్వర్యంలో శనివారం మాదిగ అమరవీరులకు ఘనంగా నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ సారథ్యం లో లక్ష్యసాధన కోసం అమరులు చూపిన ఉద్యమస్ఫూర్తి, నడిపిన పోరాటం చరిత్రాత్మకమైనదన్నారు. పోరాటాల ద్వారా ఎస్సి వర్గీకరణ సాధించామని, అది సంపూర్ణంగా ఉండేలా జాతి కోసం మందకృష్ణ మాదిగ సారథ్యంలో శ్రమిస్తూ, భవిష్యత్తు తరాలకు అమరుల త్యాగాలు చరిత్రగా అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పెరక కిరణ్, రామస్వామి, లాలయ్య, జన్ను యాకయ్య, దార చిరంజీవి పాల్గొన్నారు.

## అమరవీరుల త్యాగాలను వృధా కానివ్వం

కొత్తగూడ, మార్చి 1, ప్రభాతవార్త

ఎస్సీ వర్గీకరణ పోరాటంలో అసువులు బాసిన మాదిగ అమరవీరుల త్యాగాలను వృధా కానివ్వం అని ఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి మిడతపల్లి యాకయ్య అన్నారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపులో భాగంగా శనివారం మండలంలోని రాంపురం గ్రామంలో మాదిగ అమరవీరుల సంస్మరణ సభ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు చింత అనిల్ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సీ వర్గీకరణ పోరాటంలో అమరులైన మాదిగ అమరవీరులకు పూలమాలతో నివాళులర్పించారు. అనంతరం యాకయ్య మాట్లాడుతూ మూడు శతాబ్దాలకు పైగా చేస్తున్న రాజిలేని పోరాట ప్రయాణంలో వర్గీకరణ వ్యతిరేకుల హింస వల్ల కొంతమంది మాదిగ బిడ్డలు హత్యకు గురై అమరులైనారన్నారు. పాలకుల మోసపూరితమైన విధానాలను తిప్పికొట్టే యుద్ధములో విరోచితంగా పోరాడి మరికొంతమంది మాదిగ బిడ్డలు అమరులైనారన్నారు. వారి త్యాగాలను, స్ఫూర్తిని తలుచుకుంటూ వారి చరిత్రను భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత మన మీద ఉన్నదన్నారు. వారి ప్రాణత్యాగాలే ఉద్యమాన్ని నిర్దిష్టంగా మనల్ని లక్ష్యం వైపు నడిపించాయి అని ఆయన అన్నారు. కొంతమంది మన జాతిలోని స్వార్థపరులకు కృష్ణ మాదిగను విమర్శించే స్థాయి లేదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు గుగ్గిళ్ళ వెంకన్న మాదిగ, గ్రామ కమిటీ అధ్యక్షులు మచ్చ సూరయ్య మాదిగ, మచ్చ రవి, మచ్చ జంపయ్య, మచ్చ భరత్, కిషోరూ, మహిళా నాయకురాలు చింత సాంబలక్ష్మి, మచ్చ సాంబలక్ష్మి ,కల సూరమ్మ ,సుశీల, స్వర్ణ , పుష్ప, సౌజన్య, భవాని పాల్గొన్నారు.



# ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఏర్పాట్లు చేయాలి

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

రంజాన్ మాసంలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. మార్చి 2వ తేదీ నుండి ప్రారంభం కానున్న రంజాన్ మాసం ఏర్పాట్లుపై శనివారం ఐడిఓసి కార్యాలయంలో మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రెవెన్యూ, పోలీస్, పంచాయతి రాజ్, మున్సిపల్, విద్యుత్, ముస్లిం మత పెద్దలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎటువంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సూచించారు. జిల్లాలోని అన్ని మసీదుల వద్ద పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రం చేయాలని మున్సిపల్, పంచాయతి అధికారులను ఆదేశించారు. సురక్షిత మంచినీటిని సరఫరా చేయాలని తెలిపారు. రంజాన్ మాసంలో నిర్వహించే ప్రత్యేక ప్రార్థనా సమయాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతర సరఫరా అయ్యేలా చర్యలు చేపట్టాలని విద్యుత్తు అధికారులకు సూచించారు.



ఏదేని విద్యుత్తు సమస్య వచ్చినా తక్షణమే స్పందించేందుకు మసీదు పెద్దలకు ఆ ప్రాంతం యొక్క లైన్ మెన్ ఫోన్ నెంబర్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. భూపాలపల్లి, కాటారం, మహాదేవ పూర్ మండలాల్లో పోలీస్ పెట్రోలింగ్ నిర్వహించాలని పోలీస్ అధికారులకు సూచించారు. ప్రార్ధనా మందిరాల వద్ద పట్టిష్టమైన బందోబస్తు ఏర్పాటు ఉండాలని తెలిపారు. రంజాన్ మాసంలో ముస్లింలు ఉపవాస ప్రార్థనలు చేస్తారని వారికి ఎలాంటి ఆటంకాలు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో సంతోషంగా రంజాన్ పండుగను ప్రజలందరూ జరుపుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు తెలియజేసిన అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, మైనార్టీ సంక్షేమ అధికారి శైలజ, డీఎస్పి సంపత్ రావు, విద్యుత్ శాఖ ఎస్ ఈ మల్హూర్ నాయక్, డిపిఓ నారాయణ రావు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# సత్యంలో స్కూల్ డే ఉత్సవాలు

## సత్యం గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఛైర్మెన్ , చెరుకు వేణు ప్రసాద్

హన్మకొండ ప్రభాతవార్త ప్రతినిధి





వరంగల్ శివనగర్ లో గల సత్యం ప్రి స్కూల్ లో స్కూల్ డే ఉత్సవాలు ఘనంగా జరిగాయి. దీనికి సత్యం గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఛైర్మెన్ చెరుకు వేణు ప్రసాద్ కరస్పాండెంట్ చెరుకు సరిత, డైరెక్టర్లు చెరుకు లేఖన ప్రసాద్, లాస్య ప్రసాద్, స్కూల్ స్టాఫ్ ,విద్యార్థులు పాల్గొన్నారు. ఈ రోజుల్లో ఒక స్కూల్ నడపడం అనేది కష్టమైన పని. అలాంటిది గత 13 సంవత్సరాలుగా సక్సెస్ ఫుల్ గా నడపటానికి మా పేరెంట్స్ కారణం అని వేణు ప్రసాద్ అన్నారు. ఈ విధమైన కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో మంచి సృజనాత్మకత పొంపొందుతుంది అని అన్నారు. స్టేజ్ పెర్ఫార్మెన్స్ తో ముఖ్యంగా భయం ఉండదు. ఎక్కడైనా ,ఎవరితోనైనా మాట్లాడవచ్చు. సత్యం స్కూల్ అభివృద్ధికి పేరెంట్స్ సహకారం అందించి మాకు ధైర్యాన్ని ఇచ్చారు అని అన్నారు. ఇక్కడ చదివిన ప్రతి విద్యార్థి పై చదువుల్లో ఫస్ట్ ర్యాంక్ లు సాధిస్తున్నారు. సత్యం స్కూల్ లో బేసిక్ బాగా చెప్పడం జరుగుతుంది అని అన్నారు. రాబోయే రోజుల్లో స్కూల్ ఆఫ్ గ్రేడ్ చేసే ఆలోచన ఉంది అని అన్నారు. లేఖన ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చాల కష్ట పడి మేము చెప్పే ప్రతి ఆక్టివిటీ చాల శ్రద్ధగా నేర్చుకున్నారు అని ఆమె అన్నారు.

# ఇంటర్మీడియెట్ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

## -జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

మహబూబాబాద్ బ్యూరో,మార్చి1,ప్రభాతవార్త:



జిల్లాలో ఇంటర్మీడియెట్ పరీక్ష నిర్వహణకు పకడ్భందీ ఏర్పాట్లు చేశామని జిల్లాలో మొదటి సంవత్సరం 3196, ఒకేషనల్ 1199 మొత్తం 4395 కాగా రెండవ సంవత్సరం 3716, ఒకేషనల్ 1206 మొత్తం 4922 మొత్తంగా 9317మంది విద్యార్థిని విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు తెలిపారు. 20పరీక్ష కేంద్రాలు, 5గురు చీఫ్ సూపరింటెండెంట్, 1ఫ్లయింగ్ స్క్వాడ్, 219ఇన్విజిలెటర్లు విధుల్లో ఉంటారన్నారు. అదేవిదంగా జాతీయ గ్రామీణ ఉపాధిహామి పనుల్లో పనిదినాలు పెంచి కూలీల సంఖ్య లక్ష్యం చేరాలన్నారు. రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా జిల్లాలో ఉన్న మసీదులలో అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలని, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, గ్రామపంచాయతీ, పోలీస్, విద్యుత్‌శాఖ, వైద్య ఆరోగ్యశాఖ, లేబర్, అగ్నిమాపక, సివిల్ సప్లై తదితర శాఖల సమన్వయంతో రంజాన్ మాసం విజయవంతం చేయాలని సూచించారు. అధనపు కలెక్టర్‌లు లెనిన్ వత్సల్‌టొప్పొ, కె.వీరబ్రహ్మాచారి, జిల్లా అధికారులు, ముస్లిం మత్తపెద్దలు పాల్గొన్నారు.

# అగ్నిమాపక యంత్రాలపై అవగాహన పొందాలి

## - అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్

జనగామ టౌన్, మార్చి1 ప్రభాతవార్త :



అగ్నిమాపక సిబ్బంది ప్రతీ ఒక్కరూ కూడా అగ్నిమాపక యంత్రాలపై అవగాహన పొందాలని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ సిబ్బందిని ఆదేశించారు. శనివారం కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో అగ్నిమాపక యంత్రాల వినియోగంపై కలెక్టర్ కార్యాలయం సిబ్బందికి శిక్షకులతో శిక్షణ ఇప్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ మాట్లాడుతూ అగ్నిప్రమాదాలను ఎదుర్కొనేందుకు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. అగ్నిమాపక యంత్రాలపై పూర్తి స్థాయిలో అవగాహన పొందాలని, వాటి పనితీరును తెలుసుకోవాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో కలెక్టరేట్ పర్యవేక్షకులు ఏ.కె.మన్సూరి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేయించాలి

## - లబ్ధిదారులను ప్రోత్సహించాలి

## -గృహనిర్మాణ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వి.పి.గౌతమ్

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



అధికారులు ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ కొరకు ఎంపిక చేసిన గ్రామంలో పర్యటించాలని తెలంగాణ గృహనిర్మాణ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వి.పి.గౌతమ్ హౌసింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై హైదరాబాద్ నుండి తెలంగాణ గృహనిర్మాణ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వి.పి.గౌతమ్ అదనపు కలెక్టర్‌లతో సమీక్షించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతం గా చేపట్టేందుకు లబ్ధిదారులను ప్రోత్సహించాలన్నారు. క్షేత్ర స్థాయిలో పర్యటించి ఇండ్ల నిర్మాణాల లబ్ధిదారులతో మాట్లాడాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ వివరిస్తూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు జిల్లాలో మండలానికి ఒక గ్రామాన్ని ఎంపిక చేయడం జరిగిందన్నారు. మోడల్‌హౌస్‌ల నిర్మాణం చేపడతామన్నారు. ఇంటి నిర్మాణం పనులను వేగవంతం చేసేందుకు లబ్ధిదారులతో మాట్లాడుతున్నామని, గ్రౌండింగ్ చేపట్టామన్నారు. క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ లబ్ధిదారులను ప్రోత్సహిస్తున్నామన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో హౌసింగ్ పి.డి.మాతృనాయక్, డి.ఈ.లు భజరంగ్‌లాల్, సాయిరాంరెడ్డి, ఎంపీడీఓ సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# దివ్యాంగులకు యుడిఐడి నెంబర్ జనరెట్ చేయాలి

## -పంచాయతీ రాజ్ కార్యదర్శి దివ్య

మహబూబాబాద్ బ్యూరో,మార్చి1,ప్రభాతవార్త:



రాష్ట్రం లోని దివ్యాంగులకు యుడిఐడి కార్డు జనరెట్ చేయాలని పంచాయతీ రాజ్ కార్యదర్శి దివ్య అన్నారు. శనివారం హైద్రాబాద్ నుండి ఆయా జిల్లాల కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా మహబూబాబాద్ నుండి జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్, అధనపు కలెక్టర్ లెనిన్ వత్సల్‌టొప్పొలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్ బదులు యూనిక్ డిసెబులిటి ఐడి కార్డు జారీ చేయాల్సి ఉంటుందని అన్నారు. దివ్యాంగులకు వైద్యులచే ధృవీకరించిన వైకల్యశాతం తో ఉన్న సదరం సర్టిఫికెట్‌ను యూడిఐడి పోర్టల్‌లో నమోదు చేయాలని వారికి యూడిఐడి కార్డు స్పీడ్ పోస్ట్ ద్వారా నేరుగా ఇంటి అడ్రస్‌కు అందుతుందని తెలిపారు. నూతనంగా యుడిఐడి కార్డు కోసం మీసేవ ద్వారా ధరకాస్తు చేసుకోవచ్చని సూచించారు. ఇతర రాష్ట్రాలో ఏదైనా సౌకర్యం పొందాలంటే యుడిఐడి కార్డు తప్పనిసరి అన్నారు. జిల్లాలో ఉన్న మీసేవ కేంద్రాల నిర్వహకులకు, పంచాయతీ కార్యదర్శులకు, విఓఏలకు, సీసీలకు, ఎంపిడివోలకు, ఏడిఎంలకు, యూడిఐడి నిర్ధారణ కోసం అవసరమైన వైద్యులు పరికరాలు ఉండేలా చూడాలని, క్యాంపు సమయంలో వారికి తగిన సౌకర్యాలు కల్పించాలన్నారు. ప్రధానమంత్రి కుసం పథకం కింద సోలార్ విద్యుత్ ప్లాట్లు ఏర్పాటు చేసేవిధంగా డిపిఆర్‌లను తయారుచేయాలని సూచించారు. వ్యవసాయ ఇన్ఫ్రాస్ట్రక్చర్ నిధులు, ప్రధానమంత్రి కుసం పథకం వినియోగించుకొని రైతులు మహిళా సంఘాల ద్వారా నడిపేలా సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు ప్రణాళిక బద్ధంగా పనిచేయాలని కలెక్టర్‌లకు సూచించారు. ఈ సమావేశంలో డిఆర్‌డిఓ మధుసూదనచారి, డిడబ్ల్యూవో ధనమ్మ, శ్రీనివాసరావు, ఆర్‌ఎంవో డాక్టర్ జగదీశ్వర్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ పదవీకాలం పొడిగింపు

ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 1 ప్రభాతవార్త :



యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్సు కళాశాల ప్రిన్సిపాల్ గా ఆచార్య ఎస్.జ్యోతి ని కొనసాగిస్తూ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం శనివారం ఉత్తర్వులు జారీచేసారు. ఆచార్య జ్యోతి మరొక సంవత్సరం కాలంపాటు ఈ పదవి లో కొనసాగుతారు. పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు ఆచార్య జ్యోతి ని అభినందించారు.

# ఓరుగల్లు ప్రజల చిరకాల స్వప్నం నెరవేర్చిన ప్రధాని నరేంద్ర మోడీ

**ఓరుగల్లు ప్రజల చిరకాల స్వప్నం నెరవేర్చిన ప్రధాని నరేంద్ర మోడీ**

**మామునూరులో నూతన విమానాశ్రయం ఏర్పాటు పట్ల జిల్లా ప్రజల పక్షాన**

**మోడీ గారికి హార్దిక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం..**

**ఓరుగల్లు నగరం మరియు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి బిజెపి కట్టుబడి ఉంది**

**అని మరోసారి నిరూపించిన మోడీ సర్కార్..**

**ప్రతి సంవత్సరం ఒక నూతన బహుమతిని ఉమ్మడి వరంగల్ ప్రజలకు చీ**

**ఇస్తున్న మోడీ సర్కార్.**

**మొన్న గిరిజన యూనివర్సిటీ, నిన్న కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ,**

**నేడు వరంగల్ విమానాశ్రయం.**

**కాంగ్రెస్ మాటలు తప్పా చేతలు లేవు ..**

*ప్రభాతవార్త సుబేదారి:*

తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి సహకరిస్తూ.. ఓరుగల్లు వాసుల దశాబ్దాల కలను సాకారం చేస్తూ.. కేంద్ర ప్రభుత్వం వరంగల్ లో నూతన విమానాశ్రయ ఏర్పాటుకు పూనుకున్న సందర్భంగా ఈరోజు బిజెపి హనుమకొండ మరియు వరంగల్ జిల్లాల అధ్యక్షులు శ్రీ కొలను సంతోష్ రెడ్డి మరియు గంట రవి కుమార్ గార్ల ఆధ్వర్యంలో వరంగల్ మామునూరులోని విమానాశ్రయ స్థలం వద్ద ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారికి ఓరుగల్లు ప్రజలందరి తరపున ప్రధాని నరేంద్ర మోదీ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తు వారి చిత్రపటానికి పుష్పాభిషేకం చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో ..బిజెపి హనుమకొండ జిల్లా మాజీ అధ్యక్షులు శ్రీమతి రావు పద్మ రెడ్డి .. బిజెపి జిల్లా నేతలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రావు పద్మ రెడ్డి గారు మాట్లాడుతు గడిచిన మూడు నాలుగు సంవత్సరాల నుండి ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారి సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం ఓరుగల్లు ప్రజలకు వారి చిరకాల స్వప్నాలను సాకారం చేస్తు అభివృద్ధికి పట్టం కడుతు వాటిని సాకారం చేస్తున్నారని, మొన్న గిరిజన యూనివర్సిటీ, నిన్న కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, నేడు వరంగల్ విమానాశ్రయం ప్రకటించి ఓరుగల్లు ప్రజలకు పెద్ద బహుమతులను అందజేశారు అని రావు పద్మ రెడ్డి గారు అన్నారు. కాంగ్రెస్ మరియు బిఆర్ఎస్ ప్రభుత్వాలకు నిజంగా ఓరుగల్లు అభివృద్ధి పై చిత్తశుద్ధి లేదని అన్నారు. తెలంగాణ రాష్ట్ర రెండోవ రాజధానిగా అభివృద్ధి చెందుతున్న ఓరుగల్లు నగర విశిష్టతను ఎప్పటికపుడు గుర్తిస్తు కేంద్ర ప్రభుత్వం వరంగల్ మహానగరానికి దేశంలోనే ఏ నగరానికి ఇవ్వనటువంటి స్మార్ట్ సిటీ, అమృత్, మరియు హృదయ్ పథకాలను ఇచ్చి మహానగర అభివృద్ధికి కృషి చేస్తుంది అని, ఇప్పుడు వరంగల్ విమానాశ్రయం ఇచ్చి మహానగర అభివృద్ధి పట్ల తన చిత్తశుద్దినీ మరోసారి తెలియజేసింది అని రావు పద్మ రెడ్డి గారు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటలు తప్ప చేతలు లేవు అని ఇకనైన కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులకు ఓరుగల్లు అభివృద్ధి పై నిజంగా మమకారం ఉంటే వెంటనే విమానాశ్రయం కోసం కావాల్సిన మిగతా భూ సేకరణ చేసి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఓరుగల్లు ప్రజల చిరకాల స్వప్నం సాకారం చేసిన ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారికి, కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు గారికి, దీని కోసం కృషి చేసిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర మంత్రి శ్రీ జి కిషన్ రెడ్డి గారికి, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపి శ్రీ బండి సంజయ్ కుమార్ గార్లకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.



## ఈనెల 9 న పద్మశాలి కుల సంఘం ఎన్నిక.

*శాయంపేట, మార్చ్ 1, ప్రభాతవార్త:*

పద్మశాలి కుల గ్రామ, మండల కమిటీలను అనివార్య కారణాలవల్ల వాయిదా వేసినట్లు హనుమకొండ పద్మశాలి సంఘ జిల్లా అధ్యక్షులు చందా మల్లయ్య తెలిపారు. వాయిదా పడిన గ్రామ, మండల కమిటీలను ఈ నెల 9వ తారీఖున వేయనున్నట్లు వెల్లడించారు. గ్రామ, మండల కమిటీ ఎన్నికలకు పద్మశాలి యువకులు, నాయకులు 9వ తారీఖు ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు జరిగే ఎన్నికకు గ్రామ, మండల పద్మశాలీలు మండల కేంద్రంలోని చేనేత సహకార సంఘంలో హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కార్మిక మినిమం వేజెస్ కమిటీ మెంబర్ భాసని చంద్రప్రకాష్, జిల్లా పద్మశాలి సంఘ జనరల్ సెక్రెటరీ పాశి కంటి రాజేంద్రప్రసాద్, యువజన నాయకుడు బిల్లా యాదగిరి, నాయకులు కందగట్ల రవి,దిడ్డి రమేష్, సామల మధుసూదన్, వావిలాల వేణుమాధవ్, బాసని లక్ష్మీనారాయణ, సామల రవీందర్, వంగరి సాంబయ్య, బాసని రవి, మార్కండేయ, చిందం రవి, గుర్రం అశోక్, పద్మశాలి కుల యువకులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కనిపించిన నెలవంక

**నేటి నుంచే పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం**

**కఠిన ఉపవాస దీక్షలకు రెడీ అవుతున్న ముస్లిం సోదరులు**

**ముస్తాబవుతున్న హలీం, హరీస్ సెంటర్లు**

*ప్రభాతవార్త సుబేదారి:*

శుక్రవారం రోజు నెలవంక కనిపించడంతో ముస్లిం సోదరులు ఆదివారం నుండి మొదలయ్యే పవిత్ర రంజాన్ మాస ఉపవాస దీక్షలకు రెడీ అవుతున్నారు ఈ సమయంలో ముస్లిం సోదరులు 45 రోజుల పాటు కఠిన ఉపవాస దీక్షలు పాటించి అల్లా యొక్క అనుగ్రహం పొందడానికి ఈ యొక్క రంజాన్ మాసం అనువైన సమయంగా భావిస్తారు ఈ క్రమంలో రంజాన్ మాసం తయారు చేయబడే హలీం హరీస్ బిర్యానీతో పాటు కాజు పిస్తా బాదం డేట్స్ వంటి వివిధ రకాల తినుబండారాలు మార్కెట్లో రుచికరంగా తయారుచేస్తారు వీటిని ఆరగించేందుకు హిందూ ముస్లిం సోదరులు ఈ పవిత్ర రంజాన్ మాసంలో తినేందుకు ఇష్టపడతారు హనుమకొండలో ఈ పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని హన్మకొండలోని పలు ప్రాంతాలు చార్ బౌలి అదాలత్ సర్కిల్ కలెక్టర్ ఆఫీస్ ఎక్సైజ్ కాలనీ నయీమ్ నగర్ వంటి ప్రాంతాలలో హలీం హరీస్ సెంటర్లను ముస్తాబ్ చేస్తున్నారు



## నవోదయ పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం.

*శాయంపేట మార్చి 1 ,ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని నవోదయ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు మామిడి పృథ్వి ఆధ్వర్యంలో శనివారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులే ఉపాధ్యాయులై ఒకరోజు పాఠశాల నిర్వహణను సమర్థవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పృథ్వి మాట్లాడుతూ విద్యార్థుల సృజనాత్మకత వెలికి తీయాలనే సంకల్పంతో విద్యార్థులను విద్యార్థులతో విద్యాబోధనలు చేయించడం జరిగిందన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయుల బోధన శ్రమను గుర్తించాలని ఒకరోజు పాఠశాల నిర్వహణ చేసిన విద్యార్థులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈవోవిష్ణు తేజ,ఎంఈఓఆసిఫ్, ప్రధానోపాధ్యాయులుగా కొమ్ముల రాహుల్, హెడ్మాస్టర్ గా ప్రిన్స్ రాజా, హెడ్మిస్ హారిక, సుశ్రిత ,పల్లవి క్రిస్టీయా, మేఘన,మధు శ్రీ, హాసిని తదితరులు పాల్గొన్నారు.



## మామునూరు విమానాశ్రయానికి కాకతీయుల పేరు లేదా ప్రొఫెసర్ జయశంకర్ పేరు పెట్టాలి పెట్టాలి.

**ఏనుగుల రాకేష్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు**

*మార్చి 1, ప్రభాతవార్త బాలసముద్రం :*

మామునూరు విమానాశ్రయానికి కాకతీయుల పేరు పెట్టాలని టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి అన్నారు ప్రభుత్వం డొమెస్టిక్ చేసి చేతులు దులుపుకోవడం కాదు అంతర్జాతీయ విమానాశ్రయం ఏర్పాటు చేయాలి అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రపూరితంగా తెచ్చిన జీఎంఆర్ ఒప్పందమే ఇన్నాళ్ళ నిరీక్షణకు కారణం, ఇది కొత్తగా తెచ్చిన విమానాశ్రయం కాదు మూత పడేసి, పునరుద్ధరణ చేస్తున్న విమానాశ్రయం, ఇన్నేళ్ళు కాంగ్రెస్ పార్టీ వరంగల్ కు చేసిన పాపాన్ని అంతర్జాతీయ విమానాశ్రయం గా చేసి కడుక్కోవాలి అని రాకేష్ రెడ్డి అన్నారు. ప్రకటనలు కాకుండా పని కూడా వేగవంతం చెయ్యాలి, దశాబ్దాల నిరీక్షణ తర్వాత మామునూరు విమానాశ్రయం ముందుకు కదలడం శుభపరిణామం.



స్వాతంత్ర్యం కంటే ముందే దేశంలోనే అతిపెద్ద విమానాశ్రయం మన మామునూరు విమానాశ్రయం. అనేక రాష్ట్రాలకు విమానాశ్రయం లేనప్పుడే తెలంగాణ లో మామునూరులో ఉంది. తెలంగాణ వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం అనేక ప్రతిపాదనలు పంపగా కేంద్రం కూడా సానుకూలంగా స్పందించింది. రెండు ప్రభుత్వాలు పునరుద్ధరణ కోసం పని చేశాయి. కానీ, పనులు అనుకున్న స్థాయిలో ముందుకు పడలేదు. ఎట్టకేలకు ఇప్పుడు ఆమోదం పొందటం శుభ పరిణామం. కానీ, ఇది అంతర్జాతీయ విమానాశ్రయం మాత్రమే కావాలి. డొమెస్టిక్ ఇచ్చి చేతులు దులుపుకుంటే దోమలు తోలుకోవడం తప్ప ప్రయోజనం ఏముండదు. డొమెస్టిక్ విమానాశ్రయం అయితే ఆంధ్రలో కపడ, కర్నూల్ విమానాశ్రయాల లాగా పడావు పడ్తది. ఈ ప్రాంతాన్ని 400 ఏళ్ల పాలించి, ప్రజల పై చెరగని ముద్ర వేసిన కాకతీయులు ఈ ప్రాంతానికి గర్వకారణం. కాబట్టి, కాకతీయుల పేరు విమానాశ్రయానికి పెట్టడం సముచితం. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రం అధికారంలో ఉంది కదా అని మళ్ళీ ఇంకో రాజీవ్ గాంధీ పేరో, రాహుల్ గాంధీ పేరో పెట్టొద్దు అని రాకేష్ రెడ్డి అన్నారు.

## ఉద్యోగుల సమస్యలకు త్వరలోనే పరిష్కారం:మారం జగదీశ్వర్

*ప్రభాతవార్త సుబేదారి:*

టి ఎన్ జీ ఓస్ భవన్ నాంపల్లి లో హనుమకొండ జిల్లా టీ ఎన్ జీ ఓస్ యూనియన్ అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా కార్యవర్గం కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్ మరియు ప్రధాన కార్యదర్శి డాక్టర్ ముజీబ్ హుసైని గార్లను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్ మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు త్వరలోనే ఉద్యోగుల సమస్యలన్నీ త్వరలోనే పరిష్కరిస్తారని అన్నారు.ప్రబుత్వం దృష్టికి ఉద్యోగుల సమస్యలన్నీ తీసుకువెళ్ళమని ప్రభుత్వం సమస్యల పరిష్కారానికి సానుకూలంగా వుందని పేర్కొన్నారు. ప్రధాన కార్యదర్శి డాక్టర్ ముజీబ్ మాట్లాడుతూ జిల్లా టీ ఎన్ జీ ఓస్ యూనియన్ అధ్యక్షులు ఆకుల రాజేందర్ నేతృత్వంలో యూనియన్ బలోపేతానికి కృషి చేస్తున్నారని, ఉద్యోగులకు అందుబాటులో ఉంటు వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. త్వరలోనే ఉద్యోగుల అన్ని రకాల సమస్యలు పరిష్కారం అవుతాయని పేర్కొన్నారు. జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ మాట్లాడుతూ కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్ మరియు ప్రధాన కార్యదర్శి డాక్టర్ ముజీబ్ ల నేతృత్వంలో హనుమకొండ జిల్లా టీ ఎన్ జీ ఓస్ యూనియన్ బలోపేతానికి కృషి చేస్తున్నామని వారి నాయకత్వంలో ఎప్పటికప్పుడు ఉద్యోగులకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నాం అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గం కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్ మరియు ప్రధాన కార్యదర్శి డాక్టర్ ముజీబ్ లను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణు గోపాల్,కోశాధికారి పనికెల రాజేష్,గౌరవ అధ్యక్షులు శ్యామ్ సుందర్,కేంద్ర సంఘం నేతలు కస్తూరి వెంకటేశ్వర్లు,సత్యనారాయణ గౌడ్,రాము నాయక్, లక్మి ప్రసాద్, జిల్లా నేతలు సలీం,రాజమోళి,సురేష్,రాజేష్ ఖన్నా,భరత్,రామాంజనేయులు,రామ్‌ప్రసాద్,రాజీవ ్,ప్రణయ్, పృథ్వి,శ్రీనివాస్,సుధాకర్,అలి,వంశి పాల్గొన్నారు.



## గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం.

### పశువైద్యాధికారి డాక్టర్ సునీల్.

*శాయంపేట, మార్చి 1, ప్రభాతవార్త:*
లింగ నిర్ధారిత వీర్యంతో కృతిమ గర్భాదరణ చేయడం వల్ల మేలు జాతి



ఆడ దూడలు వృద్ధి చెందుతాయని మండల పశు వైద్యాధికారి డాక్టర్ సునీల్ అన్నారు. శనివారం గోపాలమిత్ర ఆధ్వర్యంలో మండలంలోని సూరంపేట గ్రామంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరానికి డాక్టర్ సునీల్ పాల్గొని 32 పశువులకు గర్భాదరణ పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర సూపర్వైజర్ ప్రకాష్ రెడ్డి, గోపాల మిత్రులు గోపు సతీష్, సముద్రాల మధుకర్, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఫలించిన సీఎం రేవంత్ రెడ్డి, ఎంపీ డా. కడియం కావ్య, ఎమ్మెల్యేల కృషి.....

**అతి త్వరలో సాకారం కానున్న దశాబ్దాల కళ....**

**మామూనూరు ఏయిర్ పోర్ట్ నిర్మాణానికి కేంద్రం అంగీకారం.....**

**సీఎం రేవంత్ రెడ్డిగారిని కలిసి కృతజ్ఞతలు తెలిపిన ఉమ్మడి జిల్లా ఎంపీలు, ఎమ్మెల్యేలు....**

*ప్రభాతవార్త సుబేదారి:*
హైదరాబాద్ జూబ్లీహిల్లోని సీఎం గారి నివాసంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య గారు, మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ గారు, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి గారు, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరిగారు, రేవూరి ప్రకాష్ రెడ్డి గారు, కేఆర్ నాగరాజు గారు,



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని కలిసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా మామూనూరు ఏయిర్ పోర్ట్ నిర్మాణానికి అవసరమైన భూసేకరణ త్వరితగతిన పూర్తి చేసి వెంటనే ఏయిర్ పోర్ట్ నిర్మాణ పనులు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపీలు, ఎమ్మెల్యేలు కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన సీఎం గారు వీలైనంత తొందరలో ఏయిర్ పోర్ట్ నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రజలకు విమానయన సర్వీసులను అందుబాటులోకి తీసుకువస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు దోమ్మాటి సాంబయ్య, మహబూబాబాద్ డీసీసీ అధ్యక్షుడు భరత్ చందర్ రెడ్డి గారితో పాటు పలువురు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మోటర్ దొంగలను పట్టుకోర

### వరుసగా మోటర్ లు పోతున్నా ఉలుకు లేని పోలీస్.

### రైతులో నెలకోనా భయందోళనలు.

*హసన్ పర్తి, మార్చి 01,ప్రభాతవార్త.*
హసన్ పర్తి మండలం లో గత కొన్ని రోజులుగా వ్యవసాయ బావులలోని మోటర్ లను దొంగలు ఎత్తుకుపోతున్నా స్థానిక పోలీస్ లు ఎలాంటి ఉలుకు, పలుకు లేకుండా వ్యవహరించడం పట్ల రైతు ల్లో భయందోళనలు నెలకొంటున్నాయ్యని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొద్ది రోజుల క్రితం పెంబర్తి శివారులో మోటర్ దొంగతనం జరిగిన విషయం తెలిసిందే.అది మరువకముందే నేడు శనివారం ముచ్చెర్ల శివారులోని వ్యవసాయ బావి లోని మోటర్ ను, ఎత్తుకెళ్లినట్లు హసన్ పర్తి రైతు లు, స్థానిక పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయడం జరిగిందని బాధిత రైతు పేర్కొన్నాడు. ఎప్పటికైనా పోలీసులు స్పడించి మోటర్ దొంగలను పట్టుకోవాలని రైతులు కోరుతున్నారు.

## సత్యం లో స్కూల్ డే ఉత్సవాలుసత్యం గ్రూప్ ఆఫ్ స్కూల్ ఛైర్మెన్, చెరుకు వేణు ప్రసాద్

*మార్చి 1, ప్రభాతవార్త బాలసముద్రం :*
వరంగల్ శివనగర్ లో గల సత్యం ప్రి స్కూల్ లో స్కూల్ డే ఉత్సవాలు ఘనంగా జరిగాయి. దీనికి సత్యం గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఛైర్మెన్ చెరుకు వేణు ప్రసాద్ కరస్పాండెంట్ చెరుకు సరిత, డైరెక్టర్లు చెరుకు లేఖన ప్రసాద్, లాస్య ప్రసాద్, స్కూల్ స్టాఫ్ ,విద్యార్థులు పాల్గొన్నారు. ఈ





రోజుల్లో ఒక స్కూల్ నడపడం అనేది కష్టమైన పని. అలాంటిది గత 13 సంవత్సరాలుగా సక్సెస్ ఫుల్ గా నడపటానికి మా పేరెంట్స్ కారణం అని వేణు ప్రసాద్ అన్నారు. ఈ విధమైన కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో మంచి సృజనాత్మకత పొంపొందుతుంది అని అన్నారు. స్టేజ్ పెర్ఫార్మెన్స్ తో ముఖ్యంగా భయం ఉండదు. ఎక్కడైనా ,ఎవరితోనైనా మాట్లాడవచ్చు. సత్యం స్కూల్ అభివృద్ధికి పేరెంట్స్ సహకారం అందించి మాకు ధైర్యాన్ని ఇచ్చారు అని అన్నారు. ఇక్కడ చదివిన ప్రతి విద్యార్థి పై చదువుల్లో ఫస్ట్ ర్యాంక్ లు సాధిస్తున్నారు. సత్యం స్కూల్ లో బేసిక్ బాగా చెప్పడం జరుగుతుంది అని అన్నారు. రాబోయే రోజుల్లో స్కూల్ ఆఫ్ గ్రేడ్ చేసే ఆలోచన ఉంది అని అన్నారు. లేఖన ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చాల కష్ట పడి మేము చెప్పే ప్రతి ఆక్టివిటీ చాల శ్రద్ధగా నేర్చుకున్నారు అని ఆమె అన్నారు.

## మాదిగ ఉద్యమ అమర వీరులను స్మరించుకోవాలి.

*శాయంపేట, మార్చి 1, ప్రభాతవార్త:*
మాదిగ ఉద్యమ అమరవీరులను స్మరించుకోవాలని, వారి త్యాగాలను మరవద్దని మండల స్టీరింగ్ కమిటీ అధ్యక్షుడు ముక్కెర ముఖేష్ అన్నారు.



శాయంపేట మండల కేంద్రంలో అంబేద్కర్ కూడలిలో ఎమ్మార్పీఎస్ శాయంపేట మండల అధ్యక్షుడు తుడుం వెంకటేష్ ఆధ్వర్యంలో ఖిమాదిగ అమరవీరుల సంస్కరణ దినోత్సవంఖి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ఎమ్మార్పీఎస్ నాయకులు మాదిగ అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముక్కెర ముఖేష్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ... మాదిగ అమర వీరుల త్యాగాలు మరు వద్దని, పోరాటాలను స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. ఎందరో మాదిగలు వర్గీకరణ కోసం నెత్తుటి చుక్కలు చిందించారని, వారి త్యాగాలను స్మరించుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్క మాదిగ బిడ్డ పై ఉందని ఈ సందర్భంగా అన్నారు. ఎందరో మాదిగలు యుద్ధం చేస్తూ, వారి పోరాటాల ద్వారా, 30 ఏళ్లుగా మందకృష్ణ మాదిగ నిత్యం వర్గీకరణ లక్ష్యంగా పోరాటం చేస్తున్నారని అన్నారు. మందకృష్ణ ఆధ్వర్యంలో వర్గీకరణ దిశగా ఉద్యమం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి మండల అధ్యక్షులు మామిడి భాస్కర్, తహరాపూర్ మాజీ సర్పంచ్ రేణుకుంట్ల సదయ్య, దైనంపెల్లి (గడ్డం) బాబు, గడిపే విజయ్, నరహరిశెట్టి రామకృష్ణ, దైనంపెల్లి కరుణ్ బాబు, పోతుగంటి సాంబ రాజ్, మారపల్లి మోహన్, కొయ్యడ సాంబయ్య, ఆకునూరి మహేష్, జీవన్ తదితర ప్రజాసంఘాలు పాల్గొన్నారు.

## లక్ష డప్పులు, వెయ్యి గొంతులకు కదం తొక్కండి

### ఎంఎస్పి పార్టీ జిల్లా కార్యదర్శి శ్యామ్

*ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):*
మండల కేంద్రంలోని తాళ్లపాడు సెంటర్ వద్ద శనివారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు లింగస్వామి, ఎంఎస్పి మండల అధ్యక్షులు రమేష్ ఆధ్వర్యంలో మాదిగ అమరవీరుల దినోత్సవాన్ని నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ములుగు జిల్లా ఎంఎస్పి పార్టీ ప్రధాన కార్యదర్శి కాడపాక శ్యామ్ హాజరై ఎస్సీ వర్గీకరణ పోరులో అసువులు బాసిన మాదిగ అమరులకు ఘనమైన నివాళి అర్పించిన అనంతరం మాట్లాడుతూ.. మాదిగ జాతి భవిష్యత్తుపై ఎస్సీ వర్గీకరణ పోరులో అసువులు బాసిన మాదిగ అమరుల త్యాగాలు మరువలేనివని, మాదిగ వీరుల మరణం లేదని జగతి ఉన్నత కాలం సజీవంగా జీవించి ఉంటారని, అమరుల ఆశయ సాధన కోసం పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ సారధ్యంలో జరిగే ప్రతి పోరుకు మాదిగలు సంసిద్ధమై ఉండాలని, లక్ష డప్పుల వేల గొంతుల మాదిగల మహా ప్రదర్శనకు మాదిగలు సిద్ధమై ఉండాలని, మాదిగల విజయం అమరులకు అంకితమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు భద్రయ్య, అశోక్, చరణ్, విజయ్, రాజకుమార్, తనుష్, రాజశేఖర్, రమేష్, కుమార్, గ్రామ అధ్యక్షులు కిరణ్, కుల పెద్దలు శ్రీనివాస్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

## ఇండస్ మిరప పంట క్షేత్ర ప్రదర్శ

*ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):*
మండలంలోని పాపయ్యపల్లి గ్రామంలో శుక్రవారం బెంగళూరు ఐ ఆండ్ బి కంపెనీ ఇండస్ 2002 మిర్చి సీడ్స్ వారు పంట క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని బానోత్ స్వామి నాయక్ అనే రైతు రెండు ఎకరాల్లో ఇండాస్ 2002 మిరప సీడ్ ను వేయగా.. ఇందుకు అనుకూలంగా వరంగల్ వారి పర్యవేక్షణలో పంటను పరిశీలించి మిరప



క్షేత్ర ప్రదర్శన నిర్వహించి వరంగల్ సేల్స్ ఆఫీసర్ పి రాజేందర్ వచ్చి క్షేత్ర ప్రదర్శన ఏర్పాటు చేసి రైతు బానోత్ స్వామిని ఘనంగా సన్మానించారు. అనంతరం సేల్స్ ఆఫీసర్ రాజేందర్ మాట్లాడుతూ.. ఇండస్ 2002 మిర్చి రకాన్ని రైతులందరూ సాగు చేయాలని, ప్రతి ఎకరాకు 35 నుండి 40 గంటల దిగుబడి వస్తుందని రైతులకు తెలిపారు. అనంతరం రైతు బానోత్ స్వామి మాట్లాడుతూ.. కంపెనీ వారి సలహాలు పాటిస్తూ తగిన సమయంలో మెలికలు పాటిస్తూ అధిక దిగుబడి రావాలని చాలా కష్టపడ్డానని, దాన్ని గుర్తించిన కంపెనీ వారు తన పంట పొలంలో మిరప క్షేత్ర ప్రదర్శన నిర్వహించారని, తనకు 35 క్వింటాల నుండి 40 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని ఆశిస్తున్నానని, తనను సన్మానించినందుకు కంపెనీ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ఎస్.వో.పి ప్రేమ్ కుమార్, ఆర్.ఎం.డి నరేష్, డిస్ట్రిబ్యూటర్ వాసవి, ఫర్టిలైజర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గడ్డి మందు తాగి బాలిక మృతి

### మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది....

*.ప్రభాత వార్త ఎల్కతుర్తి*
మండలంలోని దామెర గ్రామానికి చెందిన సుంచు అలేఖ్య ప్రభుత్వ పాఠశాలలో 2016.17బ్యాచ్ కి గర్ల్స్ హై స్కూల్ ఫస్ట్ టాపర్ నిలిసి పదవ తరగతి ఇంటర్ ప్రథమ ర్యాంకులో సాధించి బిఎస్సి నర్సింగ్ లో మొదటి ర్యాంకులోసాధించినప్పటికీ కుటుంబ వ్యవహారాలు తల్లిదండ్రుల నడవడి విధానాన్ని బట్టి బాలిక కలత చెందినట్లు గ్రామస్తులు తెలిపారు మృతి చెందిన ఘటన ఉన్నాయి వివరాలకు వెళితే చ్నుచు అఖిల. తండ్రి సుంచు రమేష్ రమకు పెద్దకూతురు ఉన్నప్పటికీ గత 3 నెలల కిందట పెళ్లి సంబంధం కుదిర్చినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు వివాహానికి అన్ని ఏర్పాట్లు చేసుకోగా ఈ మధ్య కుటుంబములో చిన్న చిన్న గొడవలు కారణంగా అఖిల మనస్సు కలత చెంది గత 3 రోజుల కింద గడ్డి మందు తాగి ఉండగా గ్రామస్థులు సహాయములో ఎంజీఎం కు తరలించి శనివారం రోజున మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అఖిల మృతితో గ్రామస్తులు శోకసాద్రంలో మునిగారు.

## మోడీకి పాలాభిషేకం

*భీమదేవరపల్లి మార్చి 1 ప్రభాతవార్త:*
మేజర్ కి గ్రామపంచాయతీ ముల్కనూరులో ప్రధాని మోడీ చిత్రపటానికి బిజెపి కార్యకర్తలు పాలాభిషేకం చేశారు. శనివారం రోజున అంబేద్కర్ చౌరస్తా వద్ద మండల బిజెపి పార్టీ అధ్యక్షులు శ్రీ రామోజీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి అనంతరం బిజెపి నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ప్రాంత అభివృద్ధికి ప్రధాని మోడీ వరంగల్ నగరానికి విమానాశ్రయ ప్రకటించడం హర్షనీయమని వరంగల్ ప్రజల ఎన్నో సంవత్సరాలుగా వేచి చూస్తున్న విమానాశ్రయం ను ప్రకటించడంతో కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు దొంగల కొమురయ్య ,పృథ్వీరాజ్ గౌడ్, దొంగల వేణు కంకాల సదానందం దొంగల రాణా ప్రతాప్ వేముల ప్రసాద్ నవీన్ అలుగు భాస్కర్ పాల్గొన్నారు

